LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,195 | పేజీలు -12 | సోమవారం -10 - ఆగష్టు- 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## తిరుపతికి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్.. రూట్ ఫిక్స్ చేసిన రైల్వేశాఖ..



**తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు రైల్వేశాఖ మరో శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది.**

**తిరుపతి మీదుగా ఇప్పటికే పలు వందే భారత్ రైళ్లు రాకపోకలు సాగిస్తున్న విషయం తెలిసిందే.**

తిరుపతి :తిరుమలకు వేగంగా చేరుకునేందుకు ఈ రైళ్లు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. అయితే త్వరలో తిరుపతికి మరో వందే భారత్ రైలు వచ్చే అవకాశముంది. తాజాగా ట్రయల్ రన్ కూడా నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల తిరుపతి రైల్వే స్టేషన్‌లో కొత్త వందే భారత్ రైలు కనిపించింది. రైల్వే స్టేషన్‌లోని ఫిట్ లైన్‌పై ఇది ఆగింది. మిగతా..2లో

## ఢిల్లీలో డెంగ్యూ H1N1 కేసులు..



**ఢిల్లీ ఆసుపత్రులలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులతో కలిపి ఇప్పటివరకు 1,389 డెంగ్యూ కేసులు నమోదు కాగా ఎ1చీ1 కేసుల సంఖ్య 1,344కు చేరింది. ఈ రెండు ఇన్ఫెక్షన్ల వల్ల ఇప్పటివరకు ఎలాంటి మరణాలు సంభవించలేదు.**

**దీనికి సంబంధించిన లక్షణాలు, ప్రమాద సంకేతాలు, చికిత్స మరియు నివారణ మార్గాలు ఓసారి పరిశీలిస్తే..**

ఢిల్లీ వ్యాప్తంగా ఇప్పటివరకు 1,179 డెంగ్యూ కేసులు నమోదు కాగా, నగరంలోని ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న మరొక 210 మంది రోగులు రాజధాని వెలుపలి ప్రాంతాలకు చెందినవారు. మిగతా..2లో

## కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు..

### జగన్‌పై మంత్రి సవిత ఫైర్



- రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు.
- గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

అమరావతి, ఆగస్టు 8: రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ..

## చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే

# నిజమనుకుంటారు

- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కేడర్‌కు చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక
- ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం



అమరావతి : ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పార్టీ భావజాలాన్ని అర్థం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. మిగతా..2లో

## ఏపీపై ఎల్‌నినో పంజా.. కూటమి

## ప్రభుత్వంపై షర్మిల ఫైర్



- ఏపీలో ఎల్‌నినో కారణంగా తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందని షర్మిల ఆందోళన
- ప్రభుత్వం పాలనను గాలికొదిలేసిందని, రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శ
- రాష్ట్రంలో 69 శాతం వర్షపాతం లోటు ఏర్పడిందని, 50 లక్షల ఎకరాలు ప్రభావితమయ్యాయని వెల్లడి
- రైతులకు నష్టపరిహారం, రుణాల రీషెడ్యూల్ సహా పలు డిమాండ్లు
- వెంటనే స్పందించకుంటే రైతులు, ఇతర వర్గాలతో కలిసి సర్కారు వెన్ను విరుస్తామని హెచ్చరిక

## దేశ స్వాతంత్య్రం కోసం బీజేపీ, చేసిందేంలేదు

## నీతులు మాత్రమే చెబుతుంటారు



- స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందన్న కాంగ్రెస్ అధ్యక్షుడు
- బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేదని ఖర్గే విమర్శ
- రాహుల్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని ప్రశంస

ఢిల్లీ : బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్

## చైనాలో 'క్రమశిక్షణ' కేంద్రాలు..

## తల్లిదండ్రుల మాట వినకపోతే నిర్బంధమే!

- చైనాలో మాట వినని పెద్దలైన పిల్లల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు
- ప్రేమ వ్యవహారాలు, నిద్ర వేళల్లో తేడాల వంటి కారణాలతో బలవంతపు నిర్బంధం
- గతంలో ఇంటర్నెట్ బానిసల కోసం ఉన్న కేంద్రాలు ఇప్పుడు కొత్త రూపంలో వ్యాపారం
- ఒక యువతిని ప్రియుడి నుంచి విడదీసేందుకు బలవంతంగా కేంద్రానికి పంపిన తల్లిదండ్రులు



ఢిల్లి : చైనాలో ఒక వింత, ఆందోళనకరమైన ధోరణి వెలుగులోకి వచ్చింది. పిల్లలు పెద్దయ్యాక తమ మాట వినడం లేదనో, తమకు నచ్చని జీవితాన్ని ఎంచుకున్నారనో భావించే తల్లిదండ్రులు.. తమ సొంత పిల్లలనే బలవంతంగా క్రమశిక్షణ కేంద్రాలకు పంపుతున్నారు. ప్రేమలో పడటం, వీడియో గేమ్‌లు ఎక్కువగా ఆడటం, నచ్చిన ఉద్యోగం చేయడం, సరైన సమయానికి నిద్రపోకపోవడం వంటి కారణాలతో కూడా ఈ కేంద్రాల్లో నిర్బంధిస్తున్నారు. ప్రముఖ ఆన్‌లైన్ మ్యాగజైన్ 'ది డిప్లొమాట్' తన కథనంలో ఈ సంచలన విషయాలను వెల్లడించింది. మిగతా..2లో

## మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ.. పొత్తు పునరుద్ధరణ

## దిశగా బీజేపీ-శిరోమణి అకాలీదళ్ కసరత్తు

- డీలిమిటేషన్ కు మద్దతు ప్రకటించిన సుఖ్‌బీర్ సింగ్ బాదల్
- గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన శిరోమణి అకాలీదళ్
- ప్రస్తుతం పంజాబ్‌లో మారుతున్న రాజకీయ పరిణామాలు



ఢిల్లీ: శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) అధినేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమైన మరుసటి రోజే కీలక రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియకు బాదల్ మద్దతు ప్రకటించారు. దీంతో, పంజాబ్‌లో బీజేపీ - అకాలీదళ్ మధ్య మళ్లీ పొత్తు పొడుస్తోందనే చర్చలు ఊపందుకున్నాయి. ప్రధానితో జరిగిన భేటీ సానుకూలంగా జరిగిందని, పంజాబ్ అభివృద్ధి, రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా కూటమి పునరుద్ధరణ దిశగా అడుగులు పడుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన అకాలీదళ్, ప్రస్తుతం పంజాబ్‌లో మిగతా..2లో

## కేసీఆర్ చేసినన్ని యాగాలు

## దేశంలో ఎవరూ చేసి ఉండరు



- ముఖ్యమంత్రి రేవంత్‌కు వ్యవసాయంపై అవగాహన శూన్యమన్న కేటీఆర్
- నీటి హక్కుల పరిరక్షణ కోసం మరో ఉద్యమానికి సిద్ధమన్న కేటీఆర్
- 24 గంటల కరెంటు ఇస్తున్నట్లు నిరూపించాలని సవాల్
- ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ తీవ్ర పోరాటం చేస్తుందని వెల్లడి

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించినన్ని యాగాలు దేశంలో మరెవరూ చేసి ఉండరని

## సాగునీటి ప్రాజెక్టులకు

# రూ.5 వేల కోట్ల నిధులు

- సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
- భూసేకరణ, కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.
- నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు.



హైదరాబాద్, ఆగస్టు 8 : సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. ఈరోజు (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. మిగతా..2లో

## దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం



- ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి
- కుటుంబానికి అండగా నిలిచేందుకు కేసీఆర్ కీలక నిర్ణయం
- పిల్లల చదువు, ఆయన తల్లి బాగోగుల కోసం ఆర్థిక సాయం

హైదరాబాద్: ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పరంగా సుదర్శన్ రెడ్డి కుటుంబానికి మొత్తంగా రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆయన ఇద్దరు పిల్లలకు చెరో రూ. కోటి చొప్పున ఆర్థిక సాయం మిగతా..2లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



మొదటి పేజీ తరువాయి

## సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు.

### రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి..

2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

## దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం

అందించనుండగా, వృద్ధాప్యంలో ఉన్న ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం రూ. 25 లక్షలను బ్యాంకులో జమ చేయనున్నారు. పిల్లల చదువు, భవిష్యత్తు, కుటుంబ సంక్షేమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా కేసీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా పార్టీ సీనియర్ నాయకులతో చర్చించిన అనంతరం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. సుదర్శన్ రెడ్డి దశదిన కర్మల కార్యక్రమాలు పూర్తయిన తర్వాత జిల్లా ముఖ్య నేతలు సమావేశమై కుటుంబ సంక్షేమానికి సంబంధించిన చర్యలను అమలు అమలు చేస్తారని కేసీఆర్ తెలిపారు

## కేసీఆర్ చేసినన్ని యాగాలు దేశంలో ఎవరూ చేసి ఉండరు

ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, దైవబలం సిద్ధించాలంటే ముందుగా మానవ ప్రయత్నం ఉండాలని, యాగాలు నిర్వహిస్తూనే ప్రభుత్వాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు దేవాలయాలకు వెళ్లడాన్ని ఎగతాళి చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయం, రైతాంగ సమస్యలపై కనీస అవగాహన లేదని ఆయన ఆరోపించారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి, ఆ జిల్లాకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తుంటే ఇక్కడి ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. గోదావరి బోర్డు సమావేశంపై ప్రభుత్వ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా రాష్ట్ర శ్రేయస్సుకే ప్రాధాన్యతనిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ 24 గంటల విద్యుత్తును నిరంతరాయంగా సరఫరా చేస్తున్నారో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. 'హైడ్రా' పేరుతో పేదలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆరోపించారు. నీటి హక్కుల పరిరక్షణ కోసం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమ తరహాలోనే మరో భారీ పోరాటానికి సిద్ధమవుతామని కేటీఆర్ హెచ్చరించారు.

## మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ.. పొత్తు పునరుద్ధరణ దిశగా బీజేపీ-శిరోమణి అకాలీదళ్ కసరత్తు

మారుతున్న రాజకీయ సమీ కరణాల నేపథ్యంలో మళ్లీ కమలం పార్టీతో జతక ట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ స్థానాల పునర్విభజనపై కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలకు మద్దతు పలకడం కూడా ఈ పొత్తు సంకేతాలలో భాగమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ భేటీ పంజాబ్ రాజకీయాల్లో కొత్త మైత్రికి దారితీస్తుందనే చర్చలు జోరందుకున్నాయి.

## చైనాలో 'క్రమశిక్షణ' కేంద్రాలు.. తల్లిదండ్రుల మాట వినకపోతే నిర్బంధమే!

గతంలో ఇంటర్నెట్ వ్యసనం (ఇంటర్నెట్ అడిక్షన్) మాన్పించే పేరుతో టీనేజర్ల కోసం మిలిటరీ తరహా క్రమశిక్షణ కేంద్రాలు చైనాలో వెలిశాయి. అయితే, ప్రజా వ్యతిరేకతతో అవి తమ పేర్లను 'ఫ్యామిలీ ఎడ్యుకేషన్ సెంటర్లు', 'ప్రవర్తనా కేంద్రాలు'గా మార్చుకున్నాయి. ఇప్పుడు ఇవే సంస్థలు పెద్దవాళ్లను కూడా లక్ష్యంగా చేసుకుని తమ వ్యాపారాన్ని విస్తరించాయి. ఈ ఏడాది మార్చిలో బీజింగ్‌లో జరిగిన ఒక సంఘటన ఈ దారుణాన్ని కళ్లకు కట్టింది. పియానో పాఠం చెప్పేందుకు ఒక అపార్ట్‌మెంట్‌కు వెళ్లిన 21 ఏళ్ల సంగీత విద్యార్థినిని ఆమె తండ్రి, అత్త, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించారు. ఆమె ఫోన్‌ను లాక్కుని, వందల మైళ్ల దూరంలోని హెనాన్ ప్రావిన్స్‌లో ఉన్న ఒక క్రమశిక్షణ కేంద్రంలో 11 రోజుల పాటు నిర్బంధించారు. తన కూతురు ప్రేమ వ్యవహారం నచ్చని తల్లిదండ్రులు, ఆమెను తమ అదుపులో ఉంచుకునేందుకు ఈ పని చేసినట్లు 'సదరన్ పీపుల్ వీక్లీ' నివేదికను ఉటంకిస్తూ 'ది డిప్లొమాట్' పేర్కొంది. ఆరు నెలల నిర్బంధానికి సుమారు 26,800 యువాన్లు (రూ.3.8 లక్షలు), ఏడాదికి 36,800 యువాన్లు (రూ.5.17 లక్షలు) వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని చైనా మీడియా కథనాలు చెబుతున్నాయి. నిద్రపోయే అలవాట్లను సరిచేయడానికి ఒక 21 ఏళ్ల యువకుడిని, ఒంటరిగా జీవిస్తున్న 25 ఏళ్ల యువతిని వారి కుటుంబ సభ్యులే ఇలాంటి కేంద్రాలకు తరలించారు. కొన్ని కేంద్రాల్లో 33 ఏళ్ల వయసున్న వారు కూడా టీనేజర్లతో కలిసి శిక్షణ పొందుతున్నట్లు తేలింది. చైనా చట్టాల ప్రకారం, ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించడం మూడేళ్ల వరకు జైలు శిక్ష పడే నేరం. అయినప్పటికీ, ఈ నిర్బంధం వెనుక తల్లిదండ్రులే ఉండటంతో చట్టం భిన్నంగా స్పందిస్తోందని, ఇదే ఈ సంస్థలకు అలుసుగా మారిందని 'ది డిప్లొమాట్' నివేదిక విశ్లేషించింది. పెద్దయ్యాక తమ నియంత్రణలో లేని పిల్లలను బలవంతంగా దారిలోకి తెచ్చుకునేందుకు తల్లిదండ్రులు ఈ సంస్థలకు డబ్బు చెల్లించి, వారిని నిర్బంధింపజేస్తున్నారని నివేదిక స్పష్టం చేసింది.

## తిరుపతికి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్.. రూట్ ఫిక్స్ చేసిన రైల్వేశాఖ..

ఈ రైలులో ముందు, వెనుక లోకో పైలట్లు తప్ప ఎవరూ కనిపించలేదు. మొత్తం ఎనిమిది కోచ్‌లు ఈ రైల్లో ఉండగా.. వైట్ అండ్ బ్లూ కలర్‌తో ఉంది. తమిళనాడు నుంచి తిరుపతికి వరకు ఈ రైలుకు ట్రయల్ రన్ నిర్వహించినట్లు తెలుస్తోంది. తమిళనాడు వైపు నుంచి రేణిగుంట మీదుగా తిరుపతికి చేరుకుంది. ట్రయల్ రన్స్‌లో భాగంగానే ఈ వందే భారత్ రైలు తిరుపతిలో ఆగినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ రైలు పట్టాలెక్కే అవకాశముందని చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి రూట్ మ్యాప్ మాత్రం ఖరారు కాలేదు. తమిళనాడులోని శ్రీపెరంబదూరులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వందే భారత్ రైలును అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. ట్రయల్ రన్ కోసమే తిరుపతికి చేరుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీ మీదుగా ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే వాటి సంఖ్య ఆరుకు చేరుకుంటుంది. అటు త్వరలో విశాఖపట్నం-బెంగళూరు మధ్య వందే భారత్ స్లీపర్ రైలు ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన షెడ్యూల్ వివరాలు కూడా ఇటీవల బయటకొచ్చాయి. త్వరలోనే ఏపీలో తొలి వందే భారత్ స్లీపర్ ట్రైన్ అందుబాటులోకి రానుంది. తమిళనాడు నుంచి తిరుపతికి ఈ రైలు నడపనున్నారని అనధికార సమాచారం. ట్రయల్ రన్ నిర్వహించడంతో త్వరలోనే పూర్తి వివరాలు బయటకొచ్చే అవకాశముంది. ప్రస్తుతం తమిళనాడు నుంచి తిరుపతికి వందే భారత్ ట్రైన్ లేదు. దీంతో ఈ రూట్లోనే ట్రయల్ రన్ జరపడంతో ఆ రెండు ప్రాంతాల మధ్య నడపనున్నారని తెలుస్తోంది.

## సరిహద్దులకు 1కి.మీ పరిధిలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయొద్దు

ఎల్ఓసీ, ఎల్ఏసీ, అంతర్జాతీయ సరిహద్దులకు 1 కి.మీ. వరకు కొత్త ప్రాజెక్టులకు అనుమతి లేదు- 50 కి.మీ. పరిధిని సున్నిత ప్రాంతంగా ప్రకటించిన కేంద్రం- 50 కి.మీ.లోపు ప్రాజెక్టులకు హోంశాఖ అనుమతి తప్పనిసరి! దేశ సరిహద్దుల వెంబడి పునరుత్పాదక ఇంధన, విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా సరిహద్దు ప్రాంతాల్లో సోలార్, విండ్, హైబ్రిడ్ ప్రాజెక్టుల ఏర్పాటును నియంత్రించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. అందులో భాగంగా నియంత్రణ రేఖ వాస్తవాధీన రేఖ, అంతర్జాతీయ సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ పరిధిలో కొత్తగా ఎలాంటి సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ప్రాజెక్టులను ఏర్పాటు చేయకూడదని శనివారం స్పష్టం చేసింది. సరిహద్దు నుంచి 50 కిలోమీటర్ల పరిధిని సున్నిత ప్రాంతంగా కేంద్ర హోంశాఖ గుర్తించింది. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న అన్ని సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు కేంద్ర హోంశాఖ నుంచి భద్రతా అనుమతి తప్పనిసరి. అయితే సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ వరకు మాత్రం ఎలాంటి ప్రాజెక్టు కార్యకలాపాలకు అనుమతి ఉండదు. ఒక కిలోమీటర్ నుంచి 50 కిలోమీటర్ల మధ్య ప్రతిపాదించే ప్రాజెక్టుల భద్రతా అనుమతిని కేంద్ర హోంశాఖ కేసుల వారీగా పరిశీలిస్తుంది. అదే విధంగా అంతర్జాతీయ సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ నుంచి 20 కిలోమీటర్ల పరిధిలోని ప్రాజెక్టులకు రక్షణశాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అవసరం. ఆ అనుమతిని కూడా ప్రాజెక్టు స్వభావం, ప్రాంతం, భద్రతా పరిస్థితులను బట్టి కేసుల వారీగా పరిశీలిస్తారు. ప్రాజెక్టుల నిర్మాణం, అమలు కోసం సరిహద్దు దేశాలకు చెందిన ఇంజినీర్లు, సిబ్బంది, ఉద్యోగులు, కార్మికులను నియమించడంపైనా కేంద్రం ఆంక్షలు విధించింది. ముఖ్యంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, చైనాకు చెందిన వ్యక్తులను కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా ప్రాజెక్టు పనుల్లో నియమించకూడదు. ప్రాజెక్టు అమలు సంస్థకు చెందిన సిబ్బందిని క్షేత్రస్థాయిలోకి పంపించే ముందు వారి వివరాలను ముందస్తుగా ధ్రువీకరించాల్సి

# చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి. అలా చేయకపోతే, తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే ప్రమాదం ఉంటుంది. అందుకే చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలి. గొడ్డలి పార్టీ చేసే కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి" అని స్పష్టం చేశారు. ఇటీవల డీఎస్సీ పరీక్షల నిర్వహణలో గొడ్డలి పార్టీ దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నించిందని, అయితే దానికి ప్రభుత్వం గట్టిగా కౌంటర్లు ఇవ్వగలిగిందని గుర్తుచేశారు. "పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని మేము వాస్తవాలు చెప్పడం వల్లే.. గొడ్డలి పార్టీ మినహా కొన్ని ఇతర పార్టీలకు చెందిన నేతలు కూడా తప్పులు జరగలేదని బహిరంగంగా చెబుతున్నారు. ఇప్పుడు అదే డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన టీచర్లే గొడ్డలి పార్టీ తీరును తప్పుపడుతూ ఆందోళనలు చేపట్టారు" అని చంద్రబాబు వివరించారు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి వాస్తవాలు ప్రజల ముందు ఉంచితే, కుట్రలను వారే ఛేదిస్తారని



అన్నారు. దీనికి కర్నూల్‌లో టీచర్లు గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనే నిదర్శనమని తెలిపారు. మంచి పనులు చేస్తే ప్రజలు సహకరించి భాగస్వాములు అవుతారనడానికి భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవమే ఉదాహరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఇటీవలే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వ్యవస్థలను గాడిలో పెడుతూ సంక్షేమం-అభివృద్ధిని సమంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణపై మాట్లాడుతూ, సాధారణ కార్యకర్త నుంచి అగ్ర నాయకుడి వరకు అందరికీ పార్టీనే సుప్రీం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలను పట్టించుకోని వారిని, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెళ్లే వారి విషయంలో 'జీరో టాలరెన్స్' పాటిస్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూనే ఉన్నానని అన్నారు. గొడ్డలి పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా, ప్రతి బూత్‌లోనూ గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ అధికారి, ప్రజాప్రతినిధి, నాయకుడి ప్రవర్తన ఓట్లపై ప్రభావం చూపుతుందని, యూనిట్, క్లస్టర్ ఇంఛార్జ్‌లకు, మండల అధ్యక్షులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# ఏపీపై ఎల్‌నినో పంజా.. కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వ్యవసాయ సంక్షోభం నెలకొందంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆమె విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తాండవిస్తుంటే, ప్రభుత్వం రైతులను గాలికొదిలేసి రాజకీయాలు, పొగడ్త సభల్లో మునిగి తేలుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, కింజరాపు అచ్చెన్నాయుడితో పాటు ప్రధాని నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను షర్మిల గణాంకాలతో సహా వివరించారు. జూలై చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా సాధారణంతో పోలిస్తే 69 శాతం వర్షపాతం లోటు నమోదైందని తెలిపారు. జూన్ 1 నుంచి జూలై మధ్య వరకు 166.76 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా, కేవలం 86.51 మి.మీ. మాత్రమే నమోదైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మూడు నెలల్లో సైతం 40 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని, దీని ప్రభావం ప్రత్యక్షంగా 50 లక్షల ఎకరాలపై పడిందని అన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని, ఎటు చూసినా బీడు భూములే కనిపిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని షర్మిల ఆరోపించారు. "పాలనను గాలికొదిలేసి, కులమత కొట్లాటల్లో, కేసుల్లో, మోదీ పొగడ్త సభల్లో మీరు, మీ ఎమ్మెల్యేలు, ఎంపీలు బిజీగా ఉన్నారు. అటు వైసీపీ, ఇటు కూటమి రెండూ ఒకటే. వీరికి రాష్ట్రం, ప్రజల బాగోగులు పట్టవు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆరేడు నెలలుగా ఎల్‌నినో ముప్పు పొంచి ఉందని ప్రపంచవ్యాప్తంగా హెచ్చరికలు వస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కనీస కంటింజెన్సీ ప్రణాళికలు కూడా సిద్ధం చేయలేదని దుయ్యబట్టారు. జిల్లాల వారీగా సమీక్షలు, రైతులకు మార్గదర్శకాలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం క్వాంటం, డేటా సెంటర్లంటూ కబుర్లు చెబుతూ కాలం గడుపుతున్నారని, మిమ్మల్ని నమ్ముకున్న లక్షలాది రైతుల బతుకులు బుగ్గిపాలవుతున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ కాంగ్రెస్ తరఫున పలు డిమాండ్లను ఆమె ప్రభుత్వం ముందు ఉంచారు.

### కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు:

1. ఎండిపోయిన పంటలకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించాలి.
2. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ఉచితంగా లేదా సబ్సిడీపై అందించాలి.
3. రిజర్వాయర్ల నుంచి చివరి ఆయకట్టు భూములకు కూడా నీరందేలా చూడాలి.
4. వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేయాలి.
5. రైతులకు కొత్తగా వడ్డీ లేని రుణాలు అందించాలి.
6. ఎల్‌నినో నష్టాలను అంచనా వేసి ప్రతి రైతుకు ఉచితంగా పంటల బీమా వర్తింపజేయాలి.
7. పశుగ్రాసం కొరత తీర్చేందుకు పాడి రైతులకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వాలి.

తక్షణమే మేల్కొని మంత్రులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి రైతులను ఆదుకోవాలని షర్మిల సూచించారు. "ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే రైతులు, ఇతర వర్గాల ప్రజలతో కలిసి మీ సర్కారు వెన్ను విరిచి మరీ నిలదీస్తారని మరవకండి" అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు..

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. గతంలో 151 సీట్లతో అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీ ఒక 'గొడ్డలి పార్టీ', 'క్రిమినల్ పార్టీ' అంటూ వ్యాఖ్యానించారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి.. కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలను, నేతలనే బలితీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి సుధాకర్, అమర్‌నాథ్ గౌడ్, దళిత బిడ్డ డోర్ డెలివరీ ఘటనలే గత ప్రభుత్వ అరాచకాలకు నిదర్శనమన్నారు. దేవరపల్లిలో మునేశ్వరరావు, పలాసలో దానయ్య యాదవ్, పెంటపాడులో సింగయ్య, కడపలో దస్తగిరి, మాచర్లలో చెన్నారెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్ బాధితులుగా మారారని చెప్పుకొచ్చారు. పలాసాలో చనిపోయిన నిరుపేద కూలి దానయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించని జగన్, హత్య చేసిన వారిని వెళ్లి పరామర్శించడం దారుణమని మండిపడ్డారు. 44 ఏళ్ల నిరుపేద బీసీ బాధితుడు దానయ్య యాదవ్ చనిపోతే 'వయసైపోయింది' అని జగన్మోహన్ రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. పదవులు అనుభవించడానికి అవినాశ్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, జోగి రమేష్, అంబటి రాంబాబులకు వయసు అడ్డురాలేదా అని మంత్రి ప్రశ్నించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఒకసారి నిజ నిజాలు ఆలోచించుకోవాలని.. పాము పడగ నీడన బతుకుతున్నారని తెలిపారు. వైసీపీ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను బలిపీఠం ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి 'నా బడుగు బలహీన వర్గాలు' అని ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చాక తీవ్రంగా ఇబ్బంది పెట్టారన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు బీసీలకు అండగా ఉన్నది తెలుగుదేశం పార్టీయే అని పేర్కొన్నారు. తొలి సంతకంతోనే మెగా డీఎస్సీ అమలు చేసి,



కులమతాలకు అతీతంగా ఎంతోమంది బీసీ, బడుగు బలహీన వర్గాల యువతకు ఉద్యోగాలు అందించామని వెల్లడించారు. బీసీలను బ్యాక్‌బోన్‌గా మారుస్తూ ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ,చేసిందేంలేదు- నీతులు మాత్రమే చెబుతుంటారు

మొదటి పేజీ తరువాయి

ఎలాంటి పాత్ర పోషించలేదని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్ పార్టీయేనని, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కూడా కాంగ్రెస్ నిరంతరం కృషి చేసిందని అన్నారు. ఈ మేరకు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో ఖర్గే పలు వ్యాఖ్యలు చేశారు స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి సహకారం లేదని ఖర్గే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన ఆర్ఎస్ఎస్ సభ్యుడు ఎవరైనా ఉన్నారా? బీజేపీకి చెందిన వారు ఎవరైనా స్వాతంత్ర్యం ఉద్యమంలో జైలుకు వెళ్లారా? అంటూ ఆయన ప్రశ్నించారు. ఒకవేళ ఎవరైనా జైలుకు వెళ్లినా వారు తొలుత కాంగ్రెస్‌లో ఉండి ఆ తర్వాత అటువైపు వెళ్లిన వారై ఉంటారని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలెవరూ స్వాతంత్ర్యం ఉద్యమంలో పాల్గొన్న దాఖలాలు లేవని ఆరోపించారు.

### 'దేశభక్తిపై మాకు పాఠాలు చెబుతారా?'

భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం ఉద్యమంలో భాగస్వామ్యం లేకపోయినా బీజేపీ నేతలు కాంగ్రెస్‌కు దేశభక్తిపై పాఠాలు, నీతులు చెబుతుంటారని ఖర్గే విమర్శించారు. అసలైన దేశభక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని అన్నారు. కాంగ్రెస్ ఎవరినీ భయపడదని, ఎవరూ తమను భయపెట్టలేరని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం ఉద్యమంలో కాంగ్రెస్ పోషించిన పాత్రను ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.



### రాహుల్ గాంధీపై ప్రశంసలు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నారని ఖర్గే ప్రశంసించారు. యువత, రైతులు, విద్యార్థులు, పేదల సమస్యలను రాహుల్ గాంధీ నిరంతరం ప్రస్తావిస్తున్నారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన దేశవ్యాప్తంగా ప్రజలను కలుస్తున్నారని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టారని ఖర్గే గుర్తు చేశారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఆయన ప్రజల్లోకి వెళ్లారని అన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు రాహుల్ నిరంతరం పర్యటిస్తున్నారని చెప్పారు. బీజేపీలో ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునే నాయకుడు ఎవరైనా ఉన్నారా? అని ఖర్గే ప్రశ్నించారు.

### క్విట్ ఇండియా ఉద్యమంతోనే!

1942 ఆగస్టు 8వ తేదీన మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని మల్లికార్జున ఖర్గే గుర్తు చేసుకున్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆ రోజు ఎంతో కీలకమైందని చెప్పారు. డూ ఆర్ డై, క్విట్ ఇండియా నినాదాలతో మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేశారని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమంతో దేశ ప్రజల్లో బ్రిటిష్ పాలనపై వ్యతిరేకత మరింత పెరిగిందని అన్నారు. ప్రజలంతా ఒక్కటై స్వాతంత్ర్యం కోసం పోరాడారని చెప్పారు. చివరకు బ్రిటిష్ పాలకులు దేశాన్ని విడిచి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అలాంటి చారిత్రక రోజున హల్ద్వానీలో భారీ బహిరంగ సభ జరగడం ఆనందగా ఉందని అన్నారు.

### ఉత్తరాఖండ్ త్యాగాలను కొనియాడిన ఖర్గే

ఉత్తరాఖండ్ ను దేవభూమిగా పేర్కొన్న మల్లికార్జున ఖర్గే, ఆ ప్రాంతానికి దేశ రక్షణలో కూడా ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. కుమావోం, గర్వాల్ రెజిమెంట్లు దేశవ్యాప్తంగా ఎంతో పేరు పొందాయని చెప్పారు. ఆ ప్రాంతం నుంచి ఎంతోమంది సైనికులు దేశ రక్షణ కోసం సేవలందించారని గుర్తు చేశారు. దేశానికి తొలి పరమ్ వీర్ చక్ర అవార్డు అందుకున్న వీర సైనికుడు కూడా ఆ ప్రాంతం నుంచే వచ్చారని ఖర్గే పేర్కొన్నారు. దేశ రక్షణలో ఉత్తరాఖండ్ ప్రజల పాత్రను ఆయన కొనియాడారు. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడుకున్న సైనికులకు ప్రజలంతా గర్వపడాలని అన్నారు.

# ఢిల్లీలో డెంగ్యూ H1N1 కేసులు..

మొదటి పేజీ తరువాయి

దీంతో ఢిల్లీ ఆసుపత్రులలో నమోదైన మొత్తం డెంగ్యూ రోగుల సంఖ్య 1,389కి చేరింది. మరోవైపు ఇప్పటివరకు 1,344 ఎ1ఎన్1 కేసులు నమోదయ్యాయి. డెంగ్యూ లేదా ఎ1ఎన్1 వల్ల ఎలాంటి మరణాలు నమోదు కాలేదు. డెంగ్యూ అనేది సోకిన దోమల కాటు ద్వారా మానవులకు వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్. ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔను) ప్రకారం, డెంగ్యూ బారిన పడిన చాలామందిలో స్వల్ప లక్షణాలు ఉంటాయి లేదా అసలు లక్షణాలే కనిపించవు. లక్షణాలు కనిపించినప్పుడు, అవి సాధారణంగా ఇన్ఫెక్షన్ సోకిన 4 నుండి 10 రోజుల తర్వాత ప్రారంభమై, 2 నుండి 7 రోజుల వరకు ఉంటాయి.

### సాధారణ డెంగ్యూ లక్షణాలు:

తీవ్రమైన జ్వరం తీవ్రమైన తలనొప్పి కళ్ల వెనుక భాగంలో నెప్పి కండరాలు మరియు కీళ్ల నొప్పులు వికారం మరియు వాంతులు గ్రంథుల వాపు చర్మంపై దద్దుర్లు చాలామంది ఒకటి నుండి రెండు వారాల్లో కోలుకుంటారు. అయితే, కొన్నిసార్లు డెంగ్యూ తీవ్రంగా మారవచ్చు. ముఖ్యంగా జ్వరం తగ్గిన తర్వాత ప్రమాదకర సంకేతాలు కనిపించే అవకాశం ఉంది. డెంగ్యూ ప్రమాద సంకేతాలు తీవ్రమైన కడుపు నొప్పి తగ్గకుండా వచ్చే వాంతులు వేగంగా ఊపిరి తీసుకోవడం చిగుళ్ల లేదా ముక్కు నుండి రక్తం కారడం వాంతులు లేదా మలంలో రక్తం పడటం తీవ్రమైన దాహం చర్మం తెల్లబడటం మరియు చల్లబడటం అలసట, బలహీనత లేదా నిరసన డెంగ్యూకి ప్రత్యేకమైన చికిత్స లేదు. రోగులు వైద్య సలహా తీసుకోవాలని, విశ్రాంతి తీసుకోవాలని మరియు సమృద్ధిగా ద్రవ పదార్థాలు తాగాలని ఔను సూచిస్తుంది. నొప్పి మరియు జ్వరాన్ని తగ్గించడానికి పారాసిటమాల్‌ను ఉపయోగించవచ్చు, అయితే ఆస్ప్రిన్ మరియు ఇబుప్రోఫెన్‌లను



తీసుకోకూడదు, ఎందుకంటే ఇవి రక్తస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతాయి. సీజనల్ ఇన్ఫ్లుయెంజా వ్యాక్సిన్ తీసుకోవడం, ముఖ్యంగా ఎక్కువ ప్రమాదం ఉన్నవారు క్రమం తప్పకుండా చేతులను సబ్బుతో శుభ్రం చేసుకుని ఆరబెట్టుకోవడం దగ్గు లేదా తుమ్ము వచ్చినప్పుడు నోరు మరియు ముక్కును మూసుకోవడం ఉపయోగించిన టిష్యూలను సరిగ్గా పారవేయడం అనారోగ్యంతో ఉన్నవారికి దూరంగా ఉండటం కళ్ళు, ముక్కు మరియు నోటిని తరచుగా తాకకపోవడం అనారోగ్యంగా ఉన్నప్పుడు ఇంట్లోనే ఉండటం ఇన్ఫ్లుయెంజాను నివారించడానికి టీకా తీసుకోవడమే ఉత్తమ మార్గమని ఔను స్పష్టం చేసింది మరియు ఏటా టీకా తీసుకోవాలని సూచించింది. ఇప్పటివరకు నమోదైన కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, డెంగ్యూ లేదా ఎ1ఎన్1 రెండింటి వల్ల ఎలాంటి మరణాలు నమోదు కాకపోవడం ఉపశమనం కలిగించే అంశం. ఢిల్లీ ఆసుపత్రులలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులతో కలిపి ఇప్పటివరకు 1,389 డెంగ్యూ కేసులు నమోదు కాగా ఎ1ఎన్1 కేసుల సంఖ్య 1,344కు చేరింది. ఈ రెండు ఇన్ఫెక్షన్ల వల్ల ఇప్పటివరకు ఎలాంటి మరణాలు సంభవించలేదు. దీనికి సంబంధించిన లక్షణాలు, ప్రమాద సంకేతాలు, చికిత్స మరియు నివారణ మార్గాలు ఓసారి పరిశీలిస్తే..

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

జనరల్ న్యూస్

సోమవారం - 10- ఆగష్టు - 2026

# భక్తిశ్రద్ధలతో కారేపల్లి క్రాస్‌రోడ్డులో బోనాల పండుగ

తలపై బోనాలతో మహిళల ఊరేగింపు.. డప్పు వాయిద్యాల నడుమ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 9 : సింగరేణి మండలంలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కారేపల్లి క్రాస్‌రోడ్ (రామలింగాపురం)లో ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం బోనాల పండుగను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కుటుంబ సమేతంగా సంప్రదాయబద్ధంగా బోనాలను తయారు చేసి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పించారు.మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో ప్రత్యేకంగా అలంకరించిన బోనాల కుండలను తలపై ఎత్తుకుని, డప్పు వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఎర్రమ్మ ఆలయానికి చేరుకున్నారు. అనంతరం కారేపల్లి క్రాస్‌రోడ్ పరిసర ప్రాంతంలోని గ్రామదేవతలైన ముత్యాలమ్మ, ఎర్రమ్మ తదితర అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. బోనాల ఊరేగింపుతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. మహిళల భక్తిగీతాలు, డప్పు వాయిద్యాల మోతతో కారేపల్లి క్రాస్‌రోడ్ సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సూరపరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కొత్త నాగేశ్వరరావు, పుచ్చకాయల శ్రీనివాసరావు, మొగిలిచర్ల మల్లికార్జున్, అనంతారపు వెంకటాచారి, ఏపూరి లక్ష్మీనారాయణ, పగడాల నాగేశ్వరరావు, వెగ్గలం పుల్లాచారి, సూరపరెడ్డి ఇంద్రారెడ్డి, పురం గోవర్ధన్, రాకేష్, కంసాని నాగరాజు, కోలా ఉపేందర్, మల్లెంపాటి శ్రీనివాసరావు, బట్టు మోహన్, బట్టు శ్రీనుతో పాటు స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులంతా ఐక్యంగా పాల్గొని సంప్రదాయాలను కొనసాగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# చర్లలో కొమురం భీమ్ విగ్రహావిష్కరణ

ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతిని కాపాడుకోవాలి : మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య



చర్ల : లోకల్ గైడ్ :ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి జిల్లా, చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొమురం భీమ్ విగ్రహాన్ని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు పొదెం వీరయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ



ఆదివాసీ సమాజం యొక్క నిష్కల్మషమైన మనస్తత్వం, స్వచ్ఛమైన సంప్రదాయాలు, సంస్కృతి, ఆత్మీయత, మంచితనం దేశానికి గొప్ప ఆదర్శమని అన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండలంలోని ఆదివాసీ ప్రజలు మేళతాళాలు, సంప్రదాయ నృత్యాలతో పొదెం వీరయ్యకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించేలా ఉత్సాహంగా సాగింది. కొమురం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆదివాసీ నాయకులు, సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులను పొదెం వీరయ్య ప్రత్యేకంగా అభినందించారు. కొమురం భీమ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తి ఆదివాసీ యువతకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చదనం కోసం ఎంపీకి ఎమ్మెల్యే వినతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 9: ఉప్పల్ నియోజకవర్గంలో నాటిన మొక్కల సంరక్షణకు 30 వేల ట్రీగార్డులు అవసరమని, ఇందుకు రూ.60 లక్షల సీఎస్ఆర్ నిధులు సమకూర్చాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో విస్తృతంగా చేపడుతున్న హరిత కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు నాటుతున్నామని, వాటి సంరక్షణకు ట్రీగార్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఉప్పల్ జోన్ జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఈసీఐఎల్ సంస్థకు సీఎస్ఆర్ కింద ట్రీగార్డులు లేదా ఆర్థిక సహాయం అందించాలని ప్రతిపాదన సమర్పించినట్లు పేర్కొన్నారు. మొక్కలను నాటడంతోపాటు వాటి సంరక్షణకు తగిన రక్షణ కల్పిస్తే నియోజకవర్గంలో పచ్చదనం మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. పర్యావరణ పరిరక్షణతోపాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకుడు నాగారం బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత కదలాలి.. కాంగ్రెస్ బలోపేతం కావాలి!
# యూత్ కాంగ్రెస్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి పిలుపు



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 9: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు తినిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేలా యూత్ కాంగ్రెస్ నాయకులు చురుగ్గా పనిచేయాలని అన్నారు.యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిల్లా శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి వస్పుల మానయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, నియోజకవర్గ కార్యదర్శి కొప్పు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధారం రిజర్వాయర్ కు కే ఎల్ ఐ నీరు..
# నీరు విడుదల చేసిన వెంటనే రిజర్వాయర్ల కు చేరవ్ ..

కుంటలు, చెరువులు నింపుకుంటూ రిజర్వాయర్ల కు నీరు ..

రైతుల పట్ల విజ్ఞులైన వారు విమర్శలు చేయకండి.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 9:కే ఎల్ఐ, భీమా లాంటి ఎత్తిపోతల నుంచి విడుదల చేసిన నీరు వెంటనే రిజర్వాయర్ల కు చేరుకోవని, విజ్ఞులైన వారు అవగాహన చేసుకోవాని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి ఒక లేక విడుదల చేశారు. వారు విడుదల చేసిన ప్రకటన ఇలా... నీటి జలాల సరఫరాల పై ఉద్దేశ పూర్వకంగా రాజకీయ రాద్ధాంతం చేయడం సరికాదని ప్రకటించారు. రైతులపై నిజమైన ప్రేమ ఉంటే గౌరవప్రదమైన సలహాలు ఇవ్వాలన్నారు. నీటి ని విడుదల చేసిన వెంటనే చివరి రిజర్వాయర్ల వరకు చేరుకోవడం కొన్ని రోజులు పడుతుందన్నా విషయం తెలిసికూడా విమర్శలు చేయడం రాజకీయ దురుద్దేశమే అవుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. 15 రోజుల ముందు నీటిని విడుదలవ్వడం వలన నేటికి రిజర్వాయర్ల చేరుకుంటున్నాయని తెలిపారు. నీటి విడుదలపై చిల్లర రాజకీయాలు ప్రజలు అర్థం చేసుకోగలరని వారు వెల్లడించారు. ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చినంత మాత్రానా కాలువల్లో నీళ్లు పారవన్నారు. నీటి విడుదలకు సంబంధించి ముందస్తుగా చేపట్టిన పనులు పూర్తయిన తర్వాతే కాలువల్లోకి నీరు చేరుతాయని తెలిపారు. ఈ కనీస వాస్తవాన్ని కూడా అర్థం చేసుకోకుండా, "నేను ఇప్పుడు మొత్తుకుంటే ఆ క్రెడిట్ నాకే దక్కుతుంది" అన్నట్లుగా మీరు చేస్తున్న రాజకీయాలను ప్రజలందరూ గమనిస్తున్నారని ఆ ప్రకటనలో పెర్కొన్నారు. గత రెండు రోజులుగా కాలువల్లో నీరు వస్తోన్నాయని, అది, మీరు మొన్న మొత్తుకున్నారని, నిన్ననే కాలువల్లోకి నీళ్లు వచ్చాయని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వాస్తవానికి నీటి విడుదలకు సంబంధించిన పనులు అంతకు ముందే దాదాపు 15, 20 రోజుల నుంచి ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ఊర్లలో ఊకే తిరుగుతూ వాస్తవాలు తెలియకుండా మాట్లాడే మీ అనుచరులు కూడా అదే పనిగా మొత్తుకుంటున్నారని ఆ ప్రకటనలో వారు విమర్శలు సంధించారు. వాస్తవాలను గ్రహిస్తే మంచిదని మాజీ మంత్రికి పరోక్షంగా హితువు పలికారు . కళ్లముందు జరుగుతున్న వాస్తవాలను కప్పిపుచ్చి, ఇవాళ తాము మొత్తుకుంటే రేపు కాలువల్లో నీళ్లు వచ్చాయని, అది తమ క్రెడిట్ అని చెప్పుకోవడం ప్రజలను తప్పుదోవ పట్టించడం కాదా అని ప్రశ్నించారు .నీటి విడుదలకు సంబంధించిన పనులు ఎప్పుడు ప్రారంభమ య్యాయి.! ,ఎవరి ఆధ్వర్యంలో జరిగాయి.!!, ఎంత సమయం పట్టిందన్న వాస్తవాలను ప్రజలు తెలుసుకుంటున్నారని వారు తెలిపారు. నీటిపై చేస్తోన్న మీ ప్రచార ఎత్తుగడలన్నీ ప్రజలు గమనిస్తున్నారని పెర్కొన్నారు . మరో సారి తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల ముందు పరువు, విలువ తీసుకునే పని చేయవద్దని హితువు పలికారు.

# నార్త్ హైదరాబాద్‌లో
# నంబర్ వన్ రియల్ ఎస్టేట్ కంపెనీగా గుర్తింపు

ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న సందర్భంగా ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కిరణ్మయి, ఎండీ రాకేష్‌కు అభినందనల వెల్లువ



కుత్బుల్లాపూర్ ఆగస్టు 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)రియల్ ఎస్టేట్ రంగంలో విశేష సేవలు, నాణ్యమైన ప్రాజెక్టులు, వినియోగదారుల విశ్వాసంతో ముందుకు సాగుతున్న సంస్థకు నార్త్ హైదరాబాద్‌లో నంబర్ వన్ రియల్ ఎస్టేట్ కంపెనీగా ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఎన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కిరణ్ మై సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాకేష్ అవార్డును అందుకోవడం పట్ల సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.సంస్థ సాధించిన ఈ గుర్తింపును పురస్కరించుకుని నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో సంస్థకు చెందిన ప్రతినిధులు, ఉద్యోగులు, సన్నిహితులు పాల్గొని సంస్థ ఎండీ రాకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, నాణ్యత, కస్టమర్ సంతృప్తికి ప్రాధాన్యతనిస్తూ సంస్థ ముందుకు సాగడం వల్లే ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు దక్కిందని నిర్వాహకులు తెలిపారు. నార్త్ హైదరాబాద్ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ సంస్థ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎండీ రాకేష్ మాట్లాడుతూ, సంస్థపై నమ్మకం ఉంచిన కస్టమర్లు, సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉద్యోగులు, భాగస్వాములు, శ్రేయోభిలాషుల సహకారమే ఈ అవార్డు సాధించడానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరింత నాణ్యమైన సేవలను అందిస్తూ కస్టమర్ల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.నార్త్ హైదరాబాద్‌లో నంబర్ వన్ రియల్ ఎస్టేట్ కంపెనీగా లభించిన ఈ అవార్డు సంస్థ విజయపథంలో మరో మైలురాయిగా నిలిచిందని పలువురు అభినందించారు. ఎండీ రాకేష్‌కు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# కొమురం భీం స్ఫూర్తితో
# ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కులకు అండగా నిలవాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్, ఆమనగల్లు, ఆగస్టు 9:ప్రపంచ ఆదివాసీ గిరిజన హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలో ఆదివాసీ దినోత్సవంతో పాటు 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరుడు కొమురం భీం విగ్రహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు దేశానికి అమూల్యమైన సంపద అని అన్నారు. ప్రకృతిని పరిరక్షిస్తూ తరతరాలుగా తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్న ఆదివాసీ, గిరిజనుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవం, అభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేయాలని, వారి హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొమురం భీం చేసిన పోరాటం, త్యాగం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఎమ్మెల్యే అన్నారు. 'జల్, జంగల్, జమీన్' కోసం కొమురం భీం సాగించిన ఉద్యమం నేటికీ ఆదివాసీ సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కొమురం భీం వంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆదివాసీ సమాజ సంక్షేమం, అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం నిర్వహించిన 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని యువతకు పలు సూచనలు చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రజా సమస్యల పరిష్కారంలో యువత చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. ప్రజాసేవలో ముందుండడంతో పాటు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు వస్పుల మానయ్య, యువజన కాంగ్రెస్ తాలూకా కార్యదర్శి అలీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, విజయ్ రాథోడ్, హరిలాల్ నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్, రాగ్య నాయక్, ఆనంద్ నాయక్, శీను నాయక్, సురేష్ నాయక్, మెకానిక్ బాబా, రమేష్ నాయక్, గోపాల్ నాయక్, రాఘవేందర్, ఎన్ఎస్‌యూఐ ఫరీద్, అండేకర్ రాజు, నాసర్, శివ, అంజత్, కరీం, షాబుద్దీన్, కుమార్ ధోని తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా నియమితులైన దళిత జాతి ముద్దుబిడ్డ బిముండ్రాతి వెంకట్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మాదిగ హక్కుల దండోరా మహిళా విభాగం అధ్యక్షురాలు రోజా రాణి



కుత్బుల్లాపూర్ ఆగస్టు 09 లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా నియమితులైన దళిత జాతి ముద్దుబిడ్డ ముంద్రాతి వెంకట్ కి హృదయపూర్వక శు భాకాంక్షలు.సామాజిక న్యాయం, సమానత్వం, దళితుల హక్కుల పరిరక్షణ కోసం మరింత సమర్థవంతంగా పనిచేస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నాము.ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా మహిళా విభాగం అధ్యక్షురాలు రోజారాణి , జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమితులైన ముంద్రాతి వెంకట్ కి ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు.వెంకట్ నాయకత్వంలో ఎస్సీ విభాగం మరింత బలోపేతం కావాలని, దళిత సమాజ అభ్యున్నతికి ఆయన అందించేసేవలువిజయవంతంకావాలనికోరుకుంటున్నాము నూతన బాధ్యతలు విజయవంతంగాకొనసాగాలని మనస్ఫూర్తిగాఆకాంక్షిస్తూ..రోజారాణి మహిళా అధ్యక్షురాలు మాదిగ హక్కుల దండోరా విభాగం

# ఆదివాసీ హక్కులపై దాడి.. సహించేది లేదు!
# ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో గర్జించిన ఆదివాసీ సంఘాలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 9 : ఆదివాసీల హక్కులను హరించే విధానాలను తక్షణమే నిలిపివేయాలని, తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను పరిరక్షించుకునేందుకు ఆదివాసీ ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. "ప్రపంచ ఆదివాసులారా.. ఐక్యం కండి" అనే నినాదంతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఏహెచ్‌పీఎస్ ఆదివాసీ పోరాట హక్కుల సమితి, ఏఐటీఎఫ్ (ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం)తో పాటు పలు ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం జెండాను ఎగురవేసి, ఆదివాసీ హక్కుల కోసం పోరాడి అమరులైన వీరులకు జోహార్.. జోహార్ అంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు ఆలెం గురవయ్య, ధనసరి శ్రీను, యదలపల్లి శీను, ఆలెం బాలరాజు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, స్వయం పాలన కోసం అనేక తరాలుగా సాగిన పోరాటాలను గుర్తుచేశారు. "జల్.. జంగల్.. జమీన్" నినాదంతో ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్, బిర్సా ముండా, సమ్మక్క-సారలమ్మ, అల్లూరి సీతారామరాజు, గంటం దొర, మల్లు దొర తదితరుల త్యాగాలను స్మరించారు.అటవీ హక్కుల చట్టం--2006, పీసా చట్టం, రాజ్యాంగంలోని ఐదో, ఆరో షెడ్యూళ్లు వంటి ఆదివాసీ రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాల్సిన ప్రభుత్వాలు వాటిని నిర్వీర్యం చేసే విధానాలను అవలంబిస్తున్నాయని నాయకులు ఆరోపించారు. నూతన ఆర్థిక విధానాలు, అటవీ విధానాల పేరుతో ఆదివాసీలను వారి భూములు, అడవుల నుంచి దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.అడవుల్లోని సహజ వనరులు, ఖనిజ సంపదపై కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను ఆదివాసీ ప్రజలు ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు పోరాడి సాధించుకున్న చట్టాలను అమలు చేయించుకునే వరకు ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని అన్నారు. హక్కుల పరిరక్షణ కోసం ఆదివాసీ యువత, మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆలెం గురువయ్య, వెంకన్న, కోటయ్య, నాగేశ్వరరావు, సంపత్, సుగుణ, మంగమ్మ, స్వరూప, సావిత్రి, కోటమ్మ, నిరోష తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఎమ్మెల్యే ' రాందాస్ నాయక్ ' ఆపన్నహస్తం!
# క్షతగాత్రుల కోసం ఎస్కార్ట్ వాహనమే అంబులెన్స్‌గా మారింది



ఖమ్మం జిల్లా, వైరా : లోకల్ గైడ్, ఆగష్టు 9 : ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. వైరా--తల్లాడ ప్రధాన రహదారిపై సాయిబాబా టెంపుల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించిన ఎమ్మెల్యే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు అండగా నిలిచారు.ప్రమాదానికి గురైన కారులో ప్రయాణిస్తున్న వారు వాహనంలో చిక్కుకుపోవడంతో పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. క్షతగాత్రులను సురక్షితంగా బయటకు తీసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయించారు. అనంతరం అంబులెన్స్‌కు సమాచారం అందించినప్పటికీ అది రావడంలో ఆలస్యం కావడంతో, క్షతగాత్రుల ప్రాణాలను కాపాడటమే ప్రధాన



లక్ష్యంగా భావించి తన ఎస్కార్ట్ వాహనంలోనే వారిని ఆసుపత్రికి తరలించేలా తక్షణ చర్యలు చేపట్టారు.అత్యవసర సమయంలో అంబులెన్స్ కోసం వేచి చూడకుండా ప్రత్యామ్నాయ మార్గంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం ద్వారా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మానవతా విలువలను చాటుకున్నారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాద స్థలంలో క్షతగాత్రుల పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తూ, వైద్య సహాయం అందే వరకు సహాయక చర్యలను పర్యవేక్షించారు.ప్రజాప్రతినిధిగా కేవలం అధికారిక ఆదేశాలకే పరిమితం కాకుండా ఆపదలో ఉన్న ప్రజల కోసం స్వయంగా రంగంలోకి దిగి స్పందించడం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సేవా తీరుకు నిదర్శనమని స్థానికులు అభినందించారు.ప్రాణాపాయ సమయంలో సకాలంలో అందే వైద్యం ఎంతో కీలకమని గుర్తించి, తన ఎస్కార్ట్ వాహనాన్ని క్షతగాత్రుల కోసం వినియోగించేందుకు ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. "ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ" అని వారు పేర్కొన్నారు.ఈ ఘటనలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చూపిన చొరవ, మానవతా స్పందన ప్రజల ప్రశంసలు అందుకుంది.

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



గండిపేట్, ఆగస్టు 9 (లోకల్ గైడ్) : ప్రతి ఒక్కరు దైవభక్తి తో ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళి పాళ ఆకాంక్షించారు. ఆదివారం మణికొండ, నేక్నంపూర్ పరిధిలోని ఉన్న పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ మహంకాళి దేవాలయంలో ఉన్న దేవతలకు ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. బోనాల జాతరలో పోతురాజుల, విన్యాసాలు, డబ్బు చప్పుళ్ళు, శివశక్తుల పూనకాలు ప్రత్యేకంగా ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామదేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో ఎదిగేందుకు వేసే ప్రతీ అడుగులో అండగా ఉంటాం

బ్రహీంపట్నం యువతను ఉన్నతస్థాయిలో నిలబెట్టే సంకల్పం..

ఎంఆర్ఆర్ ఫౌండేషన్, మల్ రెడ్డి యువశక్తి నేతృత్వంలో ఉచితశిక్షణ...

ఆదర్శంగా నిలిచేలా ఎదగాలని మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు

ఆర్థిక కారణాలతో ఉద్యోగావకాశాలు కోల్పోవద్దు...

పోలీస్ నోటిఫికేషన్ల విషయమై సీఎంతో మాట్లాడతానని హామీ...

పోలీస్ ఉద్యోగార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన ఎమ్మెల్యే...

అభ్యర్థుల నుంచి తొలిరోజు విశేష స్పందన... గెలుపే లక్ష్యంగా ముందడుగు వేయాలని అభిషేక్ రెడ్డి పిలుపు...




ఇబ్రహీంపట్నం ఆగష్టు 9( లోకల్ గైడ్ )నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టడమే కాకుండా... ఇక్కడి యువతను ఉన్నత స్థాయికి చేర్చటం కూడా తన సంకల్పమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. జీవితంలో ఎదుగుదలకు వేసే ప్రతీ అడుగులో తమ సహకారం ఉంటుందని యువతకు ఆయన హామీ ఇచ్చారు. మల్ రెడ్డి యవశక్తి, ఎంఆర్ఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి సారథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన పోలీస్ ఉద్యోగాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ దృష్ట్యా ఆదివారం దరఖాస్తుల స్వీకరణ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.




భవిష్యత్ మొత్తం యువత చేతుల్లోనే ఉందని... వారు సరైన మార్గంలో వెళ్తేనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. ఇందులో భాగంగానే ఇక్కడి యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనపై దృష్టి సారించినట్లు తెలిపారు. అభిషేక్ నేతృత్వంలో చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ ఉద్యోగ అభ్యర్థులంతా వినియోగించుకోవాలని సూచించారు. మన జిల్లాకు పోస్టులు లేవని ఆందోళన చెందుతున్నారని, కొన్ని కారణాలతోనే ఇక్కడ ప్రక్రియ ఆగినట్లు సమాచారం ఉందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, వీలైనంత త్వరగా నోటిఫికేషన్ వచ్చేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అప్పటి వరకు సమయం వృథా చేసుకోకుండా చదువులపై దృష్టి సారించాలని సూచించారు. రేపటి జీవితానికిబలమైన పునాది వేసేలా మా ప్రయత్నం అభిషేక్...జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు యువత చేస్తున్న ప్రయత్నాలకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని మల్ రెడ్డి యువశక్తి సారథి మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తెలిపారు. సివిల్స్ స్థాయిలో రాష్ట్ర పోలీస్ ఉద్యోగాలకు పోటీ, సిలబస్ ఉన్న తరుణంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా ప్రిపరేషన్ పైనే దృష్టి సారించాలని చెప్పారు. ఇందుకు నిపుణుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తాము చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి, నాయకులు మహిపాల్, పాండురంగారెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ భాస్కరాచారి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ రమేశ్ తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రేఖ్యతాండ సర్పంచ్, నాయకులు



కడ్తాల్ ఆగస్ట్ 9 లోకల్ గైడ్ కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం రేఖ్యతాండ గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు పలువురు వార్డు సభ్యులు, నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు సర్పంచ్ పాత్లావత్ లక్ష్మి శ్రీధర్, వార్డు సభ్యులు లలిత, శ్రీను, ఎస్. విజయ, కృష్ణ వారికి వి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన, ప్రజా సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కొత్తగా చేరిన నాయకులు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బోనాల పూజలుఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ గార్లతో కలిసి సైదాబాదు ఆలయంలో బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీను, గంగులు, సోమ్లా, దాస్య, రమేష్, రవి, గణేష్, నరేష్, పాండు, కిరణ్, వాసు, హరి, వినోద్, పవన్, శ్రీధర్ తో పాటు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధి చిన్నారులకు రక్తదానం ఏ సి ఎఫ్ ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు



గండిపేట్, ఆగస్టు 9 (లోకల్ గైడ్): తల సేమియా వ్యాధి చిన్నారులకు రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి అని హైదర్షకోట్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ (ఏసిఎఫ్) ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్పూర్ పరిధిలోని గిరి దారి అవిఘ్న అపార్ట్మెంట్ లో లెట్స్ హెల్ప్ సంవన్ ఎన్జీవో ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... రక్తదానం చేయడం అత్యంత గొప్ప మానవతా సేవ, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15 నుండి 45 రోజుల వరకు ఒకసారి రక్తం అవసరం అవుతుందని అందుకే నిత్యం రక్తదాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఇది ఆపదలో ఉన్నవారికి ప్రాణం పోస్తుంది. ఒక వ్యక్తి చేసే ప్రతి రక్తదానం ముగ్గురు ప్రాణాలను కాపాడుతుంది. ఈ శిబిరంలో నరేందర్ బాబు 42 వ సారి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు నికిత, రమీజ్, జయసింహారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలే నేడు నెలకొన్న శాంతికి పునాది తెలంగాణ డీజీపీ సీ వీ ఆనంద్...వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు09(లోకల్ గైడ్ న్యూస్):పోలీస్ అమరవీరుల కుటుంబాల కోసం 'ఏ+-ఎజుజు=' ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను ప్రారంభించిన డీజీపీ.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి పర్యటనలో భాగంగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, నక్సలిజంపై పోరాటంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 28 మంది పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల కుటుంబాల సమస్యలను పరిష్కరించేందుకు 'ఏ+-ఎజుజు=' పేరుతో ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ పోర్టల్ ద్వారా అమరవీరుల కుటుంబ సభ్యులు తమకు సంబంధించిన ఆర్థిక సహాయం, ఎక్స్‌గ్రేషియా, కారుణ్య నియామకాలు, ఇంటి స్థలాల కేటాయింపు, స్థలాల రిజిస్ట్రేషన్/టైటిల్ సమస్యలు, పెన్షన్, ఇతర సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలకు సంబంధించిన






ఫిర్యాదులను ఒకే వేదిక ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.అమరవీరుడి ఉద్యోగ వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, ఇప్పటివరకు అందిన ప్రయోజనాలు, సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు (+ాం) తదితర సమాచారాన్ని కూడా ఈ పోర్టల్‌లో సమగ్రంగా పొందుపరచనున్నారు. యూనిట్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పర్యవేక్షించి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఈ పోర్టల్‌ను రూపొందించారు.ఈ సందర్భంగా డీజీపీ క్యూఆర్ కోడ్‌తో కూడిన కుటుంబ కార్డులను అమరవీరుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా నేరుగా ఎ+-ఎజుజు= గ్రీవెన్స్ పోర్టల్‌కు వెళ్లి తమ సమస్యలను నమోదు చేసుకోవచ్చు.ఈ పోర్టల్‌ను రూపొందించిన ఎస్ఐబీ అధికారులు రాష్ట్రంలోని అన్ని యూనిట్లకు వెంటనే సమాచారం అందించి, ఆయా యూనిట్ల పరిధిలోని అన్ని పోలీస్ అమరవీరుల కుటుంబాల నుంచి సమస్యలు, ఫిర్యాదులను సేకరించి, వాటిపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీ ఆదేశించారు.ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సభ్యులు తమకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక సహాయం, ఇంటి స్థలాల కేటాయింపు, స్థలాల రిజిస్ట్రేషన్, టైటిల్ సమస్యలు, పెన్షన్, ఇతర సంక్షేమ అంశాలకు సంబంధించిన సమస్యలను వివరించారు.కుటుంబ సభ్యులు తెలిపిన సమస్యలను డీజీపీ సావధానంగా విని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అమరవీరుల కుటుంబాలకు అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ, వారి సమస్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపీఎస్ను డీజీపీ ఆదేశించారు.ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ, తన వృత్తి జీవిత ప్రారంభ దశలో నక్సలిజం తీవ్రంగా ఉన్న సమయంలో వరంగల్‌లో విధులు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయిన పోలీస్ అధికారులు, సిబ్బంది కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలనని తెలిపారు.నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను, ఎదురుకాల్పులు, దాడులు, ఆకస్మిక దాడులు వంటి సవాళ్లను గుర్తుచేస్తూ, నేడు ఈ ప్రాంతంలో నెలకొన్న ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలకు పోలీస్ అమరవీరుల త్యాగాలే ప్రధాన పునాది అని డీజీపీ పేర్కొన్నారు. విధి నిర్వహణకు తమ ప్రాణాల కంటే ప్రాధాన్యతనిచ్చి త్యాగాలు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించిన డిజిపి నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనం పరిశీలనఅనంతరం నేర సమీక్ష సమావేశానికి వెళ్లే ముందు డీజీపీ సీవీ ఆనంద్ నిర్మాణంలో ఉన్న వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకున్న నేపథ్యంలో, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపీఎస్ కొనసాగుతున్న పనుల వివరాలను డీజీపీకి వివరించారు.కొత్త పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందేలా భవనం రూపకల్పన ఉండాలని డీజీపీ సూచించారు. అంతర్గత పరిపాలనా సామర్థ్యం పెంపొందించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి, మెరుగైన నిఘా వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు.కార్యాలయ ప్రాంగణంలో ఉపయోగంలో లేని, శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను తొలగించాలని, కొత్త కార్యాలయ భవనానికి వెళ్లే అంతర్గత రహదారులను మెరుగుపరచాలని డీజీపీ సూచించారు. ప్రజలకు కార్యాలయం సులభంగా కనిపించేలా, సౌకర్యవంతంగా చేరుకునేలా మెరుగైన ప్రాప్యత, స్పష్టమైన దృశ్యమానత ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐ జీ ఇంటెలిజెన్స్ కార్తికేయ, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఎస్పీ సింధు శర్మ, అడిషనల్ కలెక్టర్ రవి, అడిషనల్ ఎస్పీ లు వినోద్, శ్యాం బాబు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయ అభివృద్ధి కై విరాళాలు అందించండి

ఆలయ కమిటీ విజ్ఞప్తి



నారాయణపేట ఆగస్టు 9:నారాయణపేట పట్టణంలోని మార్కండేయ ఆలయ అభివృద్ధి తో పాటు ఇతర నిర్మాణ పనుల కై ప్రతి పద్మశాలి కుటుంబ సభ్యులు తమకు తోచినంత వార్షిక చందా విరాళాలు ఇవ్వాలని పట్టణ పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు డాక్టర్ క్యాతన్ రఘునాథ్ కోరారు. పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం పద్మ శాలీల కుటుంబ సభ్యుల ఇంటింటికి తిరుగుతూ చందా విరాళాలు సేకరించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ని సుభాష్ రోడ్డులో గల శ్రీ భక్త మార్కండేయ స్వామి స్వామి వారి ఆలయ అభి వృద్ధి కోసం ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా విరాళాలు ఇవ్వాలని అన్నారు. ఈనెల ఆగస్టు 27, 28 తేదీలలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని రెండు రోజులపాటు స్వామి వారికి ప్రత్యేక పూజ కార్య క్రమాలతో పాటు యజ్ఞం, యజ్ఞో పవిత ధారణ కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు వేడుకలను ఘనంగా జరు పుతున్నట్లు పేర్కొన్నారు. క పద్మశాలిల కుటుంబ సభ్యులు, భక్తులు, మహిళ లు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి వేడుకలను జయప్ర దం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు నీది బాలరాజు, పాపయ్య, కర్లీ వరప్రసాద్ పాల్గొన్నా రు.

## ప్రతి ఇంటిపై జెండా ఎగురెద్దాం...ఐక్యత చాటుదాం కేంద్ర ప్రభుత్వ న్యాయ వాది రఘువీర్ యాదవ్



నారాయణపేట ఆగష్టు 9:స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఈ నెల 10 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ఐక్యతను చాటాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలోకోరారు.దేశమంతటా ఒకే పండుగ ప్రతి ఇంటిపై ఎగరాలి మువ్వ న్నెల జెండా అని పిలుపు ఇచ్చారు.బంధువులు,పొరుగువారితో ఎగురవేయిం చి దేశ భక్తిని,మన ఐకమ త్యాన్ని మువ్వన్నెల జెండా సాక్షిగా చాటాలని కోరా రు.జాతీయ జెండా ఎగుర వేసి సెల్ఫీ దిగి హర్ ఘర్ తిరం గా.కామ్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు.

## రైస్ మిల్లులో లారీ రేషన్ బియ్యం పట్టుకున్న ఆశన్‌పల్లి గ్రామస్తులు సమగ్ర విచారణ జరపాలి గవినోళ్ల శ్రీనివాస్



నారాయణపేట ఆగస్టు 9:నారాయణపేట జిల్లాదామరగిద్ద మండలం ఆశన్‌పల్లి గ్రామంలో గతం లో అధికారులు సీజ్ చేసిన రైస్ మిల్లులో ప్రభుత్వ రేషన్ బియ్యం నిల్వలు ఉన్నట్లు గ్రామస్తులు గుర్తిం చి శనివారం రాత్రి పట్టుకున్నారు.పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించా రు.సమాచారం అందుకున్న అధికారులు ఆదివారం పోలీస్ స్టేషన్‌లో ఉంచిన బియ్యం నిల్వలను పరిశీ లించారు. ఈ బియ్యం ప్రభుత్వం ప్రజలకు సరఫరా చేసే రేషన్ బియ్యమేనని అధికారులు పేర్కొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా బియ్యం ఉన్న సంచులను కూడా మార్చకుండా లాట్‌ల వారీ గా సీజ్ చేసిన రైస్ మిల్లు లోనే నిల్వ చేసినట్లు గుర్తిం చారు.ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని రాత్రి సమయం లో సంచులు మార్చి బయ ట మార్కెట్‌కు తరలించి విక్రయించేందుకు కొంత మంది దళారులు ప్రయ త్నించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే గ్రామస్తులు అప్రమత్తమై బియ్యాన్ని గుర్తించడంతో వారి ప్రయత్నం విఫల మైంది.ఇప్పుడు ఈ బియ్యం మరికల్‌కు చెందిన రైస్ మిల్లు బియ్యం అని, దానికి సంబంధించిన వే బిల్లులు ఉన్నాయని కొంద రు అధికారులు చెబుతు న్నారని గ్రామస్తులు పేర్కొం టున్నారు. అయితే మరికల్ రైస్ మిల్లుకు చెందిన బియ్యం అయితే, అది దామరగిద్ద మండలం ఆశన్‌పల్లి గ్రామంలోని గతంలో అధికారులు సీజ్ చేసిన రైస్ మిల్లులో ఎందు కు నిల్వ ఉంది? అనే ప్రశ్న కు అధికారులు సమాధా నం చెప్పాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయ ణపేట జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు జియో ట్యాగింగ్, ఆన్‌లైన్ ట్రాకింగ్, వే బిల్లులు వంటి వ్యవస్థలు అమలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, అసలు బియ్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడికి తరలిం చాల్సి ఉంది? సీజ్ చేసిన మిల్లులోకి ఎలా చేరింది? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు.బియ్యం సంచులపై ఉన్న లాట్ నంబర్లు, స్టాక్ రిజి స్టర్లు, వే బిల్లులు, మిల్లుల రికార్డులు, రేషన్ బియ్యం సరఫరా వివరాలు, వాహ నాల రవాణా వివరాలను అధికారులు పరిశీలించా లని ఆయన కోరారు.

ప్రభుత్వానికి చెందిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి వ్యాపారం చేస్తు న్న వారితో పాటు, వారికి సహకరిస్తున్న అధికారులు ఎవరైనా ఉంటే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అధికారులు నిష్పక్షపాతం గా విచారణ జరిపి వాస్త వాలను ప్రజల ముందు ఉంచాలని గవినోళ్ల శ్రీనివా స్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రేషన్ బియ్యం పేద ప్రజలకు అందాల్సిందని, దానిని అక్రమంగా బయట మార్కె ట్‌కు తరలించే ప్రయత్నా లను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు.

## తాయమ్మ దేవికి ఆషాడ పూజలు



నారాయణపేట ఆగస్టు 9:నారాయణపేట పట్టణంలో ని గాంధీనగర్ వీధిలో వెలి సిన తాయమ్మ దేవి మంది రంలో ఆదివారం ఆషాడ మాసం శుభ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, విశేష పూజ కార్యక్రమాలు ఆలయ పూజారి నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు కుంకు మ అర్చనలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్య క్షులు సత్య యాదవ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా మంగళహారతి చేపట్టి మహా నైవేద్యం నివేదన చేశారు అనంతరం భక్తుల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సత్య యాదవ్ ను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గాంధీనగర్ చేనేత కార్మికు ల సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సేవాదళ్, యువకులు పాల్గొన్నారు.

## మక్తల్ లో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్స వ వేడుకలు



నారాయణపేట ఆగస్టు 9: యువజన కాంగ్రెస్ స్థాపన 66 సంవత్సరాలు పూర్తయి న సందర్భంగా శనివారం మక్తల్ నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో మక్తల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్ ఆధ్వ ర్యంలో ఆవిర్భావ దినోత్స వ వేడుకలను యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్క రించి ఘనంగా జరుపుకు న్నారు, అంతకు ముందు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీచిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను మక్తల్ మున్సి పల్ చైర్మన్ వాకిటి మానస, యువజన కాంగ్రెస్ నాయ కులు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ నాయ కులు రోగులను పరామ ర్శించి త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మానస , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ సీనియర్ నాయకులు కట్ట సురేష్ , మాజీ జడ్పీటిసి గవినోల్ల లక్ష్మారెడ్డి , ఆనంద్ గౌడ్ , అమర్ రెడ్డి , శంకర్, ఓబులేష్ ,నీలగౌడ్ ,గోవర్ధన్, గుంతలి రవి, గుడేబల్లూ రు నాగరాజు , మక్తల్ మండల అధ్యక్షులు శ్రీని వాస్ గౌడ్ ,మాగనూరు మండల అధ్యక్షులు శివ రాం రెడ్డి మాట్లాడుతూ . జవహర్ లాల్ నెహ్రూ ఆశ యాలతో, స్వర్గీయ ఇంది రాగాంధీ ,యువజన కాంగ్రె స్సు పునర్ వ్యవస్థీకరించి యువతను రాజకీయా ల్లోకి, ప్రజా జీవితంలోకి, సేవా కార్యక్రమాల్లోకి తీసు కొచ్చారని గుర్తు చేశారు. దేశభక్తి, సేవా భావం, క్రమ శిక్షణను ప్రతి యువకుడు అలవర్చుకోవాలని పిలు పునిచ్చారు. ఈ దేశంలో యువకులకు న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలి పారు.యువజన కాంగ్రె స్,ఎం ఎస్ యు ఐ నాయ కులు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ బిజెపి ప్రభు త్వం గత 12 ఏళ్లుగా యువతకు తీరని అన్యా యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారు. పేపర్ లీకులు,అగ్నివీర్ పథకంతో సైన్యంలో శాశ్వత ఉద్యోగా లను తీసేశారు. విద్యను కార్పొరేట్ పరం చేసి ఫీజు లు పెంచారన్నారు.ఇటీవల జెన్ జి ఉద్యమం పేరుతో యువత రోడ్లపైకి వచ్చి నిరుద్యోగం, అవినీతి, ధరల పెరుగుదలపై ప్రశ్నిం చిందని, కానీ బిజెపి ప్రభు త్వం లాఠీలతో అణిచివేసే ప్రయత్నం చేసిందని ఖండించారు.ఆర్ఎస్ఎస్, బిజెపి విభజన రాజకీయా లకు వ్యతిరేకంగా యువ జన కాంగ్రెస్, ఎం ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో యువజన కాంగ్రె స్ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,ఎం ఎస్ యు ఐ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డి ఘన సన్మానం



నారాయణపేట ఆగస్టు 9:భారతీయ జనతా పార్టీ మాగనూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులు అయిన జి. నరసింహ రెడ్డి ని ఆదివారం బిజెపి నాయకులు శాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ కార్యక్రమం లో ఓబీలాపూర్ సీనియర్ నాయకులు సిరిపే వెంకట య్య, తిమ్మకొల్ల అంజప్ప, ఉప సర్పంచ్ హుస్సేన్ గౌడ్, చెన్నపొల్ల వెంకట్ రెడ్డి, జి బాల్ రెడ్డి, వెంకటే ష్, హిందూపూర్ నాగప్ప, కావాలి తాయప్ప, నాగప్ప, గాలప్ప , కొండయ్య తదిత రులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై జిల్లా అధికారులు వెంటనే స్పందించాలి

### బిజెపి పట్టణ కార్యదర్శి బ్యాటరీ రాజు



నారాయణపేట ఆగస్టు 9: మక్తల్ నియోజకవర్గం, మక్తల్ మండల పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను, మండల ఎలక్ట్రికల్ సబ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్ననని రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్,జిల్లా విద్యుత్ అధి కారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని మక్తల్ బిజెపి కార్యదర్శి బ్యాటరీ రాజు ఒక ప్రకటనలో కోరా రు.కొంతమంది రైతులు అగ్రికల్చర్ డీడీలు చెల్లించి నెలలు, సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్, సంబంధిత వైర్లు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అగ్రి కల్చర్ డీడీలు చెల్లించిన తర్వాత కూడా విద్యుత్ సౌకర్యం అందక రైతుల పంటలు ఎండిపోయే పరి స్థితి ఏర్పడుతోందని రైతు లు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.ముఖ్యంగా మండల ఎలక్ట్రికల్ సబ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడు తున్నారు. రైతులకు అవ సరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ పోల్స్, వైర్లు సమ యానికి అందించి పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, పనులు సమ యానికి పూర్తి చేయకుండా రైతులను రోజుల తరబడి తిప్పుకుంటున్నారని తెలిపారు. సబ్ కాంట్రా క్టర్‌కు ఎప్పుడు ఫోన్ చేసి నా "ఇప్పుడు చేస్తాను, అప్పుడు చేస్తాను" అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారనీ అన్నారు.కానీ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సబ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని రైతుల సమస్యలు పరిష్కరించాలనీ కోరారు.

## ప్రజలు గొలుసు కట్టు వ్యాపారాల జోలికి వెళ్ళ వద్దు

### జిల్లా ఎస్పీ డాక్టర్.వినీత్



నారాయణపేట ఆగస్టు 9 ప్రజల సొమ్ము దోచుకోనేం దుకు సైబర్ నేరగాళ్ళు రోజు రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీ నతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారనీ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్ర మత్తంగా వుండాలని లి ప్రజలకు ఒక ప్రకటనలో సూచించారు.గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి, మీ క్రింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్దికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

## జూరాల గేట్లు మూసివేత



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 09 జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని కృష్ణా నదిపై ఉన్న జూరాల ప్రాజెక్టుకుమహారాష్ట్ర, కర్ణాటకలో వర్షాలు తగుముఖం పట్టడంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలో నుంచి జూరాల డ్యాంకు వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో జూరాల గేట్లు మూసి వేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## 40 వ రోజు లయన్స్ క్లబ్ 'అన్నదానం'



నారాయణపేట, ఆగస్టు 9 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగం గా ఆదివారం నారాయణ పేట పట్టణంలోని సత్యనా రాయణ చౌరస్తాలో బాటసారులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్ర మం నిర్వహించా రు.ఈ సందర్భంగా పట్టణా నికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి,పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ సమాజంలో అవస రమైన వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగాభావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్ర మాలు కొనసాగిస్తున్నా మని తెలి పారు. ఈ కార్య క్రమానికి రైతులు, ప్రజల నుంచి విశే ష స్పందన లభించింద న్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ లాహో టి,కృష్ణ మూర్తి,సదానంద చారిమోహన్ కుమార్, పి.రాజేష్,జనార్ధన్, కన్నా జగదీష్ పాల్గొని కార్యక్ర మాన్ని విజయ వంతం చేశారు.

## దివంగత విశ్రాంత ఉద్యోగుల నాయకులు నంద్యాల గంగారావుకు ఆల్ పెన్షనర్స్ నాయకుల ఘన నివాళి



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలంలోని ఐటీడీఏ రోడ్ కాలేజీ గ్రౌండ్ సమీపంలోని గోదావరి కన్వెన్షన్ హాల్‌లో దివంగత విశ్రాంత ఉద్యోగుల నాయకులు నంద్యాల గంగారావు పెద్దకర్మ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు హాజరయ్యారు. ముందుగా నంద్యాల గంగారావు చిత్రపటానికి అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి తదితరులు పూలమాలలు వేసి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బందు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు ఎం.వి.ఎస్. నారాయణ మాట్లాడుతూ.. నంద్యాల గంగారావు ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్‌లో కొనసాగుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, గౌరవ అధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, కోశాధికారి డి. కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, నాయకులు బన్సీలాల్, తాతోలు దుర్గాచారి, రాజలింగం, ఏ. భాస్కరరావు, పురుషోత్తం, ఎన్. జగన్మోహనరావు, సూరిశెట్టి కృష్ణ, బెల్లంకొండ హనుమంతరావు, టి. దాసు తదితరులు పాల్గొన్నారు. నంద్యాల గంగారావు కుటుంబ సభ్యులు, బంధువులు, రాజకీయ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు తదితరులు హాజరై నివాళులర్పించారు.

## వరంగల్ జ్ఞాపకాలు.. పోలీసింగ్‌కు కొత్త సవాళ్లు

### నక్సలిజం నుంచి సైబర్ నేరాల వరకు పోలీసింగ్‌లో భారీ మార్పు: డీజీపీ సి.వి. ఆనంద్....వెల్లడి

### మౌలిక పోలీసింగ్‌పైనే ప్రధాన దృష్టి.. డ్రగ్స్, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు09(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,ఒకప్పుడు నక్సలిజం పోలీసింగ్‌లో అతిపెద్ద సవాలైతే, ఇప్పుడు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, ఆర్థిక నేరాలు, రోడ్డు భద్రత ప్రధాన సవాళ్లుగా మారాయని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పనితీరును ఆదివారం సమీక్షించిన ఆయన, పోలీసింగ్‌లో సాంకేతికత ఎంత కీలకమైనా మౌలిక పోలీసింగ్‌ను విస్మరించరాదని అధికారులకు సూచించారు.జిల్లాలోని ఎన్ఐటీలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (౧+జూడీ), టీ-స్పార్క్, సీఐడీ అధికారులు సైబర్ నేరాల ధోరణులు, దర్యాప్తు విధానాలు, నూతన సాంకేతిక వ్యవస్థలపై ప్రజెంటేషన్ ఇచ్చారు.వరంగల్‌తో విడదీయరాని అనుబంధంతన ఐపీఎస్ ఉద్యోగ జీవితం వరంగల్‌లో జిల్లా శిక్షణతో ప్రారంభమైందని, అనంతరం వరంగల్ రూరల్ ఎస్పీగా పనిచేసిన రోజులు మరువలేనివని డీజీపీ గుర్తుచేసుకున్నారు. నక్సలిజం తీవ్రంగా ఉన్న రోజుల్లో ప్రతి రోజు ప్రమాదకరంగా ఉండేది . ల్యాండ్‌మైన్ పేలుళ్లు, దాడుల మధ్య పోలీసులు విధులు నిర్వర్తించే వారమని గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో నేడు నెలకొన్న శాంతిభద్రతలు పోలీసు అమరుల త్యాగాల ఫలితమేనని పేర్కొన్నారు.సైబర్ మోసాలతో రూ.1,700 కోట్ల నష్టంగత ఏడాది తెలంగాణలో సైబర్ నేరాల వల్ల ప్రజలు సుమారు రూ.1,700 కోట్లు కోల్పోయారని డీజీపీ వెల్లడించారు. మోసపోయిన వెంటనే ఫిర్యాదు చేయకపోవడం వల్ల డబ్బు రికవరీ అవకాశాలు తగ్గుతున్నాయని చెప్పారు. అధిక లాభాల పేరుతో జరిగే పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో దేశంలోనే అగ్రస్థానం సైబర్ నేరాల నియంత్రణలో ప్రధానమంత్రి ప్రగతి సమీక్షలో తెలంగాణకు దేశంలోనే తొలి స్థానం లభించిందని డీజీపీ తెలిపారు. సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.మౌలిక పోలీసింగ్‌కే ప్రాధాన్యం, సాంకేతికత పోలీసింగ్‌కు తోడ్పాటే కానీ ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించాలని, దర్యాప్తులు, కోర్టు కేసుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. డీసీపీలు, ఏసీపీలు, డీఎస్పీలు క్షేత్రస్థాయిలో ఎక్కువ సమయం గడుపుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.యువత, చిన్నారులను లక్ష్యంగా డ్రగ్స్.. చాక్లెట్లు రూపంలో చిన్నారులను మాదకద్రవ్యాలకు అలవాటు చేసే ప్రయత్నాలు ఆందోళనకరమని డీజీపీ అన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ నివారణలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.20 శాతం ఖాళీలతో కమిషనరేట్‌వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజెంటేషన్‌లో కమిషనరేట్ పరిధిలో 50 పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, 3,758 మంజూరైన పోస్టుల్లో 2,976 మంది మాత్రమే విధుల్లో ఉండగా 782 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. నేరాల నమోదు సుమారు 10 శాతం పెరిగినట్లు తెలిపారు.రైళ్లలో వచ్చి నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాలుబీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి రైళ్లలో వచ్చి వరంగల్, కాజీపేట కేంద్రంగా చైన్‌స్నాచింగ్, బైక్ చోరీలకు పాల్పడి వెంటనే వెళ్లిపోతున్న ముఠాలపై ప్రత్యేక నిఘా పెట్టామని కమిషనర్ వివరించారు. సహకారంతో సమాచార మార్పిడి, నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.'నేను సైతం'కు డీజీపీ ప్రశంసలుప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటుకు చేపట్టిన 'నేను సైతం' కార్యక్రమాన్ని డీజీపీ అభినందించారు. ముఖ్యంగా నల్లబెల్లి, పర్వతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన చర్యలను ప్రశంసించారు.పెరుగుతున్న దోపిడీలు, సైబర్ కేసులుదోపిడీ కేసులు 7 నుంచి 18కు, తాజాగా 29కు పెరుగుదల.సైబర్ మోసాల కేసులు 25 నుంచి 59కు, 2026 జనవరి-జూలైలోనే 119 కేసులు నమోదు.ఉద్యోగాల పేరుతో మోసాల కేసులు 40 నమోదయ్యాయి.ప్రజా పంపిణీ వ్యవస్థ (రాణా)కు సంబంధించిన 117 కేసులు నమోదు అయ్యాయి.సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌ను మరింత విస్తరించి ప్రజల భద్రతను బలోపేతం చేయాలని డీజీపీ అధికారులను ఆదేశించారు.

## కొమరం భీమ్ ఆశయాలతో ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం --- మంత్రి సీతక్క

### ఆదివాసీ యువత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి







అశ్వారావుపేట : లోకల్ గైడ్ :ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాకు వచ్చిన మంత్రి సీతక్కకు ఆదివాసీ సంప్రదాయ నృత్యాలు, కొమ్ము డాన్సలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ తదితరులు ఆదివాసీ ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా అశ్వారావుపేట ప్రధాన కూడలికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని మంత్రి సీతక్క, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ అంకిత్ కలిసి ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కొమరం భీమ్ పోరాటం చిరస్మరణీయంఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆదివాసీ జేఏసీ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులను అభినందించారు. ఆదివాసీల పోరాట చరిత్ర ఎంతో గొప్పదని అన్నారు. కాకతీయుల పాలనకు వ్యతిరేకంగా సమ్మక్క-సారలమ్మ, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు, నిజాం పాలనకు వ్యతిరేకంగా కొమరం భీమ్ చేసిన పోరాటాలు ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం సాగిన ఉద్యమాలకు ప్రతీకలని తెలిపారు.ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందిఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు వారికి న్యాయంగా దక్కాల్సిన హక్కుల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఏ కులానికీ, ఏ ప్రాంత ప్రజలకూ వ్యతిరేకంగా ఆదివాసీలు లేరని, తమకు న్యాయంగా రావాల్సిన హక్కుల కోసం మాత్రమే పోరాడుతున్నారని తెలిపారు. అడవిపై హక్కులు, భూమిపై హక్కులు, విద్య, ఉపాధి, గృహాలు తదితర ప్రాథమిక అవసరాలు ఆదివాసీలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ప్రజల సమస్యలను గౌరవంగా వినాలిఆదివాసీ ప్రాంతాల నుంచి తమ సమస్యలను చెప్పుకునేందుకు వచ్చే ప్రజలను అధికారులు గౌరవంగా చూడాలని సీతక్క సూచించారు. పేదలు, చదువులేని వారు సమస్యలతో వచ్చినప్పుడు వారిని నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరి వినతిని ఓపికగా విని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.రూ.1,200 కోట్లతో అభివృద్ధి పనులుఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా సుమారు రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్, గిరిజన సంక్షేమం, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాల శాఖల ద్వారా నియోజకవర్గానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులు మంజూరు చేయించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.'జల్, జంగల్, జమీన్' స్ఫూర్తితో ముందుకు సాగాలికొమరం భీమ్ 'జల్, జంగల్, జమీన్' నినాదంతో పోరాటం చేశారని సీతక్క గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన అంశాలుగా నిలిచాయని తెలిపారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణలో ఆదివాసీ బిడ్డలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.యువత విద్య, ఉపాధిలో రాణించాలిఆదివాసీ యువత విద్యారంగంలో మరింత ముందుకు వెళ్లాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత అభివృద్ధి చెందితేనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, గోత్రాలు, జీవన విధానమే వారి అస్థిత్వమని పేర్కొన్నారు. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా తమ మూలాలను, మాతృభాషను, సంస్కృతిని, సంప్రదాయాలను మరచిపోకూడదని సూచించారు. "మన భాష, మన వేషం, మన సంస్కృతి, మన సంప్రదాయాలే మన గుర్తింపు. వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలి" అని పిలుపునిచ్చారు. కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆదివాసీ సమాజ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి సీతక్క తెలిపారు.ఆదివాసీ సమాజ విద్యాభివృద్ధికి కృషి--- ఎమ్మెల్యే జారే ఆదినారాయణఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం, విద్యాభివృద్ధి పెంపొందించాలనే లక్ష్యంతో అనేక సంవత్సరాలుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. కొమరం భీమ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తినిచ్చే కార్యక్రమమన్నారు. ఆదివాసీ యువత ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో కొమరం భీమ్ పేరుతో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష ఉందన్నారు. ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం భావితరాలకు తెలిసేలా మ్యూజియం, గిరిజన విద్యా వికాస భవనం ఏర్పాటు చేయడానికి అవసరమైన సహకారం అందించాలని మంత్రి సీతక్కను కోరారు.ఆదివాసీ సంక్షేమం, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యత --- కలెక్టర్ అంకిత్జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఆదివాసీ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. కొమరం భీమ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. కొమరం భీమ్, రాంజీ గోండు, సమ్మక్క-సారలమ్మ వంటి ఆదివాసీ వీరుల పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు విద్య, వైద్యం, మౌలిక వసతులు, ఉపాధి తదితర రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం, ఐక్యతను పెంపొందించడంతో పాటు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో విద్యా చందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఆదివాసీ జేఏసీ నాయకులు, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, కొండరెడ్డి, నాయకపోడు తదితర గిరిజన వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి



## యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ,

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు




ఖమ్మం, ఆగస్టు9: లోకల్ గైడ్:యువజన పార్టీ ఆవిర్భావ దినోత్సవమును పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలియువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం లో కార్యకర్తలకు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పిలుపుఖమ్మం: యువత శక్తిని జాతీయ నిర్మాణానికి వినియోగించడంతో పాటు, నిరుద్యోగం, విద్య, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, యువత హక్కులపై అవగాహన కల్పించడం, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు నిర్వహించడమే యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అన్నారు.యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గార్లు ముఖ్య అతిథిలుగా హాజరైనారుఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు,ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దేశద్రోహం కాదని, ప్రశ్నించడం, నిరసించడం, న్యాయం కోరడం యువత ప్రజాస్వామ్య హక్కులని అన్నారు. దేశంలోని యువత గొంతుకను అణచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. హింస, బెదిరింపులు, అణచివేత ద్వారా యువత హక్కులను కాలరాయడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై తగిన దృష్టి పెట్టడం లేదని సాయికుమార్ విమర్శించారు. నిరుద్యోగం నిర్మూలన, విద్యా రంగం అభివృద్ధి, సామాజిక న్యాయం, యువత హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు."బీజేపీ ముసుగులో ఉన్న =ూా భావజాలానికి ఈ దేశ యువత భయపడదు. యువత నిరంతరం ప్రశ్నిస్తుంది. యువతను భయపెట్టలేరు, అణచలేరు, ఆపలేరు" అని అన్నారు. యువత సమస్యలపై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయ సమీపంలో దాదాపు 300 మంది ప్రజలకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు బాలాజీ నాయక్ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్త సీతారాములు, శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా జనరల్ సెక్రెటరీ లు కిలారు అనిల్ కుమార్, గంగరాజు, బచ్చులకూర నాగరాజు,గాదెల ఝాన్సీ, బామ్మిడి శ్రీనివాస్, రంగా జనార్ధన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు షాహెల జావిద్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ అంజన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం బాలగంగాధర్,బానోత్ కోటేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ లు బెల్లంకొండ శరత్, కుక్కల మహేష్, అన్వేష్ గౌడ్, నెల్లూరి ఉపేందర్, బాలరాజ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయి తేజ మరియు నియోజకవర్గ ఉపాధ్యక్షులు అంబటి ఈశ్వర్, జంగం రాజేష్, నితీష్ కుమార్, క్రైసర్, ఆకాష్ నాయుడు, సాయి తేజ ఖమ్మం టౌన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, టౌన్ ఉపాధ్యక్షులు సైదన్ రావు,సంపత్ నాయుడు మండల అధ్యక్షులు రామకృష్ణ, నిమ్మల నాగేశ్వరావు, సతీష్, ముత్తారావు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు బోడిపూడి రాజా,పంది రాజు,దేవరకొండ రాజీవ్ గాంధీ, సాయి కుమార్, తోట నరేష్ గార్లు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అస్తిత్వమే ఆయుధం.. హక్కుల సాధనే లక్ష్యం!

కొమరం భీమ్ విగ్రహాలకు ఘన నివాళులు.. భారీ ర్యాలీతో హక్కుల కోసం గర్జించిన ఆదివాసీ గళం..

జల్--జంగల్--జమీన్ పరిరక్షణకు ఐక్య పోరాటం




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 9 : ఆదివాసీల అస్తిత్వం, హక్కులు, స్వాభిమానం, జల్--జంగల్--జమీన్ పరిరక్షణ కోసం పోరాటమే మార్గమని ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఖమ్మం జిల్లా సింగరేణి--కారేపల్లి మండలంలో రాజకీయ పార్టీల నాయకులు, ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంతకుముందు ఆదివాసీ గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి ఆదివాసీల హక్కుల సాధనకు పోరాటాలే మార్గమని నినదించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లోని కొమరం భీమ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొమరం భీమ్ చూపిన పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆదివాసీల హక్కులు, అస్తిత్వం, స్వాభిమాన పరిరక్షణకు నిరంతరం ఉద్యమిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కులను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని అడవులు, ఖనిజ సంపద, సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు.తరతరాలుగా ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూముల విషయంలో అటవీశాఖ అధికారులు నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అనేక గిరిజన గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందక ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అడవులను కాపాడుతూ.. ప్రకృతిని సంరక్షిస్తూ.. పర్యావరణ పరిరక్షణలో ఆదివాసీలు పోషిస్తున్న పాత్రను ప్రభుత్వాలు గుర్తించాలని నాయకులు కోరారు. ఆదివాసీల సంప్రదాయ హక్కులు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను గౌరవించి రక్షించాలని డిమాండ్ చేశారు. కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు, అస్తిత్వం, స్వాభిమానం కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దుగ్గి కృష్ణ, తుడుం దెబ్బ రాష్ట్ర కోశాధికారి కల్తీ రాంప్రసాద్, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం శివరాం, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం నాగేశ్వరరావు, కారేపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎట్టి శ్రీనివాస్, సర్పంచులు మోతే వీరస్వామి, గుమ్మడి సందీప్, పొడుగు పెంటయ్య, కురుసం సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఎట్టి కోటేశ్వరరావు, ఈసం నరసయ్య, ఎదలపల్లి శ్రీనివాస్, జబ్బ శివరాం, బొర్రా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు09(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ)లో ఉన్న తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ను, ఐపీఎస్ హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు.

# సరితకు ఆపన్నహస్తం.. మానవత్వం అండగా నిలవాలి!

ఆరేళ్లుగా రెండు కిడ్నీల వైఫల్యంతో పోరాటం.. చివరకు నిమ్స్‌లో కిడ్నీ మార్పిడిమూడు నెలల వైద్య పర్యవేక్షణ.. ఖరీదైన మందులు, చికిత్సకు భారీ ఖర్చు.. దాతల కోసం కుటుంబం ఎదురుచూపు

సరిత కోసం మరోసారి ముందుకొచ్చిన డా. మణి మణి ఆనంద్ కుమార్ మహబూబ్నగర్ తెలంగాణ శ్రీ లక్ష్మీ నారాయణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దాతలు, స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించాలని విజ్ఞప్తి




కుత్బుల్లాపూర్ ఆగస్టు 09( లోకల్ గైడ్ ప్రతినిధి)ఆమె పేరు సరిత. వయసులో చిన్నదే అయినా.. జీవితంలో ఎదురైన కష్టాలు మాత్రం ఎంతో పెద్దవి. ఆరేళ్లుగా రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో డయాలసిస్‌పై ఆధారపడి జీవిస్తున్న ఆమెకు ఇటీవల ఎట్టకేలకు ఓ కొత్త ఆశ లభించింది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చేయించుకునే అవకాశం వచ్చింది. ఒక దాత ద్వారా కిడ్నీ లభించడంతో వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి కిడ్నీని అమర్చారు.కానీ కిడ్నీ మార్పిడి జరిగిందనే ఆనందం కన్నా, ఇక ముందు చికిత్స ఎలా కొనసాగించాలి? ఖరీదైన మందులు, ఆసుపత్రి ఖర్చులు ఎలా భరించాలి? అనే ఆందోళనే కుటుంబాన్ని వెంటాడుతోంది. వైద్యుల పర్యవేక్షణలో మరో మూడు నెలల పాటు ఆసుపత్రిలో ఉండాల్సిన పరిస్థితి ఉండటంతో భారీగా ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. మొత్తం చికిత్స, మందులు, ఇతర అవసరాల కోసం సుమారు రూ.10 లక్షల వరకు అవసరం ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.అప్పరాల నుంచి హైదరాబాద్ వరకు.. సరిత పోరాటంవనపర్తి జిల్లా కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన తెలుగు బాలరామ్, నాగమణెమ్మ దంపతులకు ఐదుగురు కుమార్తెలు. తమ పిల్లలను అల్లారుముద్దుగా పెంచిన తల్లిదండ్రులు వారికి చదువు చెప్పించారు. ఇద్దరు కుమార్తెలకు వివాహాలు జరిపించి అత్తారింటికి పంపించారు. మరో ముగ్గురుకుమార్తెలుచదువుకుంటూ ఉన్న సమయంలో ఆ కుటుంబంపై అనుకోని విషాదం విరుచుకుపడింది.2021 ఫిబ్రవరిలో చేపల వేటకు వెళ్లిన బాలరామ్‌కు వల చుట్టుకోవడంతో నీటిలో మునిగి మృతి చెందారు. దీంతో కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన నాగమణెమ్మపై కుటుంబ బాధ్యత మొత్తం పడింది.భర్తను కోల్పోయిన కొద్దికాలానికే మరో పిడుగులాంటి వార్త ఆ కుటుంబాన్ని కుదిపేసింది.

### ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలోనే..

2021 ఆగస్టులో, ఇంటర్మీడియట్ చదువుతున్న సరిత అనారోగ్యానికి గురైంది. ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షలు నిర్వహించి రెండు మూత్రపిండాలు దెబ్బతిన్నాయని తెలిపారు.ఒక్కసారిగా ఆ కుటుంబ జీవితం తలకిందులైంది.ఒకవైపు భర్తను కోల్పోయిన బాధ.. మరోవైపు చదువుకోవాల్సిన వయసులో కుమార్తెకు తీవ్రమైన అనారోగ్యం.. చేతిలో సరిపడా డబ్బు లేకపోవడం.. అయినా తల్లి నాగమణెమ్మ మాత్రం కూతురిని కాపాడుకోవాలనే పట్టుదలతో అప్పులు, దాతల సహాయం, అందుబాటులో ఉన్న వనరులతో చికిత్స కొనసాగించింది.సరితను జీవన్‌దాన్ ట్రస్ట్‌లో కిడ్నీ కోసం రిజిస్టర్ చేయించారు. అప్పటి నుంచి డయాలసిస్ చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తోంది. వారానికి రెండు రోజుల పాటు డయాలసిస్ చేయించుకుంటూ ఎన్నో బాధలను భరించింది.'అమ్మా.. నన్ను బతికించు' అనే వేడుకోలుసరిత పరిస్థితిపై పత్రికలు, మీడియా కథనాలు ప్రచురించడంతో విషయం పలువురి దృష్టికి వెళ్లింది.'అమ్మా.. నన్ను బతికించు' అనే శీర్షికతో వచ్చిన కథనం పలువురిని కదిలించింది. అనంతరం 'సరితను బతికించండి' అంటూ ప్రసారమైన కథనాలకు కూడా దాతలు స్పందించారు.ఆమెకు కిడ్నీ మార్పిడి చేయాల్సిన పరిస్థితి ఉందని, కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని తెలుసుకున్న పలువురు దాతలు తమ వంతు సహాయాన్ని అందించడం ప్రారంభించారు.

### చివరకు దొరికిన కిడ్నీ.. కొత్త జీవితానికి అడుగు

సుమారు పదిహేను రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రి నుంచి వైద్యులు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆసుపత్రికి రావాలని సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే అప్పట్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెంటనే వెళ్లలేకపోయారు.తర్వాత మరో అవకాశం రావడంతో ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి కిడ్నీ మార్పిడికి అవసరమైన ప్రక్రియను ప్రారంభించారు.దేవుని దయతో ఒక కిడ్నీ దాత లభించడంతో సరితకు శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా కిడ్నీని అమర్చారు.ఆరేళ్లుగా డయాలసిస్‌తో సాగిన పోరాటంలో ఇదొక కీలక మలుపు.కానీ పోరాటం ఇంకా ముగియలేదు..

### కిడ్నీ మార్పిడి జరిగిందని ఊపిరి పీల్చుకునేలోపే కుటుంబానికి మరో ఆందోళన ఎదురైంది.

కిడ్నీ మార్పిడి అనంతరం శరీరం కొత్త కిడ్నీని తిరస్కరించకుండా ఉండేందుకు ఖరీదైన మందులు, నిరంతర వైద్య పర్యవేక్షణ అవసరం. సరిత ప్రస్తుతం సుమారు మూడు నెలల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉండాల్సిన పరిస్థితి ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.మందులు, వైద్య పరీక్షలు, ఆసుపత్రి ఖర్చులు, ఇతర అవసరాలకు భారీగా డబ్బు అవసరం. సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని కుటుంబం అంచనా వేస్తోంది.ఇప్పటికే ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న నాగమణెమ్మకు ఈ మొత్తం ఎక్కడి నుంచి సమకూర్చుకోవాలో తెలియని పరిస్థితి.

### దాతల స్పందన.. క్రమంగా పెరుగుతున్న చేయూత

సరిత పరిస్థితిపై వచ్చిన కథనాలకు స్పందించిన పలువురు దాతలు ఇప్పటికే ఆర్థిక సహాయం అందించారు.ఏపీలోని ప్రకాశం జిల్లాకు చెందిన శ్రీ సాయిరాం ట్రస్ట్ నిర్వాహకులు రూ.5 వేలు, రాజమండ్రికి చెందిన వాసుదేవరావు రూ.5 వేలు, మరో దాత మహేకుమార్ రూ.18 వేలు అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అదేవిధంగా కొత్తకోట మహిళా సమాఖ్య ఏపీఎం శ్రీనివాసులు, బుక్కోపర్స్ కలిసి రూ.13 వేలు అందించారు. మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సురేష్ కుమార్, సదానందం రూ.5 వేలు, కె.రాములు రూ.2 వేలు, సురేష్ గౌడ్ రూ.1,000, రాజు రూ.1,000, రాము రూ.1,000తో పాటు ఆనంద్ కుమార్, ముక్తార్, రఘురాముడు, శ్రీలక్ష్మి తదితరులు తమ వంతు సాయం అందించారు.

### దాతల ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.48 వేల వరకు నగదు సహాయం అందినట్లు వివరించారు.

ఈ సహాయం కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చినా, ముందున్న వైద్య ఖర్చులతో పోలిస్తే ఇంకా భారీ మొత్తం అవసరమవుతోంది.సరిత కోసం మరోసారి ముందుకొచ్చిన డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్సరిత కుటుంబానికి ఇలాంటి కష్టకాలంలో మానవతా దృక్పథంతో అండగా నిలిచిన వారిలో డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్, మహబూబ్‌నగర్, తెలంగాణకు చెందిన శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కూడా ఉన్నారు.రక్తదాతగా, అన్నదాతగా, సామాజిక సేవా కార్యకర్తగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ మనిమణి ఆనంద్ కుమార్‌కు సరిత కుటుంబ పరిస్థితి గతంలోనే తెలిసింది. 2022లోనే సరిత అనారోగ్య సమస్య తన దృష్టికి వచ్చిందని, అప్పట్లో బంధువులు, మిత్రులు, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో తాను కూడా భాగస్వామిగా నిలిచి సుమారు రూ.లక్ష వరకు వైద్య ఖర్చుల కోసం సహాయం అందించినట్లు తెలిపారు.ఇప్పుడు సరితకు కిడ్నీ మార్పిడి జరిగి, ఆమె జీవితానికి కొత్త అవకాశం వచ్చిన నేపథ్యంలో మరోసారి సమాజం ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు."మన చిన్న సహాయం.. ఆమె ప్రపంచాన్ని మార్చగలదు"డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.."మనకు ప్రతిరోజూ ఎన్నో ఖర్చులు ఉంటాయి. మన జీవితంలో చిన్న మొత్తంగా కనిపించే సహాయం, సరితలాంటి వారికి మాత్రం జీవితాన్ని నిలబెట్టే అండగా మారుతుంది. మనం చేసే చిన్న సహాయంతో ప్రపంచం మొత్తం మారకపోవచ్చు. కానీ సహాయం పొందిన వారి ప్రపంచం మాత్రం కచ్చితంగా మారుతుంది. వారి కళ్లల్లో కనిపించే ఆనందం మనకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది" అని పేర్కొన్నారు.సరిత చికిత్స కోసం ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయం చేయాలని ఆయన కోరారు."నేను కూడా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామిగా ఉండి నాకు తోచిన సహాయం చేస్తాను. మీరు కూడా భాగస్వాములై ఆ అమ్మాయి నిండు జీవితాన్ని కాపాడేందుకు ముందుకు రండి. ఒకరి ప్రాణాన్ని కాపాడటం కంటే గొప్ప మానవ సేవ మరొకటి లేదు" అని ఆయన విజ్ఞప్తి చేశారు.తల్లి కళ్లలో ఒక్కటే ఆశ..సరిత తల్లి నాగమణెమ్మ కళ్లలో ఇప్పుడు ఒక్కటే ఆశ ఉంది --- తన కూతురు ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావాలి.భర్తను కోల్పోయి కుటుంబాన్ని నడిపిస్తూ, కుమార్తె అనారోగ్యంతో ఆరేళ్లుగా పోరాడుతూ వచ్చిన ఆమెకు ఇప్పుడు సమాజం నుంచి లభించే ప్రతి చేయూత ఎంతో విలువైనది.కిడ్నీ మార్పిడి జరిగి సరిత జీవితంలో కొత్త అధ్యాయం మొదలైంది. అయితే ఆ అధ్యాయం సాఫీగా కొనసాగాలంటే ప్రస్తుతం సమాజం చేయూత అవసరం.

ముందుకు రావాల్సిన సమయం ఇదే..సరిత కథ కేవలం ఒక కుటుంబం ఎదుర్కొంటున్న కష్టగాథ మాత్రమే కాదు. కష్టాల్లో ఉన్న ఒక మనిషికి సమాజం ఎలా అండగా నిలబడగలదో చూపించే మానవీయ కథ.ఆరేళ్లుగా డయాలసిస్‌తో పోరాడిన సరితకు చివరకు కిడ్నీ దొరికింది. వైద్యులు విజయవంతంగా కిడ్నీని అమర్చారు. ఇప్పుడు ఆమెకు కావాల్సింది మందులు, వైద్య పర్యవేక్షణ, ఆర్థిక భరోసా.రూ.10 లక్షల వరకు అవసరమని చెబుతున్న ఈ కుటుంబానికి ఒక్కరి వల్ల మొత్తం భారం మోయడం కష్టమే. కానీ వంద మంది ఒక్కో చేయి అందిస్తే.. ఆ కుటుంబానికి భారీ అండ లభిస్తుంది.అందుకే దాతలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు, మానవతావాదులు తమకు తోచినంత సహాయం చేసి సరిత జీవితాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి.ఒక కిడ్నీ ఆమెకు జీవితం ఇచ్చింది..ఇప్పుడు మన చేయూత ఆమె జీవితాన్ని నిలబెట్టాలి."సరితబ్రతకాలనికోరుకుంటోంది..ఆమె తల్లి తన కూతురిని ఆరోగ్యంగా చూడాలని కోరుకుంటోంది..మనమంతా కలిసి ఆ తల్లి కలను నిజం చేద్దాం."మానవత్వమే మహా దానంసరిత కోసం ఇప్పటికే స్పందించిన ప్రతి దాతకు, స్వచ్ఛంద సంస్థలకు, మీడియా సంస్థలకు, సామాజిక సేవా కార్యకర్తలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నారు.డా.మణిమణి ఆనంద్ కుమార్ వంటి సేవా కార్యకర్తలు ముందుకు వచ్చి చేస్తున్న సహకారం మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని, సరిత పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా తన కుటుంబంతో కలిసి సాధారణ జీవితాన్ని గడపాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు.ఒక చిన్న సహాయం.. ఒక పెద్ద ఆశ.ఒక చేయూత.. ఒక నిండు జీవితం.సరితను కాపాడుదాం.. మానవత్వాన్ని చాటుదాం. సంప్రదించాల్సిన వారు ఈ నెంబర్ కి దయల్ చెయ్యగలరు ఫోన్ 9014956080 దాతలు సహాయం అందించవలసిందిగా సరిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు నిమ్స్ హాస్పటల్ పంజాగుట్ట హైదరాబాద్. 9014956080

# హక్కులు ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి : ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

గిరిజన సంక్షేమానికి ఐటీడీఏ ద్వారా విస్తృత కార్యక్రమాలు : పీవో బి. రాహుల్

- విద్య, వైద్యం, మౌలిక వసతులకు ప్రాధాన్యత
- గిరిజనుల భూ సమస్యలకు పరిష్కారం- అమరవీరుల స్థూపాలకు నివాళులు







భద్రాచలం : లోకల్ గైడ్ :ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలంలోని ఆదివాసీ గిరిజన భవన్‌లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తదితరులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఆదివాసీ ఉద్యమ వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడవులు, వాగులు, వంకలు, ప్రకృతి సంపదను కాపాడుకుంటూ జీవిస్తున్న ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచంలోనే ప్రత్యేకమైనవని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఆదివాసీల జీవన విధానం, ప్రకృతితో వారి అనుబంధం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు, గంటం దొర, మల్లు దొర, కొమరం భీమ్ వంటి ఆదివాసీ వీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గిరిజన సంక్షేమానికి ఐటీడీఏ ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యాభివృద్ధికి ఉద్దీపకం వర్క్‌బుక్స్, కెరీర్ గైడెన్స్, సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, పైచదువులకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, చర్లలో ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలు కల్పించి వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పేద గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్లు, భూ సమస్యల పరిష్కారం, పట్టాల పంపిణీ వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాలను పరిరక్షిస్తూ ప్రతి గ్రామానికి తాగునీరు, సాగునీరు, విద్యుత్, గృహ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటి సౌకర్యాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గిరిజన విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి --- ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉద్దీపకం కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జీపీఎస్ పాఠశాలల్లో కొత్తగా సుమారు 800 మంది విద్యార్థులు చేరారని తెలిపారు. ఉద్దీపకం వర్క్‌బుక్-3 ద్వారా విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి పాఠశాలలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు టీఎల్ఎం మేళాలు, క్విజ్‌లు, ఏకపాత్రాభినయం, వేషధారణ, కవితా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోయ భాష అభివృద్ధికి ఐటీడీఏ ప్రత్యేకంగా కృషి చేస్తోందని రాహుల్ తెలిపారు. గిరిజనులకు సంబంధించిన దరఖాస్తులు, ధ్రువపత్రాలు, ఆహ్వాన పత్రాలను కోయ భాషలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా భాషపై అవగాహన పెంచుతున్నట్లు చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం గ్రంథాలయాల అభివృద్ధి, పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సుమారు 2 వేల మందికి వివిధ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నట్లు ఐటీడీఏ పీవో తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. ట్రైబల్ మ్యూజియం, భద్రగిరి మార్ట్‌లకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. గిరిజనుల గట్టు, గోత్రాలు, కట్టుబాట్లు, ఇలవేల్పుల చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రత్యేక పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆదివాసీ సంఘాల నాయకులు అంబేద్కర్ కూడలి సమీపంలోని ఆదివాసీ అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ గేయం ఆలపించి ప్రతిజ్ఞ చేశారు. ఆదివాసీ జెండాను ఆవిష్కరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఐటీడీఏ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గిరిజన గ్రామాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని గిరిజన ఐక్య కార్యవేదిక కార్యాచరణ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఏవో సున్నం రాంబాబు, ఏసీఎంవో రమేష్, ఏటీడీవో రాధమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్‌సీవో గురుకులం అరుణకుమారి, డీఎం జీసీసీ సమ్మయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, డీఎస్‌వో ప్రభాకర్ రావు, మాజీ ఎంపీ మీడియం బాపూరావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర, గిరిజన సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థినులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆదివాసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
ద్విభాషా దినపత్రిక



## యువతే శక్తి.. పోరాటమే మార్గం!

## ఏఐవైఎఫ్ 25వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విద్య--ఉపాధి--ఉద్యోగాల కోసం ఉద్యమిద్దాం.. భాగ్యనగర్ తండాలో హైస్కూల్ కోసం ఏఐవైఎఫ్ పోరాటం




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 9 : అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఖమ్మం జిల్లా 25వ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ పార్టీ భాగ్యనగర్ తండా గ్రామ శాఖ కార్యదర్శి ఇస్లావత్ భావుసింగ్ పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువతీ యువకులు, నిరుద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఆగస్టు 21న కొదుమూరులో మహాసభలనిర్వహించనున్నట్లు మండలం కొదుమూరు గ్రామంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో ఆగస్టు 21వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా 25వ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభ విజయవంతానికి ప్రజలు హార్దిక, ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. 1959 మే 3న ఢిల్లీలో ఆవిర్భవించిన ఏఐవైఎఫ్ గత 67 సంవత్సరాలుగా యువత, విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతోందని తెలిపారు. ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు.

### భాగ్యనగర్ తండాలో హైస్కూల్ కోసం పోరాటం:-

భాగ్యనగర్ తండా విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా గ్రామంలోనే హైస్కూల్ ఏర్పాటు చేయడానికి ఏఐవైఎఫ్ కృషి చేస్తోందని భావుసింగ్ తెలిపారు. ఈ ఉద్యమానికి విద్యార్థులు, యువత, గ్రామ ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు సపావత్ రవికుమార్, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

## 131 డివిజన్‌లో ఘనంగా బోనాల వేడుకలు.. అమ్మవారి ఆశీస్సులు పొందిన జాలిగం రాకేష్

తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, ఆనందంగా వర్ధిల్లాలి: జాలిగం రాకేష్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 09 (లోకల్ గైడ్ ప్రతినిధి):ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకొని 131వ డివిజన్‌లోని పలు కాలనీల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు జాలిగం రాకేష్ పాల్గొన్నారు. ఆయా కాలనీల కమిటీలు, నిర్వాహకుల ఆహ్వానం మేరకు పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన అమ్మవారి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ప్రజల యోగక్షేమాలను ఆకాంక్షించారు.బోనాల పండుగ సందర్భంగా 131వ డివిజన్‌లోని తనను ఆహ్వానించిన ప్రతి కాలనీకి వెళ్లి అమ్మవారిని దర్శించుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని జాలిగం రాకేష్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ,సాంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించడం తెలంగాణ సంస్కృతిలో తరతరాలుగా కొనసాగుతున్న గొప్ప ఆచారమని అన్నారు.ఈ సందర్భంగా జాలిగం రాకేష్ మాట్లాడుతూ.. అమ్మవారి కృపాకటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, ఆనందంతో, అభివృద్ధితో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.బోనాల పండుగ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరి కుటుంబంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.131వ డివిజన్‌లో బోనాల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ కమిటీలు, కాలనీ సంక్షేమ సంఘాలు, నిర్వాహకులు, మహిళలు, యువతను ఈ సందర్భంగా జాలిగం రాకేష్ అభినందించారు. బోనాల పండుగను ప్రశాంత వాతావరణంలో, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం భోజనం. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు అన్నారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో పాత వ్యవసాయ మార్కెట్ యాడ్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టిఫిన్,మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ (ఇస్కాన్ సంస్థ)ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్



(కేంద్రీకృత వంటశాల) నిర్మాణ పనులను మంచిర్యాల ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంటశాల నిర్మాణ పురోగతి,ఆహార తయారీ విధానం,పరిశుభ్రత ప్రమాణాలు,ఆహార నిల్వ,ప్యాకింగ్,పంపిణీ వ్యవస్థలపై అధికారులతో పాటు సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా ఐబీ చౌరస్తా వద్ద గంగా దేవి బోనాల జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గంగా దేవి అమ్మవారి ఆశీస్సులతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు,పాడిపంటలతో,సిరిసంపదలతో విరాజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి,ఆత్మ కమిటీ చైర్మన్ సింగతి మురళి,ఓబిసి జిల్లా అధ్యక్షులు ఒడ్ల రాజమౌళి,జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు,రాజేశ్వరరావు ,సంజీవరావు,కార్పొరేటర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల చదువులకు అండగా ఉంటా: హరీశ్‌రావు

ఫీజు కట్టలేని దళిత విద్యార్థులను డాక్టర్లుగా తీర్చిదిద్దే బాధ్యత నాదే.. చీజుఔ సొసైటీకి రూ.లక్ష విరాళం



సిద్దిపేట, ఆగస్టు 9(లోకల్ గైడ్): పేదరికం, కులం చదువుకు అడ్డంకులు కావని, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ (చీజుఔ) ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత విద్యార్థుల ప్రతిభ అవార్డుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దళిత విద్యార్థులకు అవార్డులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ వంటి మహనీయులు సాధించిన రిజర్వేషన్ల ఫలితాలతో ఎంతోమంది చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదిగారని అన్నారు. సమాజం తమకు ఏమి చేసిందని ప్రశ్నించకుండా, సమాజానికి తాము ఏమి చేయగలమనే ఆలోచనతో సిద్దిపేటకు చెందిన మాదిగ సామాజిక వర్గ ఉద్యోగులు పదేళ్ల క్రితం చీజుఔ సొసైటీని స్థాపించడం అభినందనీయమన్నారు.ఉద్యోగులు తమ వేతనం నుంచి ప్రతి నెలా రూ.వెయ్యి చొప్పున పక్కన పెట్టి రూ.10 లక్షల నిధిని ఏర్పాటు చేసి, ఫీజులు చెల్లించలేని పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించడం రాష్ట్రానికే ఆదర్శమని కొనియాడారు.ఐదేళ్ల క్రితం ఫీజు చెల్లించలేక తనను ఆశ్రయించిన హౌసింగ్ బోర్డుకు చెందిన రోహిత్ అనే విద్యార్థికి తాను సహాయం చేశానని తెలిపారు. ప్రస్తుతం ఏడాదికి రూ.6 లక్షల జీతం పొందుతున్న రోహిత్.. తన తొలి ఏడాది సంపాదన మొత్తాన్ని పేద విద్యార్థుల కోసం వినియోగించాలని తనకు తిరిగి అందజేయడం స్ఫూర్తిదాయకమన్నారు.ఎంబీబీఎస్ సీటు సాధించిన దళిత విద్యార్థిని శ్రీజ ఫీజును ఐదేళ్ల పాటు తానే చెల్లిస్తానని హామీ ఇచ్చానని, ఇప్పటికే మొదటి సంవత్సరం ఫీజు చెల్లించగా, తాజాగా రెండో సంవత్సరం ఫీజును కూడా తన సొంత ఖర్చుతో చెల్లిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించి ఫీజు చెల్లించలేని నిరుపేద దళిత విద్యార్థులు ఎవరైనా తన దృష్టికి వస్తే, వారిని డాక్టర్లుగా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు.మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న చీజుఔ సొసైటీకి తన వంతు సహాయంగా రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ప్రకటించారు.కేసీఆర్ హయాంలో దళిత విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను పెంచడంతో పాటు, సిద్దిపేటలో ఎస్సీ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేశామని, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్, దళిత బంధు వంటి కార్యక్రమాలను అమలు చేశామని హరీశ్‌రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సక్రమంగా విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో రూ.19 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూశామని తెలిపారు. ప్రస్తుతం డిగ్రీలు, ఇంజనీరింగ్ పూర్తి చేసినా ఫీజు బకాయిల కారణంగా కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లకు బడ్జెట్‌లో వేల కోట్లు కేటాయిస్తున్నట్లు చూపుతున్నప్పటికీ, నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్‌కు రూ.5,403 కోట్లు కేటాయించి కేవలం రూ.74 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, అవి కూడా జీతాలు, విద్యుత్ బిల్లులకే సరిపోయాయని విమర్శించారు.విద్యార్థుల హక్కులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, సంక్షేమ నిధుల కోసం అసెంబ్లీలో పోరాడుతామని హరీశ్‌రావు తెలిపారు. విద్యార్థులు నాలుగైదేళ్లు క్రమశిక్షణతో కష్టపడి చదివితే భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని అన్నారు. గొప్ప అధికారులుగా ఎదిగి తల్లిదండ్రులతో పాటు సిద్దిపేటకు గర్వకారణంగా నిలవాలని విద్యార్థులను ఆకాంక్షించారు.

## మంచిర్యాలలో కన్నుల పండుగలా బోనాల జాతర వేడుకలు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్‌లో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ శ్రీ ఆదిపరాశక్తి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాల్లో భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారి ఆశీస్సులు మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడు ఉండాలని,ప్రతి కుటుంబం సుఖశాంతులతో,సిరిసంపదలతో విరాజిల్లాలని కోరుకున్నారు.భక్తి,సంప్రదాయం,సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల జాతర ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఆదిపరాశక్తి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అదేవిదంగా అదేవిధంగా కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ లో అగడు పోచమ్మ బోనాల జాతరలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్,మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి,పీసీసీ సభ్యులు,నస్పూర్ పట్టణ ఇంఛార్జి నూకల రమేష్,పలువురు కార్పొరేటర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో సీఆర్పీఎఫ్

## హెడ్ కానిస్టేబుల్ సత్తయ్యకు రసమయి బాలకిషన్ నివాళి



బెజ్జంకి, ఆగస్టు 9(లోకల్ గైడ్): బెజ్జంకి మండలం బేగంపేట గ్రామానికి చెందిన సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ బొల్లం సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ రసమయి బాలకిషన్ ఆదివారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశ భద్రత కోసం నిబద్ధతతో విధులు నిర్వహించిన సత్తయ్య సేవలు చిరస్మరణీయమని, ఆయన మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటని రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. సత్తయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ బెజ్జంకి మండల అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, శ్రీనివాస్ గుప్తా, లక్ష్మారెడ్డి, ఎలా శేఖర్ బాబు, పవన్, పోచయ్య, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆషాడ మాసం బోనాలు..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రడగంబాల బస్తీలో స్థానిక వార్డు కౌన్సిలర్ దామెర విజయ ఆధ్వర్యంలో ఆదివారం ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ ఉత్సవాలకు బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలతో కలిసి స్వయంగా బోనం ఎత్తుకొని ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ ప్రజలు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో ఉండాలని,నియోజకవర్గంలోని రైతుల కోసం సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని,యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే గడ్డం వినోద్ ల నాయకత్వంలో ప్రభుత్వం ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని,నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్,పలువురు కాంగ్రెస్ నాయకులు,బస్తీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ హబ్‌గా వరంగల్ నగరం..

## రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...

వైద్య రంగ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తా: ఎమ్మెల్యే నాయిని, కె ఆర్ నాగరాజు



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు09(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ హెల్త్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే విద్య, వైద్యం, వాణిజ్యం, పారిశ్రామిక రంగాల్లో వరంగల్‌కు ఉన్న ప్రాధాన్యతను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.హనుమకొండలోని అరపెల్లి వజ్ర గార్డెన్స్‌లో నిర్వహించిన ఎనూచీూజూచీ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వైద్యులు, వైద్య నిపుణులు, ఆరోగ్య రంగ ప్రతినిధులు వరంగల్ వేదికగా సమావేశం కావడం పట్ల ఎమ్మెల్యే నాయిని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశానికి వరంగల్ నగరం వేదిక కావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఇలాంటి సమావేశాలు వరంగల్‌లో నిర్వహించడం ద్వారా నగరానికి ఉన్న వైద్య రంగ సామర్థ్యం మరింతగా వెలుగులోకి వస్తుందని తెలిపారు.వరంగల్ నగరం ఇప్పటికే ఉత్తర తెలంగాణకు ప్రధాన వైద్య కేంద్రంగా ఉందని, ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు వైద్యం కోసం వరంగల్‌కు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య రంగాల్లో మరిన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి వస్తే వరంగల్‌ను మరింత పెద్ద వైద్య కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు.రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి వరంగల్ వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. వరంగల్ నగరంలో వైద్య మౌలిక వసతుల విస్తరణ, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, నిపుణులైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.వరంగల్‌ను హెల్త్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి స్థానిక ఎమ్మెల్యేగా తన వంతు పూర్తి సహకారం అందిస్తానని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వైద్య రంగానికి సంబంధించిన అవసరాలు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.వైద్య రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత, కొత్త చికిత్సా విధానాలు, పరిశోధనలు, వైద్య సేవల విస్తరణపై వైద్యులు పరస్పరం చర్చించుకోవడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వరంగల్ నగరాన్ని కేవలం విద్యా, చారిత్రక నగరంగానే కాకుండా ఆధునిక వైద్య సేవలకు ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఇందుకోసం ప్రజాప్రతినిధులు, వైద్యులు, అధికారులు, ప్రైవేట్ వైద్య సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర స్థాయి వైద్యుల సమావేశాన్ని వరంగల్‌లో విజయవంతంగా నిర్వహించడం ద్వారా నగరానికి వైద్య రంగంలో ఉన్న అవకాశాలు మరోసారి స్పష్టమయ్యాయని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి వైద్య సదస్సులు వరంగల్‌లో నిర్వహించేలా అవసరమైన సహకారం అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్య రంగానికి చెందిన పలువురు ప్రముఖులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట దర్గా ఉర్సు షరీఫ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి..

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు: ఎమ్మెల్యే నాయిని

మత సామరస్యానికి ప్రతీకగా ఉర్సు ఉత్సవాలు: దర్గా పీఠాధిపతి కుసూర్ పాషా

నేడు సాయంత్రం ఉర్సు వేడుకలలో పాల్గొననున్న ఇంచార్జ్ మంత్రి,జిల్లా ప్రతినిధులు...




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు09(లోకల్ గైడ్ న్యూస్):కాజీపేట,హజ్రత్ సయిద్ షా అఫ్జల్ బియాబాని దర్గా కాజీపేటలో నిర్వహించనున్న ఉర్సు షరీఫ్ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఉర్సు షరీఫ్ ఏర్పాట్లపై దర్గా ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, దర్గా పీఠాధిపతి, రాష్ట్ర చైర్మన్ కుసూర్ పాషా మాట్లాడారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉర్సు షరీఫ్‌కు వచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. తాగునీటి సరఫరా, విద్యుత్, ట్రాఫిక్, పారిశుధ్యం, వైద్య, పోలీసు తదితర శాఖలతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించి అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.ఉత్సవాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించేందుకు ఆర్డీఓ, జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారులతో పాటు ఇతర ఉన్నతాధికారులను ప్రత్యేకంగా నియమించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, విద్యుత్ సరఫరా తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.కాజీపేట దర్గా అన్ని కులాలు, మతాల ప్రజలను ఏకం చేసే మత సామరస్యానికి ప్రతీక అని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా ప్రత్యేకతే అన్ని మతాల ప్రజలు సోదరభావంతో, ఐకమత్యంగా పండుగలు, ఉత్సవాలను నిర్వహించుకోవడమేనని చెప్పారు. ఉర్సు షరీఫ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భక్తి, శాంతి, సోదరభావంతో ఉత్సవాలను నిర్వహించాలని కోరారు.లిదర్గా పీఠాధిపతి, రాష్ట్ర చైర్మన్ కుసూర్ పాషా మాట్లాడుతూ...ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ఏడాది దర్గాలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. దర్గాలో గతంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించేందుకు సుమారు రూ.40 లక్షలతో నీటి సరఫరా పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. రహదారి అభివృద్ధి పనులు కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు.పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, వైద్య, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉర్సు షరీఫ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కుసూర్ పాషా తెలిపారు. దర్గా తరపున ఆరు రోజుల పాటు సుమారు 30 వేల మంది భక్తులకు భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. నాలుగు వైపులా లంగర్ ఏర్పాటు చేసి జాయరీన్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.కాజీపేట దర్గా హిందూ, ముస్లిం మతాల మధ్య ప్రేమ, సోదరభావానికి కేంద్రంగా నిలుస్తోందని అన్నారు. ఈ సందర్భంగా 'అహ్లెబైత్ సందేశం- మానవత్వం కోసం' అనే అంశంపై ప్రత్యేక సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని లక్నోతో పాటు ఇతర ప్రాంతాల నుంచి సూఫీ ప్రముఖులు హాజరుకానున్నారని, హిందూ ఆలయాల పూజారులు, బ్రాహ్మణులు, ఉలమాలు, మషాయిఖ్‌లు పాల్గొని మత సామరస్యం, మానవత్వం, ప్రేమ, శాంతి సందేశాన్ని అందించనున్నారని చెప్పారు.భారతదేశ అభివృద్ధికి అన్ని మతాల ప్రజలు ఐకమత్యంగా, ప్రేమతో కలిసి ఉండాల్సిన అవసరం ఉందని కుసూర్ పాషా పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక క్షేత్రాల నుంచి ప్రేమ, శాంతి, సోదరభావం సందేశం వెలువడాలని ఆకాంక్షించారు.ఉర్సు షరీఫ్ నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, దర్గా పీఠాధిపతి కుసూర్ పాషా కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినందున ప్రజలు ప్రశాంతంగా ఉత్సవాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఉర్సు ఉత్సవాల నేపథ్యంలో నేటి సాయంత్రం దర్గా లో ప్రత్యేక పూజలు చేయనున్న జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్,జిల్లా మంత్రులు,ఎమ్మెల్యే లు,మీజ లు ,చైర్మన్ లు వస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ అబూబకర్,దివిజన్ అధ్యక్షులు సింగరపు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం గిరిజన భవన్ నందు ప్రపంచ ఆదివాసి దినోత్సవం అధికారికంగా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఫిరంగి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాలోత్ రామదాసు నాయక్



ఖమ్మం ఆగస్టు9: లోకల్ గైడ్:, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సకాలంలో చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, గిరిజన జాతులకు సమన్వయం చేయాలని, ప్రభుత్వం ఆదివాసులకు ఉపాధి కల్పించేందుకు అనేక రకాల పథకాలు ఉద్యోగాలు ఇస్తుందని, గిరిజన బిడ్డలు చదువులో రాణించాలని, గిరిజన పండుగలు, గిరిజనుల అభివృద్ధి కోసం నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని వారు ప్రసంగిస్తూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధులు శ్రీ బానోత్ వీరు నాయక్ టి ఎస్ టి బిరాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ...ఏజెన్సీ ప్రాంత హక్కులు, గిరిజనుల అభివృద్ధికి అధికారులు ముందస్తు ప్రణాళికతో ఉండాలని, అన్ని గిరిజన తెగలకు సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు భూక్య వీరభద్రం,శ్రీ రామ్మూర్తి నాయక్ జిల్లా అధ్యక్షులు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు రామ్మూర్తి నాయక్, కిషన్ నాయక్, వీరన్న, బస్కినాయక్ భీముడు నాయక్ నాయకులు,ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంగ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్, బంజారా నాయకులు రాంబాబు గారు, తారా దేవి గారు మహిళా అధ్యక్షురాలు, సేవాలాల్ సేన విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు సాయి కుమార్ ,మంగీలాల్ జాదవ్ ఉపాధ్యాయ నాయకులు రాందాస్, సీతారాం, రమేష్, బాలాజీ, రాంజీ, మత్రు నాయక్, శ్రీనివాస్, హరి తదితరులు పాల్గొన్నారు.

## మక్తగూడలో జిగేల్ జిగేల్ సొంత నిధులతో ఐమాక్స్ లైట్స్ ప్రారంభించిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

మండలంలోని పలు గ్రామాలకు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తా



కొత్తూర్ ఆగస్టు 09 (లోకల్ గ్రైడ్) కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మక్తగూడ గ్రామంలో ప్రజలకు రాత్రి సమయాల్లో సురక్షితంగా రాకపోకలు సాగించాలని ఉద్దేశంతోనే ఈ ఐమాక్స్ లైటింగ్ ను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో నూతన ఐమాక్స్లైట్లతో జిగేల్ జిగేల్ మనిపించింది. అలాగే కొత్తూరు మండలంలోని పలు గ్రామాలకు సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బోకుల శ్రీరాములు,చిట్టెడి నరసింహారెడ్డి,మీనాక్షి దశరత్ నాయక్,మాజీ సర్పంచులు కట్న రాజు,రవి నాయక్, ఉప సర్పంచ్ రాములు గౌడ్,శంకర్ నాయక్,వార్డ్ సభ్యులు బోకుల రాజు,కాట్నా శివ,దయ్యాల శ్రీను,కాట్నా శ్రీను,చందర్ నాయక్,రాందాస్ నాయక్,శ్రీశైలం,శేఖర్, దయ్యాల పాండు,గోపాల్ నాయక్,సతీష్,శ్రీను, రాజు దయ్యాల మల్లేష్,సుధాకర్, శేఖర్ గౌడ్,రమేష్,వడ్డె రాజు, మల్లేష్,శ్రీను,మోహన్ నాయక్, జయేందర్ రెడ్డి,పాపిరెడ్డి, మురళీధర్ రెడ్డి,దయానంద రెడ్డి,చిత్ర రాజు,ఆంగోత్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## న్యూ మాక్స్ కుంఫూ లో కొందుర్గ్ విద్యార్థుల అసమాన ప్రతిబా

మొదటి జె ఎస్ కె నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ - 2026 లో ఐదు గోల్డ్ మెడల్ లు..."




లోకల్ గైడ్ న్యూస్ 09 కొందుర్గ్..కొందుర్గ్ మండలానికి చెందిన న్యూ మాక్స్ కుంఫూ విద్యార్థులు నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో 2026 లో అసమాన ప్రతిభ ను కనబరిచారు ఈ పోటీలలో ఇరవైకి పైగా విద్యార్థులు పాల్గొనగా వారిలోకె కార్తీక్, ,మడియా ,బేగం ,చరణ్ తనిషతేజ్ ,జాన్నిఫా ,తన్విక,గోల్డ్ మెడల్ సాధించగా ఐశ జశ్వాన్ తనీష్ తేజ్ లు మాత్రం సిల్వర్ మెడల్ సాధించింది..ఐదుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్ ఇద్దరు విద్యార్థులు సిల్వర్ మెడల్స్ సాధించి మిగతా విద్యార్థులు ప్రశంసా పత్రాలను అందుకున్నారుహైదరాబాద్‌లోని చంపాపేట్, మందా మల్లారెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించిన మొదటి జె ఎస్ కె నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ – 2026" పోటీలలో కొందుర్గు "న్యూ మంక్స్ కుంగ్ పూ" విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో పోటీపడిన విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభతో మెడల్స్, ట్రోఫీలు మరియు ప్రశంసా పత్రాలు సాధించి కొందుర్గు మండలానికి వన్నె తెస్తూ కీర్తిని పెంచారు ఈ కార్యక్రమంలో కొందుర్గు న్యూ మాక్స్ కుంఫూ ఇన్స్ట్రక్టర్ సీనియర్ మాస్టర్ జిల్లెల్ల రమేష్, ప్రభు, మాస్టర్ నందు, కార్తీక్ మరియు కర్ణాకర్ పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించి,వారి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతూ విద్యార్థులకు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.....

## జీవితంలో ఎదిగేందుకు వేసే ప్రతీ అడుగులో అండగా ఉంటాం ఇబ్రహీంపట్నం యువతను ఉన్నతస్థాయిలో నిలబెట్టే సంకల్పం..

ఇబ్రహీంపట్నం ఆగష్టు 9( లోకల్ గైడ్ )నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలబెట్టడమే కాకుండా... ఇక్కడి యువతను ఉన్నత స్థాయికి చేర్చటం కూడా తన సంకల్పమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. జీవితంలో ఎదుగుదలకు వేసే ప్రతీ అడుగులో తమ సహకారం ఉంటుందని యువతకు ఆయన హామీ ఇచ్చారు. మల్ రెడ్డి యవశక్తి, ఎంఆర్ఆర్ ఫౌండేషన్ నేతృత్వంలో మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి సారథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన పోలీస్ ఉద్యోగాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ దృష్ట్యా ఆదివారం దరఖాస్తుల స్వీకరణ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భవిష్యత్ మొత్తం యువత చేతుల్లోనే ఉందని... వారు సరైన మార్గంలో వెళ్తేనే దేశం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. ఇందులో భాగంగానే ఇక్కడి యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనపై దృష్టి సారించినట్లు తెలిపారు. అభిషేక్ నేతృత్వంలో చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ ఉద్యోగ అభ్యర్థులంతా వినియోగించుకోవాలని సూచించారు. మన జిల్లాకు పోస్టులు లేవని ఆందోళన చెందుతున్నారని, కొన్ని కారణాలతోనే ఇక్కడ ప్రక్రియ ఆగినట్లు సమాచారం ఉందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, వీలైనంత త్వరగా నోటిఫికేషన్ వచ్చేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అప్పటి వరకు సమయం వృథా చేసుకోకుండా చదువులపై దృష్టి సారించాలని సూచించారు. రేపటి జీవితానికిబలమైన పునాది వేసేలా మా ప్రయత్నం అభిషేక్...జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు యువత చేస్తున్న ప్రయత్నాలకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని మల్ రెడ్డి యువశక్తి సారథి మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తెలిపారు. సివిల్స్ స్థాయిలో రాష్ట్ర పోలీస్ ఉద్యోగాలకు పోటీ, సిలబస్ ఉన్న తరుణంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా ప్రిపరేషన్ పైనే దృష్టి సారించాలని చెప్పారు. ఇందుకు నిపుణుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తాము చేయనున్నట్లు చెప్పారు.
ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజు, సీఐ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్ రెడ్డి, నాయకులు మహిపాల్, పాండురంగారెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ భాస్కరాచారి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు, ఫిజిక్స్ ఫ్యాకల్టీ రమేశ్ తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ?

## మాంట్ పోర్ట్ హైస్కూల్ 1998 - 1999 సంవత్సరం 10 తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఖమ్మం : లోకల్ గైడ్:గత 27 సంవత్సరాల క్రితం ఖమ్మం నగర గుట్టల బజారు ప్రాంతంలో మాంట్ పోర్ట్ హైస్కూల్ లో 1998 - 1999వ సంవత్సరం 10 తరగతి చదువుకున్న విద్యార్థులు అపురూప కలయికగాను స్కూల్ నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ వేడుకగా ఘనంగా నిర్వహించినారు . అలనాటి ప్రధాన ఉపాధ్యాయులు బ్రదర్ జార్జి రెడ్డి ముఖ్య అతిథుల విచ్చేసి అలనాటి విద్యార్థులు నేడు వారి ఉన్నత స్థానంలో స్థిరపడటం చాలా సంతోషకరంగా ఉంది అని ఆనందాన్ని వ్యక్తం చేశారు . మా విద్యా బోధనలో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలలో చేరడం ఆ తర్వాత ఆ విద్యార్థులు మాకు కలవడం చాలా ఆనందకరంగా ఉందన్నారు . మాకు మేము చేసిన బోధకు నిజమైన సంతోషకరం అనిపిస్తుంది అని తెలియపరచినారు . ఈ కార్యక్రమానికి అలనాటి ఉపాధ్యాయులు కలిలుద్దీన్ సార్ , రమణ టీచర్ , రాజేంద్రప్రసాద్ సార్ , మల్లయ్య సార్ , నరసింహారావు సార్ పాల్గొని మాట్లాడుతూ ఆ రోజుల్లో చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండడం ద్వారా ఈనాడు మీలో చాలామంది ఉన్నతమైన స్థాయిలో ఎదిగి మరల మీరు చదివిన స్కూల్ ని మర్చిపోకుండా ఈ ప్రాంతం కొచ్చి ఉపాధ్యాయుని గుర్తుంచుకొని సన్మానం చేయడం ఎంతో గౌరవప్రదంగా ఉన్నది అని అన్నారు . పూర్వ విద్యార్థులు వినయ్ కుమార్ , కిరణ్ , వినీత్ , చంద్రశేఖర్ , మనోహర్ , మాతంగి అనిల్ కుమార్ , నాగరాజు , పాపారావు, గణేష్ , జ.వెంకటేశ్వర్లు , రవి , విజయ్ రాజు , నాగేశ్వరరావు , శేఖర్ , గురవయ్య , రామారావు , నరసింహారావు , భాను ప్రసాద్ , రాజేష్ , ఖాదర్ బాబు , కుక్కల క్రాంతి , బసవయ్య , విక్రమ్ , సుధాకర్ మరియు సుమారుగా 50 , 60 మంది విద్యార్థులు పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు .

## అమ్మ దయ ప్రజలందరిపై ఉండాలి మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు మక్తగూడలో ఘనంగా పోచమ్మ మైసమ్మ బోనాలు



కొత్తూరు ఆగస్టు 09 (లోకల్ గ్రైడ్)అమ్మవారి ఆశీస్సులు,దయ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆకాంక్షించారు. ఆదివారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పోచమ్మ,మైసమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక మొక్కుబడులు చెల్లించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ కాట్నా రాజు,గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్, వార్డు సభ్యులు బోకుల రాజు, దయ్యాల శ్రీను,కాట్న యశోద, కాసారం శ్రీను,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వారియర్స్ డిఫెన్స్ అకాడ మీ లైన్ క్లబ్ ఆధ్వ ర్యంలో ఉచిత శిక్షణ



నారాయణపేట ఆగస్టు 9:పోలీస్ కానిస్టేబుల్ ఎంపిక కు సంబంధించి నారాయణపేట పట్టణంలో
నారాయణపేట వారియర్స్ డిఫెన్స్ అకాడమీ --నారాయణపేట లైన్ క్లబ్ 320 ఏ ఆధ్వర్యంలో, ూఉశీఅం కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ క్లాసులు స్థానిక ఆసారం భట్టాడ్ లయన్స్ భవన్‌లో విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం విద్యార్థిని, విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో భాగంగా క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వ హిస్తూ, వారి ప్రతిభను, పరీక్షా సన్నద్ధతను అంచ నా వేస్తున్నారు. వారియర్స్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ లయన్ రవికుమార్ గౌడ్ పర్యవేక్షణలో కోచింగ్ క్లాసు లు దిగ్విజయంగా కొనసా గుతున్నాయి. ఈ కార్యక్ర మంలో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఆంజనేయులు (ఆర్మీ), లయన్ శాంత, లయన్ ఎస్. చక్రవర్తి , లెక్చరర్లు వెంకన్న, శ్రీనివాసులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థులు క్రమశి క్షణతో, పట్టుదలతో శిక్షణ పొందుతూ పోలీస్ కాని స్టేబుల్ ఉద్యోగాన్ని సాధిం చాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## ఎన్యూమరేషన్ పత్రాలు ఇచ్చి ఓటు సుస్థిరం చేసుకోవాలి కౌన్సిలర్ కాకర్ల నారా యణమ్మ



నారాయణపేట ఆగస్టు 9: ఎన్యూమరేషన్ పత్రాలు ఇచ్చి తమ ఓటును సురక్షితం చేసుకోవాలని నారాయణపేట మున్సిపా లిటీ 3వ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని ఎలక్షన్ కమిషన్ జారీచేసిన సర్ పత్రాలను పూర్తిచేసి వెంటనే అందజేయాలని ప్రభుత్వం సర్ పత్రాలను పంపిణీ చేసిందన్నారు. స్థానిక మూడవ వార్డు లో సర్ పత్రాలను పూర్తిస్థాయి లో అధికారులు అందజేసి ఓటర్లకు సహకరించాలని ఆ వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ కోరారు. ఆగస్టు 10 తో సర్ పత్రాల గడువు ముగియనున్నదనీ నేటికి కొంతమందికి ఈ పత్రాలను అధికారులు బిఎ ల్వోలు అందజేయాలని ఆమె కోరారు. వెంటనే పత్రాలను అందజేసి ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగే విధంగా చర్యలు తీసుకో వాలని ఆమె కోరారు. పత్రా లు పూరించడంలో కొంత ఆలస్యం జరిగిందని వెంట నే పత్రాలు అందజేసి పూర్తి స్థాయిలో అధికారులు ఓటర్లకు సహకరించి పత్రా లు పూర్తి చేసేందుకు గడు వు పొడిగించాలని ఆమె అధికారులను కోరారు.

## వన్ టౌన్ ఎస్సైగా రామకృష్ణారావు.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ఐగా డి రామకృష్ణారావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల నెన్నెల పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయిన ఆయన వన్ టౌన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టి వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు ను పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ప్రజలకు అందుబాటులో ఉండాలని,ఫిర్యాదులను స్వీకరించి తక్షణమే పరిష్కరించాలని,నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పలు సూచనలు చేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిజాయితీగా,క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని,ప్రజలకు నిష్పక్షపాతంగా పోలీసు సేవ చేస్తానని,శాంతిభద్రతలను కాపాడతానని తెలిపారు.

## ఉధ్యమాన్ని ముందుండి నడిపించిన ఘనత పెద్దిది

ఉధ్యమంలో వెన్నుదన్నుగా నిలిచే వారు

కుటుంబ సభ్యులను పరమర్శించిన మాజీ సిఎం

పెద్ది కుటుంబానికి 2 కోట్ల 25 లక్షల ఆర్థిక సహాకారం



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు09(లోకల్ గైడ్ న్యూస్):ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉధ్యమాన్ని ముందిండి నడిపించిన ఘనత నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్రెడ్డికే దక్కుతుందని మాజీ సిఎం కెసిఆర్ అన్నారు. ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలోని దివంగత మాజీ ఎంఎల్ఏ ఉధ్యమకారుడు పెద్ది సుదర్శన్రెడ్డి స్వగృహంలో దశదిన కార్యక్రమంలో పాల్గోని కుటుంబ సభ్యులు భార్య స్వప్న, తల్లి అమృతమ్మను పరమర్శించి పెద్ది చిత్ర పటానికి నివాళులు అర్పించారు. నల్లబెల్లి మండల కేంద్రంలో పెద్ది సుదర్శన్రెడ్డి అభిమానులు భారీ సంఖ్యాలో హాజరు కావడంతో మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్రెడ్డి అమరై నినాదలతో నల్లబెల్లి గ్రామం మారుమ్రోగింది. ఎర్రవల్లి నుండి భారీ కాన్వాయ్ నల్లబెల్లి గ్రామానికి మాజీ సిఎం కెసిఆర్ బయలుదేరి సాయంత్రం 3 గంటల 50 నిమిషాలకు పెద్ది ఇంటికి చేరుకున్నారు. మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరమర్శించేందుకు మాజీ సిఎం కెసిఆర్ రావడంతో నర్సంపేట నియోజక వర్గ ప్రజలు పెద్ద సంఖ్యాలో హాజరైనారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరమర్శించేందుకు వచ్చిన మాజీ సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల అత్యుత్సవంతో పోలీసుల వైఫల్యంతో 30 నిమిషాల పాటు కెసిఆర్ కారులోనే ఉండి పోయారు సిఎం కెసిఆర్ అభిమానులు అధికంగా రావడంతో పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు బిఆర్ఎస్ పార్టీ వర్గాలు అరోపిస్తున్నారు. ఇంటికి పెద్ద దిక్కైన మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డిని కోల్పోవడం బాదకరమని కుటుంబాన్ని కెసిఆర్ ఓదార్చి ధైర్యం చెప్పారు. నర్సంపేట నియోజక వర్గ ప్రజలు, పెద్ది సుదర్శన్ రెడ్డి అభిమానులు అధైర్య పడవద్దని తెలిపారు. కష్టాకాలంతో బిఆర్ఎస్ పార్టీని అదుకున్న పెద్ది సుదర్శన్ రెడ్డి ఆయన కుటుంబాన్ని, నియోజక వర్గ ప్రజలకు అదుకుంటానని తెలిపారు. సహచార ఉద్యమ కారున్ని కోల్పోవడం, ఎప్పుడు కెసిఆర్ వెంట ఉండేవారని తెలంగాణ ఉద్యమంటే ప్రాణంగా ప్రేమించే వారని ఆంధ్ర పార్టీలకు బెదరకుండా ఉధ్యమం కోనసాగించారని కెసిఆర్ వెల్లడించారు. కెసిఆర్ కు నమ్మిన బంటుగా నమ్మిన సిద్ధాంతం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డి పని చేసే వారని, పెద్ది భౌతికంగా మన మాధ్య లేకపోయిన ఆయన ఆశయాలకు కార్యకర్తలు పాటు పడాలని సూచించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణ ఉధ్యమంలో తనకు తానుగా ఉధ్యమాన్ని మలుచుకున్నారని ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉధ్యమం ఉన్నది అంటే అది పెద్దితోనే మొదలయ్యేదని గుర్తు చేశారు. తెలంగాణ ఉధ్యమకారుడు నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ అదుకోవాలని ఇద్దరు పిల్లలున్నారు. కుమారుడు నిదర్శన్ రెడ్డి, కుతూరు ధర్మిష్టరెడ్డిలకు చేరో కోటి చొప్పున తల్లికి 26 లక్షల ఆర్థిక సహాకారం అందించాలని నిర్ణయించి చెక్కును అందించారు. నల్లబెల్లి గ్రామంలో కెసిఆర్ రాకతో వెయ్యి నుండి 1500 కార్లతో కిక్కిర్సి పోయింది. మాజీ సిఎం కెసిఆర్ వెంట జనగామ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి,రాజ్యసభసభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర, మాజీ మాత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్రావు,సత్యవతిరాథోడ్, బండా ప్రకాష్, మాజీ స్పీకర్, శాసనమండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసుధనచారి, టి. జీవన్రెడ్డి, పాడి కౌశిక్ది, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్కుమార్, మాజీ గిడ్డంగుల చైర్మన్ దివంగత సాయిచంద్ భార్య రజిని, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏలు అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, గంగుల కమాలకర్,తో పాటు నర్సంపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, నల్లబెల్లి మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## కొమరం భీమ్ ఆశయ సాధనతోనే ఆదివాసీల ఆత్మగౌరవం సాధ్యం



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడిన అమరవీరుడు కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో గిరిజన సమాజం ముందుకు సాగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమరం భీమ్ విగ్రహాన్ని ఆమె శనివారం ఘనంగా ఆవిష్కరించారు. అభిమాన నీరాజనాలు సంప్రదాయ స్వాగతంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్కకు ఆదివాసీ ప్రజలు తమ సంప్రదాయ కొమ్ము డాన్సలు, నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌లతో కలిసి మంత్రి భారీ ర్యాలీగా ప్రధాన కూడలికి చేరుకుని, విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోరాటాల చరిత్ర ఆదివాసీలదిఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, కాకతీయుల కాలంలో సమ్మక్క-సారలమ్మల పోరాటం నుంచి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అల్లూరి సీతారామరాజు, నిజాం మూకలపై కొమరం భీమ్ చేసిన సమరాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. జల్, జంగల్, జమీన్ నినాదంతో సాగిన భీమ్ పోరాటమే నేటి తెలంగాణ సాధన ఉద్యమానికి (నీళ్లు, నిధులు, నియామకాలు) దిశానిర్దేశం చేసిందన్నారు. ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన హక్కులు, అడవి-భూమి హక్కులు, విద్య, ఉపాధి, గృహ వసతి కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలిదూర ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఆదివాసీలను అధికారులు గౌరవించాలని, వారి అర్జీలను ఓపికగా విని తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇప్పటికే వివిధ శాఖల ద్వారా రూ. 1,200 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో స్కిల్ డెవలప్‌మెంట్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. యువత చదువుతో పాటు నైపుణ్యాలను పెంచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, సొంత భాష, సంస్కృతిని విస్మరించవద్దని సూచించారు. గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్యే జారే ఆదినారాయణఅశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో ఐక్యత, విద్యాభివృద్ధి పెంచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అశ్వారావుపేటలోని కొమరం భీమ్ అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు, గిరిజన చరిత్ర, సంస్కృతి భావితరాలకు తెలిసేలా మ్యూజియం, గిరిజన విద్యా వికాస భవనాన్ని మంజూరు చేయాలని మంత్రి సీతక్కను కోరారు. సంక్షేమానికి జిల్లా యంత్రాంగం కృషి: కలెక్టర్ అంకిత్గిరిజనులకు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అంకిత్, కొమరం భీమ్, రాంజీ గోండు వంటి పోరాట యోధుల స్ఫూర్తితో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందిస్తామన్నారు. విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ( డీఆర్డీఓ) విద్యా చందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, ఆదివాసీ జేఏసీ నాయకులు, వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

## భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ బోనాలు..

## దుబ్బతండా, మేకలతండాలో ఘనంగా అమ్మవారి వేడుకలు

సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.. తరలివచ్చిన మహిళలు



ఖమ్మం జిల్లా,కారేపల్లి(సింగరేణి ) :లోకల్ గైడ్, ఆగష్టు 9 : మండలంలోని దుబ్బతండా గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బతండా, మేకలతండా గ్రామాల్లో ముత్యాలమ్మ బోనాల వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. బోనాల సందర్భంగా గ్రామస్తులు ఆలయ పరిసరాలను శుభ్రం చేసి ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో సంప్రదాయాలను కొనసాగిస్తూ ముత్యాలమ్మ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. గ్రామ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## నవేగాంలో ఘనంగా బోనాల పండుగ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లారెబ్బెన మండలంలోని నవేగాం గ్రామంలో భక్తులు ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక పెద్దలువెంకట్రావ్ గ్రామంలో బోనాలు పండుగ జరపడానికి ఎంతో కృషి చేశారు. సర్పంచ్ చల్లూరి ఆత్మరాం,ఉప సర్పంచ్ వంశీ,బోర్కుటె శ్యాంరావ్ లు గ్రామ పెద్దల సహకారంతో గ్రామ ప్రజలకు బోనాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటినుండి మహిళలు,యువతులు బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు కోరుకున్నారు. భక్తి,ఆనందోత్సాహాల మధ్య బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు,యువతి యువకులు,చిన్నారులు పాల్గొన్నారు.

## సుఖ్‌దేవ్‌నగర్‌లో ఘనంగా బోనాల సంబరాలు

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు.. ఆకట్టుకున్న ఆధ్యాత్మిక వేడుకలు



హైదరాబాద్, ఆగస్టు 09 (నిఘానేత్రం ప్రతినిధి)సుఖ్‌దేవ్‌నగర్ రోడ్ నంబర్ 4లో ఆషాఢ మాస బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పంచ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల ఉత్సవాలకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని అమ్మవారి ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించడంతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆషాఢ మాసంలో తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలిచే సంప్రదాయంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతోప్రజలందరూసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భక్తులు ప్రార్థించారు. బోనాల సందర్భంగా సుఖ్‌దేవ్‌నగర్ రోడ్ నంబర్ 4 పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో, బోనాలను అందంగా అలంకరించి తీసుకురావడంతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. భక్తుల నామస్మరణలు, మంగళహారతులు, పూజా కార్యక్రమాలతో పరిసరాలు మార్మోగాయి. అమ్మవారి సేవలో పాల్గొన్న భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించారు. పంచ కమిటీ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా సాగాయి. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. స్థానిక ప్రజల సహకారంతో పండుగనుసంప్రదాయబద్ధంగా,ప్రశాంతవాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీలం నర్సింగరావు. , ఎం. రాజలింగం, ఎం. రాజారామ్, సిహెచ్. మోహన్, ఈ. కిరణ్ కుమార్, జి. మురళి, విజయ్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలుతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న బోనాల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ యువత కూడా ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతను చాటేలా బోనాల పండుగను ప్రతి సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలతో సుఖ్‌దేవ్‌నగర్‌తో పాటు బంజారాహిల్స్ ప్రాంత ప్రజలందరూ సుఖశాంతులతో, సంతోషంగా జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు. పంచ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల వేడుకలు భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవానికి అద్దం పట్టేలా నిలిచాయి.

## రోడ్డు శాంక్షన్.. పనులు ఎప్పుడూ?

## రంగురాళ్లబోడు--సాయనపేట రహదారిపై వర్షాకాల నరకయాతన

కాంట్రాక్టర్ ముందుకు రాక ఏళ్లుగా పెండింగ్.. స్పందించాలని ప్రజల డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 9 : రంగురాళ్లబోడు--సాయనపేట గ్రామాల మధ్య రహదారి సమస్య ఏళ్లుగా కొనసాగుతున్నా శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిస్తే రహదారి మొత్తం బురదమయంగా మారి గుంతల్లో నీరు నిలవడంతో వాహనదారులు, రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రకటించినా, కాంట్రాక్టర్ ముందుకు రాక పనులు ప్రారంభం కాలేదని స్థానికులు చెబుతున్నారు. "రోడ్డు శాంక్షన్ అయిందని చెబుతున్నారు.. మరి పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చే నాయకులు, అధికారులు సమస్య పరిష్కారంలో చొరవ చూపడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ తీసుకుని కాంట్రాక్టర్ సమస్యను వెంటనే పరిష్కరించి రహదారి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు

# ఇందిరమ్మ స్ఫూర్తితో మహిళలు ఎదగాలి : సీతక్క

మహిళా సంఘాల ద్వారా

ఉపాధి అవకాశాలు పెంచుతున్నాం : ఎమ్మెల్యే జారే

మహిళా సంఘాలకు స్థిరమైన

ఆదాయ వనరులు : కలెక్టర్ అంకిత్









అశ్వారావుపేట : లోకల్ గైడ్ :ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దానసరి అనసూయ (సీతక్క), అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అశ్వారావుపేటలోని గిరిజన విద్యా వికాస కేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్ డీ ఎఫ్ 2025-26 నిధులతో రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాంపౌండ్ వాల్ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. దమ్మపేట మండలం మారెప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీపురుగూడెంలో రూ.10 లక్షలతో నిర్మించిన స్వయం శక్తి గ్రామ మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాయం రమాదేవి తదితరుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి తెలిపారు. నాచారం గ్రామపంచాయతీ పరిధిలో రూ.1 కోటి అంచనా వ్యయంతో నాచారం సీసీ రోడ్డు నుంచి పల్లె ప్రకృతివనం, సీతారాంపురం వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. నాగుపల్లి గ్రామంలో కేరళ తరహాలో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి పరిశీలించారు. చిన్నారులకు కల్పించిన వసతులు, భవన నిర్మాణం, పరిసరాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలను చిన్నారులకు ఆకర్షణీయంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడంతో పాటు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. కొత్తూరు గ్రామంలో రూ.12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామంలోని గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు జీవితంలో ఎదురయ్యే ఎలాంటి కష్టాలనైనా ధైర్యంగా ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. ఇందిరాగాంధీ జీవితాన్ని మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎదిగిన ఇందిరాగాంధీని దేశం 'ఐరన్ లేడీ'గా గుర్తించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ప్రతి మహిళ ఉక్కు మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. రుణాలను వృథా చేయకుండా ఆదాయం వచ్చే వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. కారం పొడి, పసుపు, మామిడి ఆధారిత ఉత్పత్తులు, కోళ్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చిన్నతరహా యంత్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. స్థానికంగా తయారు చేసే ఉత్పత్తులకు స్థానిక మార్కెట్తో పాటు హైదరాబాద్, ఇతర పట్టణాల్లో మార్కెటింగ్ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లోని పేదలు, వితంతువులు, వికలాంగులు, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను గుర్తించి అర్హులైన వారికి ఆసరా పెన్షన్లు అందేలా మహిళా సంఘాలు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గానికి వచ్చిన మంత్రి సీతక్కకు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. గతంలో డ్వాక్రా మహిళలు చెట్ల కింద సమావేశాలు నిర్వహించుకునే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. మహిళా సంఘాలకు భవనాలు, వడ్డీలేని రుణాలు, సోలార్ పవర్ ప్లాంట్లు, వివిధ ఉపాధి కార్యక్రమాలు అందుబాటులోకి రావడంతో స్థిరమైన ఆదాయ అవకాశాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. అశ్వారావుపేటలో మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దమ్మపేటలో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఉపయోగపడేలా మహిళా సంఘాల ద్వారా సేవలు అందించే కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అశ్వారావుపేట మండలానికి మహిళా శక్తి కార్యక్రమాల కోసం రూ.30 కోట్లు, ములకలపల్లి, అనపర్తిపల్లి, చంద్రకొండ ప్రాంతాలకు రూ.15 కోట్ల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో నిర్మిస్తున్న 357 ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి వచ్చే నెలలో కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు ఆదాయ వనరులు కల్పించేందుకు సోలార్ పవర్ ప్లాంట్ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. పాఠశాలలకు అవసరమైన స్టిచ్చింగ్ పనులను మహిళా సంఘాల ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకున్నామని, ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన చెల్లింపులు దాదాపు 99 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడంతో పాటు స్థానిక వనరుల ఆధారంగా స్థిరమైన ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల భవనాలు, ఉపాధి కార్యక్రమాలు, సోలార్ పవర్ ప్లాంట్లు, మార్కెటింగ్ అవకాశాలను శాఖల సమన్వయంతో వేగవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో డీఆర్డీఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.'

## ఆయిల్‌పామ్‌తో రైతులకు నెలనెలా ఆదాయం.. సిద్దిపేటను అగ్రస్థానంలో నిలుపుతాం: హరీశ్‌రావు





సిద్దిపేట ఆగస్ట్ 9 (లోకల్ గైడ్): ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక, స్థిరమైన ఆదాయం లభిస్తుందని, రాబోయే రోజుల్లో సిద్దిపేటను దక్షిణ భారతదేశంలోనే ఆయిల్‌పామ్ సాగులో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. రైతులు, యువత, ముఖ్యంగా చదువుకున్న వారు ఆయిల్‌పామ్ సాగు వైపు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. చిన్నకోడూరు మండలం మేడిపల్లి గ్రామంలో రైతు ముక్కిస పాపిరెడ్డి సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను పరిశీలించిన హరీశ్‌రావు, నారాయణరావుపేట మండలం గోపాలపూర్ గ్రామంలో రైతు సొప్పరి రవి వ్యవసాయ భూమిలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులతో మాట్లాడి వారి దిగుబడులు, ఆదాయ వివరాలను తెలుసుకున్నారు. సిద్దిపేట రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పు రావాలన్న తన ఐదేళ్ల కల ఆయిల్‌పామ్ సాగుతో సాకారమవుతోందని హరీశ్‌రావు అన్నారు. తొలినాళ్లలో ఆయిల్‌పామ్ సాగుపై రైతుల్లో అనేక అనుమానాలు ఉండేవని, ప్రస్తుతం మంచి దిగుబడి, ఆదాయం పొందుతున్న రైతులను చూసి ఇతర రైతులు కూడా స్వచ్ఛందంగా ఈ సాగు వైపు వస్తున్నారని తెలిపారు. గోపాలపూర్‌లో 54 మంది రైతులు 120 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని చెప్పారు. లింగారెడ్డి రెండు ఎకరాల్లో 5 టన్నులు, ప్రవీణ్ మూడు ఎకరాల్లో 23 టన్నులు, శ్రీనివాస్‌రెడ్డి రెండున్నర ఎకరాల్లో 21 టన్నులు, రవీందర్‌రెడ్డి మూడు ఎకరాల్లో 30 టన్నులు, మాజీ ఎంపీపీ బాలమల్లు ఐదు ఎకరాల్లో 23 టన్నుల దిగుబడి సాధించారని హరీశ్‌రావు వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని, సుమారు 3,100 ఎకరాల్లో పంట కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. సిద్దిపేటలోనే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకున్నామని, భవిష్యత్తులో సాగును మరింత విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి నెలనెలా జీతం వచ్చినట్లే ఆయిల్‌పామ్ రైతుకు కూడా నిరంతర ఆదాయం వచ్చే అవకాశం ఉందని హరీశ్‌రావు అన్నారు. మూడు ఎకరాల్లో మంచి పద్ధతిలో ఆయిల్‌పామ్ సాగు చేస్తే ఇంటి వద్దే ఉంటూ మంచి ఆదాయం పొందవచ్చని, యువత ఉపాధి కోసం దుబాయ్, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కుటుంబ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. వరి సాగులో చీడపీడలు, రోగాలు, వడగళ్ల వాన, నీటి సమస్యలు, ధాన్యం కొనుగోలు, తరుగు వంటి ఇబ్బందులు ఎదురవుతాయని, ఆయిల్‌పామ్‌లో ఇలాంటి సమస్యలు తక్కువగా ఉండటంతో పాటు పంటకు మార్కెట్, ఆదాయం విషయంలో భరోసా ఉంటుందని పేర్కొన్నారు. ఏడాదిలో పలుమార్లు రైతుల ఖాతాల్లో ఆదాయం జమ అయ్యే పంటగా ఆయిల్‌పామ్ ప్రత్యేకత కలిగి ఉందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రావడం, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, చెక్‌డ్యామ్‌లలో నీరు నిల్వ ఉండటంతో సిద్దిపేటలో గాలిలో తేమశాతం పెరిగి ఆయిల్‌పామ్ సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని హరీశ్‌రావు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం వేల ఎకరాల్లో సాగు జరుగుతుండగా, భవిష్యత్తులో 50 వేల ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో ముందుకు వెళ్తామని అన్నారు. దేశం భారీగా వంట నూనెలను దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో దేశీయంగా ఆయిల్‌పామ్ సాగును పెంచడం ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేయవచ్చని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతులు, యువత, విద్యావంతులు ఆయిల్‌పామ్ సాగు అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివాసీ సోదరులు,సోదరీమణులు నిర్వహించిన ర్యాలీలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ లు ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐబీ చౌరస్తా నుండి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఆదివాసీల హక్కులు,ఆత్మగౌరవం,సంస్కృతి,సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజ అభ్యున్నతికి,వారి సంక్షేమానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఆదివాసీ సంస్కృతి మన గర్వం అని,ఆదివాసీల హక్కుల పరిరక్షణ మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,కార్పొరేటర్లు,ఆదివాసీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి

## కౌన్సిలర్ పోరిక రాజు నాయక్ ఆర్థిక సాయం



ములుగు, ఆగస్టు 9(రన్ న్యూస్) : ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామానికి చెందిన ఎలకంటి రమేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను కౌన్సిలర్ పోరిక రాజు నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పోరిక రాజు నాయక్ మాట్లాడుతూ.. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. రమేష్ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి స్థానిక యువకులు, తండావాసులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా:

## ఒక కేజీ నాలుగు గ్రాముల గంజాయి పట్టివేత







జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 09అలంపూర్ మండలం సుల్తానాపురం గ్రామంలో 1కేజీ 4గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్న ఘటన పై సీఐ ప్రదీప్ మీడియా సమావేశం ..గంజాయితో పాటు డిజిటల్ వెయింగ్ మెషీన్, మొబైల్ ఫోన్ స్వాధీనం..చంద్రకాంత్ గౌడ్ అనే వ్యక్తి అరెస్ట్.. ఇతను వృత్తి రీత్యా ఫిజియోథెరపిస్ట్ గా కర్నూల్ లో క్లినిక్ నిర్వహిస్తున్న నిందితుడు..మరో ముగ్గురు నిందితులు పరారీ..గంజాయిని చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు పోలీసుల వెల్లడి..నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు..ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అలంపూరు సీఐ ప్రదీప్ వెల్లడి..

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# రత్నం నూతన గృహంలో శుభప్రవేశం

ఆత్మీయంగా సాగిన గృహప్రవేశ వేడుక.. జాలిగాం రాకేష్ సహా పలువురు ప్రముఖుల హాజరు



కుత్బుల్లాపూర్, ఆగస్టు 09 (లోకల్ గైడ్ ప్రతినిధి):బొల్లారం మాజీ ఎంపీటీసీ, మాజీ కౌన్సిలర్ రత్నం నూతన గృహప్రవేశ వేడుకలు ఘనంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, రాజకీయ మరియు సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై నూతన దంపతులు, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ శుభకార్యానికి జాలిగాం రాకేష్ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నూతన గృహాన్ని సందర్శించి గృహప్రవేశ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రత్నం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నూతన ఇంటిలో ఆనందం, ఆత్మీయత, సుఖసంతోషాలు నిండాలని ఆయన ఆకాంక్షించారు.అదేవిధంగా రవి గౌడ్ , సుదర్శన్ గౌడ్ తదితరులు కూడా గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై రత్నం కుటుంబ సభ్యులను అభినందించారు. నూతన గృహం శుభప్రదంగా ఉండాలని, కుటుంబ సభ్యులందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరుకున్నారు.గృహప్రవేశం సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ గణపతి పూజ, వాస్తు పూజ, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించి నూతన గృహంలోకి కుటుంబ సభ్యులు అడుగుపెట్టారు. పూజా కార్యక్రమాల అనంతరం అతిథులకు ఆత్మీయంగా స్వాగతం పలికి విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రత్నం బొల్లారం ప్రాంతంలో ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని, ప్రజా ప్రతినిధిగా పనిచేసిన సమయంలో స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన నూతన గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.శుభకార్యానికి వచ్చిన అతిథులతో రత్నం కుటుంబ సభ్యులు ఆత్మీయంగా ముచ్చటించారు. స్నేహితులు, శ్రేయోభిలాషులు, రాజకీయ సహచరులు, స్థానిక ప్రముఖుల రాకతో ఇంటి ప్రాంగణం సందడిగా మారింది. పలువురు కుటుంబ సభ్యులతో కలిసి ఫొటోలు దిగుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఆధ్యాత్మికత, ఆత్మీయత, ఆనందోత్సాహాల నడుమ జరిగిన రత్నం గృహప్రవేశ వేడుక బొల్లారం ప్రాంతంలో ప్రత్యేకంగా నిలిచింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ రత్నం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ.

జూబ్లీహిల్స్ లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.

ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 9 జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆహ్వానం మేరకు జూబ్లీహిల్స్ లో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం అన్నారు. బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ ప్రజలందరికీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 9జడ్చర్ల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అభివృద్ధికి మర్యాదపూర్వకంగా కలిసి, ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ డైనింగ్ హాల్ నిర్మాణానికి అందించిన గొప్ప విరాళానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.భక్తుల సౌకర్యార్థం డైనింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం పట్ల ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీకి భరోసా కల్పిస్తూ, డైనింగ్ హాల్ నిర్మాణంలో మరో స్లాబ్ నిర్మాణానికి కూడా సహకరిస్తానని, మిగిలిన నిర్మాణం పనులను పూర్తిచేసే వరకు తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారం భక్తులందరికీ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు

## అమ్మవారి దీవెనలతో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రార్థన

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

ఘనంగా సాయిబాబా కాలనీ, రాం నగర్ కాలనీ బోనాల ఉత్సవాలు



( లోకల్ గైడ్ షాద్నగర్ )షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కాలనీ, రాం నగర్ కాలనీలలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుతూ, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రైతులకు మంచి పంటలు పండాలని, వ్యాపారాలు అభివృద్ధి చెంది వ్యాపారులకు మంచి జరగాలని, కష్టజీవులు, కార్మికులు సంతోషంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు రవీందర్ యాదవ్ తెలిపారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులు, స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జి.టి వసంత శ్రీనివాస్, పిన్నమోని గోపాల్, వాణి పాండురంగారెడ్డి, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు నంద కిషోర్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, చీపిరి రవి యాదవ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, రాజేందర్ సింగ్, చంద్రశేఖర్ రెడ్డి, రవీందర్, అభిలాష్, బాలు యాదవ్, రాము నాయక్, వినోద్, సంతోష్, రాందాస్, శివ తదితరులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అడవి బిడ్డల ఆత్మగౌరవ నినాదం.. గాంధీనగర్‌లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు ఆదివాసీ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి): లోకల్ గైడ్, ఆగష్టు 9 : మండలం పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఆదివాసీ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహిస్తూ తమ ప్రత్యేకతను చాటుకున్నారు.ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు తరతరాలకు అందేలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సందర్భంగా చర్చించారు. భూమి, అటవీ హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక హక్కుల సాధన కోసం ఆదివాసీలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.అలాగే ఆదివాసీ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. ఆదివాసీ అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలవాలని వక్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళలు, యువత, రైతులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

## సంగారెడ్డి నియోజకవర్గ బి ఎల్ ఏ ల తో నిర్మలా జగ్గారెడ్డి, సమావేశం



లోకల్ గైడ్ /సంగారెడ్డి :సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన 282 మంది బి ఎల్ ఏ ల సమావేశం సోమవారం నాడు సాయంత్రం 4:00 వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ మల్కాపూర్ నిర్వహించ బడుతుంది.అందువల్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఏటీఎంసీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, బ్లాక్ ప్రెసిడెంట్ లు పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ లు కౌన్సిలర్ లు ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా సోమవారం సాయంత్రం 4:00 గంటల వరకు వెంకటేశ్వర గార్డెన్స్ మల్కాపూర్ చేరుకోవలసింది గా ఆదేశించారు.అలాగే, ప్రతి బూతుకు సంబంధించిన బి ఎల్ ఏ లు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి గారి సభ 1 కోటి 5 లక్షల రేషన్ కార్డ్ ల మంజూరు సభ 15-8-2026 నాడు సంగారెడ్డి పట్టణంలో ఉన్నందున రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యవేక్షణ లో బహిరంగసభ విజయవంతం పై చర్చించను న్నారు .

## ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న చింత సాయినాథ్



లోకల్ గైడ్ /సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా లో ఏడుపాయల శ్రీ వనదుర్గ భవానీ మాతను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయినాథ్ గారికి ఘన స్వాగతం పలికి, అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సాయినాథ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,పార్టీ నాయకులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధన్ యాదవ్ నీ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్.



లోకల్ గైడ్ జడ్చర్ల ఆగస్ట్ 9 మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని నవోదయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న, వెంకట్ రాములు యాదవ్ అక్క కుమారుడు గోవర్ధన్ యాదవ్, దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన గోవర్ధన్ యాదవ్ ఇటీవలే భూత్పూర్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది, ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆదివారం రోజు నవోదయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గోవర్ధన్ యాదవ్ ని, వెంకట్ రాములు యాదవ్ తో కలిసి గోవర్ధన్ యాదవ్ ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అలాగే వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## ఎన్ని ప్రాజెక్టులు కట్టారు..! ఎన్ని లక్షల ఎకరాలకు సాగు నీరిచ్చారు .!?

---- చెరువులకు కట్టలేసి కమీషన్లు దండుకున్నారు .

--- బీ ఆర్ ఎస్ నాయకులపై మండిపడ్డ కాంగ్రేస్...



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 9 : తొమ్మి దే ళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో ప్రాజెక్టులు కట్టింది లేదు, లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చింది లేదని కాంగ్రేస్ నాయకులు మండిపడ్డారు. ఆదివారం వనపర్తి పట్టణం నందిహిల్స్ కాలనీలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, లక్కాకుల సతీష్, బి.కృష్ణ, కోళ్ల వెంకటేష్ లు మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ హాయంలో ప్రాజెక్టులు కట్టలేదని , చెరువుల కు కట్టలు వేసి కమీషన్లు దండుకున్నారని వారు విమర్శిచారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న రిజర్వాయర్ల ను కాంగ్రేస్ పార్టీ పాలనలోనే నిర్మంచడం జరిగిందన్నారు. వారికి ప్రాజెక్టుల పై అవగాహన లేని మాటలు మాట్లాడుచు న్నారని ఎద్దేవా చేశారు. బి ఆర్ఎస్ లో ఉన్న నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతు న్నారన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశంసించింది గుర్తు తెచ్చుకోవాలని వారు హితువు పలికారు. ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రాజెక్టులకు సంబంధించి సర్వం తెలుసని, బిఆర్ఎస్ నాయకులకు ప్రాజెక్ట్ లపై అవగాహన లేక అవహేళన చేస్తూ మాట్లాడడం సిగ్గుచేన్నారు .వనపర్తి రాజకీయం మేధావులు, విద్యావేత్తలు, విద్యావంతులకు నిలయంతో కూడుకుని ప్రశాంతమైన వాతావరణంలో నడుస్తుందని గుర్తు చేశారు. కానీ రాజకీయ విలువలకు విరుద్ధంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరును వారు తప్పు పట్టారు. పరుష పదజాలంతో మాట్లాడడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు . టిఆర్ఎస్ నాయకుల మాటలు విని సోషల్ మీడియాలో ప్రజలు ఇన్ని రోజులు ఇట్లాంటి వాళ్లకు ఓటు వేశామని బాధపడుతున్నారన్నారు . ఈ సమావేశంలో కాంగ్రేస్ పార్టీ ప్రజాప్రతినిధులు ,నాయకులు ఉన్నారు.

# శ్రీరాంసాగర్?లో 40 టీఎంసీల నీరు.. ఆశాజనకంగా ప్రాజెక్టు లో నీటిమట్టం



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 09: తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్?లో ఎగువ నుంచి వరద నీరు వస్తోంది. మహారాష్ట్రతో పాటు ఎగువ ప్రాంతాల్లో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోనికి ఇన్?ఫ్లో కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి 13,465 క్యూసెక్కులు చేరుకొంది.మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్లు తెరవడంతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న నీటితో ప్రాజెక్టులోకి భారీగా ఇన్‌ఫ్లో చేరుతోంది. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 13,465 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1,091 అడుగులు, పూర్తి సామర్థ్యం 80.50 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 1,078.80 అడుగుల వద్ద 40.907 టీఎంసీల నీటి నిల్వ ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 1,078.30 అడుగుల వద్ద 40.583 టీఎంసీల నీటి నిల్వ ఉండగా, ప్రస్తుతం గత ఏడాదితో పోలిస్తే స్వల్పంగా ఎక్కువ నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 462 క్యూసెక్కులు కలిపి మొత్తం 993 క్యూసెక్కుల నీరు బయటకు వెళ్తోందని అంచన.

## దేశాభివృద్ధిలో యూత్?కాంగ్రెస్? పాత్ర కీలకం ఉర్దూ అకాడమీ చైర్మన్? తాహెర్? బిన్? హందాన్?



నిజామాబాద్? జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 09: దేశాభివృద్ధిలో యూత్?కాంగ్రెస్? పాత్ర కీలకమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్? తాహెర్? బిన్? హందాన్ పేర్కొన్నారు. క్విట్ ఇండియా దినోత్సవం, యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిజామాబాదు నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పార్టీ జెండా ఆవిష్కరణజిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్?ఛార్జి అధ్యక్షుడు కౌడప్ శరత్ కుమార్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా పార్టీ జెండాను కౌడప్ శరత్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువజన కాంగ్రెస్ పాత్ర చాలా కీలకమన్నారు. ఆరోజు స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మంది యువకులు ప్రాణత్యాగం చేశారన్నారు. ఈరోజు దేశంలో బీజేపీ వ్యవహరిస్తున్న తీరును యూత్? కాంగ్రెస్? ఆధ్వర్యంలో ఎండగట్టాలని సూచించారు. నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతు బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు గాంధీజీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజారెడ్డి, విపుల్ గౌడ్, యాదగిరి, ప్రవీణ్ గౌడ్, రాజేంద్ర ప్రసాద్, సుధాకర్, ఖుద్దుస్, వాహీద్, ప్రమోద్, మోయిన్ యూనస్, సంతోష్, బలరాం, పోల ఉష, రవి, గంగారెడ్డి, రఘువీర్, అనుపాల్ పాల్గొన్నారు.

## జల్ జమీన్ జంగిల్‌పై సర్వహక్కులు గిరిజనులకే దక్కాలి ......సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పిలుపు



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట ఆదివాసీల హక్కుల పరిరక్షణ, అటవీ సంపద పరిరక్షణే ధ్యేయంగా పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కంగాల కల్లయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్త కావడిగుండ్ల గ్రామంలో ఆదివారం గిరిజనులతో కలిసి ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు అధ్యక్షత వహించారు. ?ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కంగాల కల్లయ్య మాట్లాడుతూ, ప్రకృతితో మమేకమై జీవిస్తున్న గిరిజనులు సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంగ్లేయుల పాలన కాలం నుండి నేటివరకు ఆదివాసీల జీవనోపాధి, సంస్కృతిపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని, స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ వారి బతుకుల్లో వెలుగులు నిండలేదని పేర్కొన్నారు. ఆదివాసీ దినోత్సవం అంటే కేవలం జాతరలు, వేడుకలకే పరిమితం కాదని, హక్కుల సాధన కోసం పాలకులను నిలదీస్తూ పోరాట ప్రతిన బూనే దినమని స్పష్టం చేశారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న అర్హులైన గిరిజనులందరికీ తక్షణమే సంపూర్ణ స్థాయిలో హక్కు పత్రాలు అందజేయాలని, రైతులకు వర్తించే అన్ని రకాల వ్యవసాయ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజన రైతులకు కూడా వర్తింపజేయాలని, గిరిజన ప్రాంతాల్లో రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ మరియు పీసా చట్టాన్ని యథాతథంగా, పకడ్బందీగా అమలు చేయాలని, ఆదివాసీలకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలను 100 శాతం వారికే కేటాయించాలని, ఆదివాసీ ప్రాంతాలను స్వయం పాలిత ప్రాంతాలుగా ప్రకటించాలని, భూమి కోసం సాగు చేసుకుంటున్న గిరిజనులపై నమోదు చేసిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేసి, అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలకు స్వస్తి పలకాలని, అడవులను విధ్వంసం చేసే ఓపెన్ కాస్ట్ మైనింగ్ విధానాలను రద్దు చేయాలి. ప్రకృతి సంపదను కార్పొరేట్ శక్తులకు, స్మగ్లర్లకు కట్టబెట్టే ధోరణిని ప్రభుత్వాలు వీడాలని డిమాండ్ చేశారు. ?ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొమరం చిన్న లక్ష్మి, వాసం పోతురాజు, కంగాల వెంకటేష్, సోడెం పాల్ రాజు, కొమరం పరమేష్, కొమరం సింగమ్మ, కణితి పెద్ద జోగారావు, కంగాల పెద్ద వంగరావు, కొమరం భీమరాజు, ముయబోయి కృష్ణ, కోవ్వాసి పొట్టి, మడకం రాజు, జెడ్డి రాయుడుతో పాటు పెద్ద సంఖ్యలో గిరిజనులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీపై పర్యాటకుల సందడి



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 09: వరుసగా మూడు రోజుల పాటు సెలవులు కలిసిరావడంతో పోచంపాడ్ ప్రాజెక్ట్? పై పర్యాటకుల సందడి నెలకొంది. జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి సైతం పర్యాటకులు ప్రాజెక్టుకు తరలివచ్చారు.ఆదిలాబాద్, కరీంనగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి కూడా పర్యాటకులు కుటుంబ సమేతంగా భారీగా తరలివచ్చారు. డ్యామ్ పై నుంచి వీస్తున్న చల్లని గాలులు, కళకళలాడుతున్న జలాశయ అందాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పర్యాటకులు డ్యామ్ పై సేదతీరుతూ ప్రకృతి రమణీయతను తిలకించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ప్రాంగణంలో అందుబాటులో ఉన్న గుర్రపు సవారీలు చిన్నారులను అమితంగా అలరించాయి.?సెలవుల కారణంగా భారీగా పర్యాటకులు తరలిరావడంతో ఎలాంటి ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టింది. డ్యామ్ దిగువ భాగం, ప్రమాదకర ప్రాంతాల వైపు పర్యాటకులు వెళ్లకుండా మైకుల ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. నీటి ఉధృతి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోకి వెళ్లవద్దని అధికారులు పదేపదే సూచిస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

## కొత్తపేట లో ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం

కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసిన ఆదివాసులు

ఆయన పోరాడి మనకు కల్పించిన హక్కులు మనం కాపాడుకోవాలి ఆదివాసులు

ఆకులు అలములు గడ్డలు తిని

అడవిని నమ్ముకొని పోడుభూమిని సాగు చేసినవాడే నిజమైనల ఆదివాసీ బిడ్డ



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 9 బయ్యారం న్యూస్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామం లో ఈ రోజు ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఆదివాసులు అందరూ ర్యాలీలో తండోపతండా లుగా వివిధ గ్రామాల నుంచి విచ్చేసి పాల్గొనడం జరిగింది. కొత్తపేట సెంటర్లో ఆదివాసిల సమక్షంలో మెస్సు రాజశేఖర్ జెండా ఎగరవేయడం జరిగింది . అక్కడనుండి తండోపతండాలుగా ఆదివాసీలందరూ కొమరం భీం విగ్రహాన్ని దగ్గరికి బయలుదేరి కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకోవటం జరిగింది. జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో అతను ఎట్ల అయితే పోరాటం చేశారో స్ఫూర్తితో ఆదివాసులంతా ఐక్యమత్యంతో కలిసి మనకున్న హక్కులను కాపాడు కుంటూ మన పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్లవలసిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు ఈ కార్యక్రమం ఆదివాసీ మహిళలు యువతి యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాలు

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

పెంజర్ల గ్రామంలో మహంకాలమ్మ,బీరప్ప స్వామి బోనాల ఉత్సవాలు

మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ



కొత్తూరు ఆగస్టు 09 (లోకల్ గైడ్)తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు.ఆదివారం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో నిర్వహించిన మహాంకాళమ్మ,బీరప్ప స్వామి బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. సంస్కృతీ సంప్రదాయాలకు తెలంగాణ ఆత్మగౌరవానికి,విశిష్ట సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీలత సత్యనారాయణ,మాజీ సర్పంచ్ వస్పం బాల్ రాజ్, మాజీ ఉపసర్పంచ్ పాముల రమేష్,సుధాకర్,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సంగిడెం జంగయ్య,నాయకులు కుమ్మరి పోచయ్య,వస్పం బీరయ్య, పలుగుట్ట మల్లేష్,పొన్నం శేఖర్,కోట మల్లేష్,బి రాజు,జైపాల్,మామిడి రాజేందర్ రెడ్డి,రాముట్ల రాములు,పొన్నం జంగయ్య,పొన్నం రాజు, పొన్నం యాదయ్య, మంద శీను,మంద కుమార్,కురుమ,శివ చారి,యాదవ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణే ధ్యేయం... రోడ్డు మరమ్మతుల్లో పోలీసుల మానవత్వం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజల రక్షణ,భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతలోను తమ వంతు పాత్ర పోషిస్తున్నారు.రహదారులపై ఏర్పడిన గుంతలు,దెబ్బతిన్న వంతెనలు,ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మంచిర్యాల పరిధిలోని ఎసిసి క్వారీ మార్గంలోని రాళ్లవాగు వంతెన వద్ద రహదారి దెబ్బతిని కుంగిపోయింది.దీంతో ఆ మార్గంలో రాకపోకలు ప్రమాదకరంగా మారాయి.రహదారి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ కొందరు వాహనదారులు అదే మార్గంలో ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.సమాచారం అందుకున్న మంచిర్యాల ట్రాఫిక్ సిఐ హన్నన్ తన సిబ్బందితో కలిసి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో పాటు,క్వారీ వైపు వెళ్లే మార్గాన్ని మూసివేయించారు.ప్రమాదకర ప్రాంతంలోకి వాహనదారులు ప్రవేశించకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు ప్రజలు దెబ్బతిన్న రహదారుల పరిస్థితిని గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు.ముఖ్యంగా వర్షాకాలంలో,రాత్రి వేళల్లో రహదారులపై ప్రయాణించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.ప్రజల ప్రాణాలను కాపాడటం,ప్రమాదాలను ముందుగానే నివారించడం పోలీసుల ప్రధాన బాధ్యతల్లో ఒకటని,శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రత కోసం అవసరమైన ప్రతి సందర్భంలో పోలీసులు తక్షణమే స్పందిస్తారని అధికారులు తెలిపారు.ప్రమాదం సంభవించే అవకాశం ఉన్న ప్రాంతాన్ని గుర్తించి పోలీసులు సకాలంలో స్పందించి తీసుకున్న చర్యలపై స్థానికులు,వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజల భద్రత పట్ల పోలీసులు చూపుతున్న సామాజిక బాధ్యతను అభినందించారు.




# పేకాట వస్తారులపై పోలీసులు దాడి




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 09జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామ శివారు బోయ తిరుమల్ మామిడి తోటలో జరుగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి. ఈ దాడిలో మొత్తం 6 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 06 మొబైల్ ఫోన్లు, 02 మోటార్ సైకిళ్లు, 01 కారు మరియు ?9,110/- నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

# కోడి పందాల తవరణ పై దాడి




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 09జోగులాంబ గద్వాల జిల్లా...శ్రీఎర్రవల్లి మండలం..ధర్మవరం గ్రామ శివారులో కోడి పందాల స్థావరం పై పోలీసుల దాడి..ఆరుగురు వ్యక్తులు,నాలుగు ద్వి చక్ర వాహనాలు,6 మొబైల్ ఫోన్లు,10,500/- రూపాయల నగదు,12 కత్తులు,ఒక కోడి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..

## వాజేడు లో ఘనంగా ప్రపంచ దినోత్సవ వేడుకలు.. ఏజెన్సీ లో 1/70 చట్టం పటిష్టంగా అమలు పర్చాలి..




వాజేడు,లొకల్ గైడ్ ప్రతినిధి :- ఈ రోజు వాజేడు మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కొమరభీం విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగిదది కొమరం భీమ్ విగ్రహం నుండి రామాలయం వరకు ర్యాలీ గా ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలని పిసా చట్టాన్ని అటవీ




హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలని జి ఓ నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు.తర్వాత కొమరం భీమ్ విగ్రహం వద్ద ఎట్టి విద్యాసాగర్ అధ్యక్షతన జే ఏ సి తరుపున సభ నిర్వహించినారు సభలో అందులో ఆదివాసి సంఘాల నాయకులు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలను పటిష్టంగా అమలుపరచకపోతే ఈ ఉద్యమాన్ని గూడెం గూడెం తిరిగి ఆదివాసీలను అందరిని ఏకం చేసి పెద్దఎత్తున ఉద్యమం చేపడుతామని ఈ సభాముఖంగా ప్రభుత్వాన్ని ,అధికారులను హెచ్చరించారు ఈ సభలో పాయం.జానకిరామణ , మో డం.నాగరాజు,తొర్రం సంతోష్ ఎట్టి చంద్రశేఖర్ పధం.సుధాకర్ చేప లక్ష్మణ్ బోడెబోయిన.సురేష్ ,కంబాలపల్లి.హరినాథ్ ,జెజ్జరి.సత్యనారాయణ నెల్లబోయిన సర్వేశ్ ఇండ్ల సమ్మయ్య చింత మోహన్ యలం సుబ్బయ్యా ఆదివాసి నాయకులు కులపెద్దలు ఆదివాసి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ యువజన కాంగ్రెస్ సభ్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతు భారతదేశానికి యువతే అతిపెద్ద బలం అని,యువ భారతీయులకు ఒక వేదికను కల్పించి,వారి గొంతుకను బలోపేతం చేస్తు వారి సమస్యలను లేవనెత్తుతు,వారి హక్కులు,కలలు ఆశయాల కోసం పోరాడుతు వచ్చిన ఘనమైన చరిత్ర ఉందన్నారు.విద్యార్థులకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీ మోదీ ప్రభుత్వ వ్యవస్థతో నేడు మన యువత పోరాడుతున్న తరుణంలో అడుగడుగునా అండగా నిలుస్తోందన్నారు.రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,యువజన కాంగ్రెస్ నాయకులు రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు పనిచేయాలని సూచించారు.అదేవిధంగా 2029లో జరగబోయే అసెంబ్లీ ఎలక్షన్లో బెల్లంపల్లి నుండి బెల్లంపల్లి ఎమ్మెల్యే ను 2వసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు నేటి యువకులు సైనికుల్లాగా కష్టపడి రేపటి మన భవిష్యత్తు కోసం కష్టపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్,జిల్లా అధ్యక్షుడు ఆదర్శ వర్ధన్,జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎల్పుల రోహిత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బట్టు శ్రీనివాస్,తాండూరు మండల అధ్యక్షుడు విష్ణు కళ్యాణ్,కన్నెపల్లి మండల అధ్యక్షుడు సాయి కుమార్,పట్టణ ఉపాధ్యక్షుడు ఇమ్ము,ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యూనిస్,నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చిలుముల సాయి కుమార్,యూత్ కాంగ్రెస్ మాజీ పట్టణ అధ్యక్షులు ఎలుక ఆకాష్,నాయకులు ఖలీల్,వెంకట్ యాదవ్,ప్రదీప్,నవీన్,హాసిఫ్,హరీష్,శ్రావణ్,వికాస్,భరత్,గద్దెల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ఖమ్మం... వృద్ధురాలి హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్టు...

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి..



ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం ; లోకల్ గైడ్:పిండిప్రోలు గ్రామంలో జులై 17 అర్ధరాత్రి వృద్ధురాలిని హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన కేసును కూసుమంచి సర్కిల్ పోలీసులు చాకచక్యంగా ఛేదించారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడున పిండిప్రోలు గ్రామానికి చెందిన ఐతనబోయిన ప్రశాంత్ (26), అదేవిదంగా అతనికి సహకరించిన బాలినిధర్మారం, మర్రిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన సరగండ్ల మహేష్ (20), లను ఆదివారం ఉదయం తిరుమలాయపాలెం రోడ్డులో పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు వివరాలు ప్రకారం... పిండిప్రోలు గ్రామంలో చికెన్ షాప్ నిర్వహిస్తున్న ఐతనబోయిన ప్రశాంత్ కు మద్యం సేవించడం, ఆన్లైన్ బెట్టింగ్ కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని, తన చికెన్ షాప్ సమీపంలో నివసిస్తున్న వృద్ధ దంపతులను గమనిస్తూ... వృద్ధురాలు సుగుణ మెడలో బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించి వాటిని దోచుకోవాలని పథకం వేసుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో జులై 17 న అర్ధరాత్రి సమయంలో, వృద్ధురాలి ఇంటికి వెళ్లిన ప్రశాంత్ బంగారు ఆభరణాలు దోచుకునే ప్రయత్నం చేయగా ఆమె ప్రతిఘటించిందని, దీంతో తన వెంట తీసుకెళ్లిన ఇనుప రాడ్డుతో ఆమెపై దాడి చేసి హత్య చేసి, ఆమె మెడలో ఉన్న బంగారు చైన్, నల్లపూసల చైన్ సంబంధించిన బంగారు బిళ్లలను తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడని తెలిపారు. హత్య అనంతరం దొంగిలించిన బంగారు చైన్ ను తన వరుసకు బామ్మర్ది అయిన సరగండ్ల మహేష్ కు ఇచ్చి బ్యాంక్ లో పెట్టి డబ్బులు తెమ్మని చెప్పగా, మహేష్ ఆ బంగారు చైన్ ను తన పేరుతో ఖమ్మంలో ఒక బ్యాంక్ లో తనఖా పెట్టి రూ.1,50,000/- రుణం పొందినట్లు పోలీస్ దర్యాప్తులో వెల్లడైందన్నారు.ఈ కేసు దర్యాప్తు అధికారిగా కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ ఆధ్వర్యంలో ఖ. జగదీష్,ప్రా. సంతోష్, జీ. నాగరాజు, హరికృష్ణ దివ్య తో ఏర్పాటు అయిన నాలుగు ప్రత్యేక బృందాలు సమన్వయంతో దర్యాప్తు చేపట్టి నిందితులను త్వరితగతిన అరెస్ట్ చేశారని పేర్కొన్నారు.అలాగే సిబ్బంది పూర్ణ చందర్ రావు, శ్రీలత, కిషన్, రాంబాబు, తొంట శ్రీనులను పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. నిందితుల నుండి బంగారు బిళ్లలు (ఏసులు)= 09,మొబైల్ ఫోన్ =02నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్, ద్విచక్ర వాహనంగోల్డ్ లోన్ సంబంధిత పత్రాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ప్రతిభ చూపిన సిబ్బందికి రివార్డు అందజేశారు.

## రాజీవ్ గృహకల్పలో ఘనంగా బోనాల సంబరాలు

- భక్తిశ్రద్ధలతో దుర్గామాత అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు.. ఆకట్టుకున్న ఆధ్యాత్మిక వేడుకలు

20 వార్డు కౌన్సిలర్ జైదుపల్లి లక్ష్మి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జైదు పల్లి మురళి



వికారాబాద్ ఆగస్టు 09 (లోకల్ గైడ్ ప్రతినిధి)రాజీవ్ గృహకల్పలోనిలో ఆషాఢ మాస బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గ మాత కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల ఉత్సవాలకు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు సంప్రదాయబద్ధంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని అమ్మవారి ఆలయానికి చేరుకుని బోనాలు సమర్పించడంతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఆషాఢ మాసంలో తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలిచే సంప్రదాయంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దుర్గ మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భక్తులు ప్రార్థించారు.బోనాల సందర్భంగా 20వార్డు రాజీవ్ గృహకల్పలో అంతగిరిపల్లి లో పరిసర ప్రాంతాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో, బోనాలను అందంగా అలంకరించి తీసుకురావడంతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. భక్తుల నామస్మరణలు, మంగళహారతులు, పూజా కార్యక్రమాలతో పరిసరాలు మార్మోగాయి. అమ్మవారి సేవలో పాల్గొన్న భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించారు.దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఘనంగా సాగాయి. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. స్థానిక ప్రజల సహకారంతో పండుగను సంప్రదాయబద్ధంగా ప్రశాంతవాతావరణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 20 వార్డు మాజీ కౌన్సిలర్ జైదుపల్లి మురళి ఔసలి శ్రీనివాస్ చారి, సాకలి యాదయ్య రవి గౌడ్, టీచర్ రాములు, సాకలి అశోక్, కొత్త గడి నరేశ్, సింటు,బ్రహ్మం యువరాజ్, సాయి,యూత్ సభ్యులు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని బోనాల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ యువత కూడా పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి... 83వేల నగదు,10మంది అరెస్టు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జోన్ నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్నెగూడెం గ్రామ శివారులో పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 83వేల నగదు 8సెల్ ఫోన్లు పదిమందిని అరెస్టు చేసారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,టాస్క్‌ఫోర్స్ ఎసిపి శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్ఐలు రమేష్,లచ్చన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న10మందిని,నగదు,8 మొబైల్ ఫోన్లు,ఒక హీరో గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.పేకాట నిర్వహించినట్లు గుర్తించిన ఆర్గనైజర్ రాళ్లపేట శ్రీకాంత్‌తో పాటు శ్రీనివాస్,రాజ్‌కుమార్ పరారీలో ఉన్నారు.వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.స్వాధీనం చేసుకున్న నగదు,మొబైల్ ఫోన్లు,ద్విచక్ర వాహనంతో పాటు అదుపులోకి తీసుకున్న వ్యక్తులను తదుపరి చర్యల కోసం నెన్నెల పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

RNI NO.APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి పాలన



చల్లపల్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చల్లపల్లి మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు వివరించారు.. చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని కొమలానగర్ 72 బూత్ నందు నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేసినారు.. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల, శివ, బూత్ ఇంచార్జ్ పావులూరి రాజకృష్ణ, కో ఆప్షన్ మెంబర్ షేక్ నబీ గోరీ, మేడికొండ రవిబాబు, వేములపల్లి పసి, కిలారు ఓంకారం తదితరులు పాల్గొన్నారు

## ప్రజా నాయకుడు అద్దంకి శివప్రసాద్ సంతాప సభ

**నివాళులు అర్పించిన కడవకొల్లు నరసింహారావు, మాజీ శాసనసభ్యులు, సింహాద్రి రమేష్ బాబు.**



కోడూరు మండలంలోని ఒకనాటి ఎంపీటీసీగా, రెండుసార్లు గ్రామ సర్పంచ్‌గా పనిచేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న దివంగత అద్దంకి శివప్రసాద్ సంతాప సభ మందపాకల గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరై, శివప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.



అనంతరం నరసింహారావు మాట్లాడుతూ శివప్రసాద్‌ది రాజకీయాలకు అతీతమైన వ్యక్తిత్వమని, పార్టీ పరంగా నాయకుడైనప్పటికీ గ్రామానికి, ప్రజలకు మాత్రం ఆప్యాయమైన అందరివాడు అని కొనియాడారు. ప్రజల పట్ల ఎనలేని నిబద్ధతతో పనిచేసిన ఆయన, ఏ సమస్య వచ్చినా అక్కడికక్కడే పరిష్కరించి న్యాయం చేసే నిజమైన ప్రజాసేవకుడని గుర్తుచేసుకున్నారు. ఆ ప్రజాదరణతోనే శివప్రసాద్ దంపతులు గ్రామానికి సర్పంచ్‌లుగా సేవలందించారని, వారి కుటుంబమంతా గ్రామ అభివృద్ధికి అంకితమైందని తెలిపారు. అందరినీ ప్రేమాభిమానాలతో బావాయ్ అని పిలిచే శివప్రసాద్, చిన్న వయసులోనే దూరమవ్వడం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన భౌతికంగా దూరమైనా ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని, వారి కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, కోడూరు జడ్పీటీసీ యాదవరెడ్డి సత్యనారాయణ, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు అద్దంకి పాండురంగారావు, ఉప్పాల కోటేశ్వరరావు, నలుకుర్తి పుర్నిగాజ్, ప్రముఖ న్యాయవాది ఇమ్మడిశెట్టి లక్ష్మీనారాయణ, కోడూరు మండల అధ్యక్షుడు పరిసె మాధవరావు, వైఎస్సార్సీపీ నాయకులు సింహాద్రి వెంకటేశ్వరరావు, గుర్రం బసవయ్యతో పాటు మద్ది వెంకట నారాయణ, వెన్న ప్రసాద్, చెన్ను రంగారావు, కడవకొల్లు శ్రీనివాసరావు, చిలకలపూడి ధర్మయ్య, రామకృష్ణ తదితర ముఖ్య నాయకులు, స్థానికులు పాల్గొని అశ్రునివాళులు అర్పించారు.

## చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం జనరంజక పాలనను ఓర్వలేని స్థితిలో వైసిపి ఉంది....పి.వి. ఫణి కుమార్



మచిలీపట్నం : మచిలీపట్నం నగర కార్పొరేషన్ స్వర్ణ వార్డు 45 నందు రెండేళ్ల సమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమం నిర్వహించిన బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, స్వర్ణ వార్డు 45 తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, పి. వి. ఫణి కుమార్ ఆదివారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి మీడియాతో మాట్లాడుతూ..సూపర్ సిక్స్ హామీలు, పొందిన లబ్ధిని ప్రజలకు వివరించడమే ఇందులోకి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో డీఎస్సీని విజయవంతంగా నిర్వహించి 16 వేల పోస్టులు భర్తీ చేశారు అన్నారు. త్వరలో మరో డీఎస్సీ కి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నారు అన్నారు. కష్టపడి చదివి ఉద్యోగాలు పొందిన అభ్యర్థులందరూ సంతోషంగా ఉద్యోగాలు చేసుకుంటుండగా వైసిపి నేతలు రోడ్లపై కూర్చుని దుష్ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారు అన్నారు. వైసిపి సానుభూతి పరులు ఇళ్లలోనూ టీచర్ ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు అన్నారు. ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వని వాళ్లకు డీఎస్సీ గురించి మాట్లాడే అర్హత ఎక్కడిది అని ప్రశ్నించారు. పాలనలో వైసిపి నేతలు ఫెయిల్ అయ్యామని, కూటమి ప్రభుత్వం విజయవంతంగా సాగుతోందని వైసిపి నేతలు ఓర్వలేక పోతున్నారు అని మండిపడ్డారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం ..బీజేపీ నాయకత్వం

**మచిలీపట్నం మేయర్ స్థానంతో సహా అత్యధిక డివిజన్లలో పోటీకి బీజేపీ సిద్ధం**



మచిలీపట్నం : రాబోయే మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో మచిలీపట్నంలో భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా సమీక్షా సమావేశం జరిగింది.కృష్ణాజిల్లా బీజేపీ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఏపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తపన చౌదరి, రాష్ట్ర కార్యదర్శి ఆ కృష్ణాజిల్లా ఇంచార్జ్ భోగిరెడ్డి అదిలక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి చిరువోలు బుచ్చిరాజు, రాష్ట్ర ఆక్వా రంగ డైరెక్టర్ ఆ జిల్లా మాజీ అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా పదాధికారులు, మండల ఇన్చార్జ్‌లు, మచిలీపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు, కార్యకర్తలు



పాల్గొన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల పోరాటానికి ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేయాలని నాయకత్వం దిశానిర్దేశం చేసింది. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ క్రమశిక్షణ, సమష్టి కృషితో ముందుకు సాగాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకుని ప్రమాణాలని, అవకాశాలు ఉన్నప్పుడు పోటీచేసే ఆలోచనతో పాటు తగిన కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. యుద్ధప్రాతిపదికన పార్టీ కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం బీజేపీ నాయకులు ,సోడిశెట్టి బాలాజీ,వంతం గజేంద్ర రావు,కొనపరెడ్డి శ్రీనివాసరావు, ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి తదితర మండల అధ్యక్షులు, ఇంచార్జ్‌లు పాల్గొన్నారు

## శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకున్న 15 వేల మంది భక్తులు



కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానానికి ఆదివారం సెలవు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సుమారు 15,000 మందికి పైగా అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఆవరణలో త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. పరిసరాలను శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు అమ్మవారికి పొంగళ్లు సమర్పించారు. దేవస్థానం చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తమ సిబ్బందితో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని దేవస్థాన అధికారులు తెలిపారు.



# ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఆధార్, ఇతర పత్రాలను భద్రంగా ఉంచుకోవాలి...జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

**కలెక్టరేట్లో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు**



మచిలీపట్నం ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, గిరిజనులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఆధార్ కార్డు సహా అవసరమైన పత్రాలను భద్రంగా ఉంచుకోవడంతో పాటు పిల్లల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివారం కృష్ణా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి కృషిచేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సంత్ సేవాలాల్ మహారాజ్, ఏకలవ్యుడు,



చెంచులక్ష్మి, వెన్నెలకంటి రాఘవయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇల్లు, రేషన్ కార్డు, పెన్షన్, రుణాలు, ఉపాధి అవకాశాలు, పిల్లలకు విద్య, కోచింగ్ తదితర ప్రయోజనాలను అందించేందుకు ఆధార్ కార్డు సహా అవసరమైన పత్రాలు కీలకమని తెలిపారు. ఇప్పటికీ ఆధార్ కార్డు ఉన్నప్పటికీ దానిని పోగొట్టుకోవడం వల్ల కొత్తగా ఆధార్ పొందడంలో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ఆధార్ కార్డు, ఇతర వ్యక్తిగత పత్రాలన్నింటినీ ఒక సంచి లేదా ఫైల్‌లో భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. గిరిజన పిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి.. గిరిజనుల అభివృద్ధిలో విద్య అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. పిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్య వల్ల ఉపాధి అవకాశాలతో పాటు తాము తయారు చేసే ఉత్పత్తుల విలువ, మార్కెట్ ధరలు, లెక్కలు, ఆర్థిక లావాదేవీలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు కిట్లు పంపిణీ ఈ సందర్భంగా కుసుమహర యువ సేవా సంఘం సౌజన్యంతో జిల్లా కలెక్టర్ గిరిజన విద్యార్థులకు దుప్పట్లు, కండువాలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యాపరమైన కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారికి ప్రోత్సాహం కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జె సత్యవతి, పర్యాటకశాఖ అధికారి జి రామలక్ష్మణరావు, హరినాథ్,గిరిజన సంఘ నాయకులు బాలోత్ జ్యోతిలాల్ నాయక్, కుంభ రవి కిరణ్, కుంభ అయ్యప్ప, కందుల పవన్, మద్దెల పాండురంగారావు, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది పి శివకుమార్, ఈ సుబ్రహ్మణ్యం, విద్యార్థులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



# లక్షలాది మంది పాల్గొంటున్న కన్వర్ కావడ్ యాత్ర !

కావడి యాత్రికులపై హెలికాప్టర్ ద్వారా పూలవర్షం

ఉత్తర భారత దేశంలో ఎటు చూసినా కన్వడియాలు..

(ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు)

బారుచ్, గుజరాత్:ఆగస్టు 5: (ప్రత్యేక ప్రతినిధి ) : ఉత్తర భారత దేశంలో ప్రసిద్ధ కావడియాత్ర వైభవంగా సాగుతోంది. శివ భక్తులు కాషాయ వస్త్రాలు ధరించి పవిత్రమైన గంగాజలాన్ని సేకరించేందుకు హరిద్వార్, గోముఖ్, గంగోత్రి, సుల్తాన్ గంజ్ వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారు. రహదారులన్నీ కాషాయమయమై శివనామ స్మరణతో మార్మోగుతున్నాయి. పురాణ గాథ ఏమిటి...వీరంతా ఎక్కడికి వెళ్తున్నారు

**శివుడిలో వేడి తగ్గించేందుకు**

పురాణ గాథ ప్రకారం క్షీరసాగర మథనంతో కావడ్ యాత్ర ఆధ్యాత్మిక నేపథ్యం ముడిపడి ఉంది. మథన సమయంలో ఉద్భవించిన హాలాహలాన్ని పరమశివుడు సేకరించగా దాని తీవ్రతతో ఆయన దేహంలో విపరీతమైన వేడి ఉత్పన్నమైంది. దాన్ని తగ్గించేందుకు దేవతలంతా పవిత్ర గంగాజలంతో ఆయనకు అభిషేకం చేశారు. ఈ పౌరాణిక ఘట్ట జ్ఞాపకార్థమే శివభక్తులు కావళ్ల నుంచి జలాన్ని మోసుకొచ్చి శివలింగాలకు అభిషేకం చేసే



సంప్రదాయం ఆవిర్భవించింది. 1700 సంవత్సరాల నుంచి కావడి యాత్ర ప్రాచుర్యంలోఉంది. అప్పట్లో భక్తులు సుల్తాన్ గంజ్ నుంచి దాదాపు 105 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవఘర్ లోని జ్యోతిర్లింగ క్షేత్రం వైద్యనాథ్ ధాం ఆలయానికి గంగాజలాన్ని మోసుకెళ్లేవారు. క్రమంగా ఉత్తరాది రాష్ట్రాలకు ఈ సంప్రదాయం వ్యాప్తి చెందింది.

**కాన్వర్ యాత్ర అని ఎందుకంటున్నారంటే..**

భుజాలపై రెండు వైపులా సమాన బరువులు వేలాడేలా సమతుల్యంగా ఉంచే వెదురు గడను కన్వర్/ కావడ్ గా పిలుస్తారు. సుదూర ప్రాంతాలకు నీటిని మోసుకెళ్లడానికి ఈ పద్ధతిని పూర్వం నుంచి ఉపయోగిస్తున్నారు. అదే ఆచారాన్ని కొనసాగిస్తూ చాలా మంది యాత్రికులు ఇప్పటికీ సాధారణ వెదురు నిర్మాణాలనే యాత్రకు ఉపయోగిస్తున్నారు. అంతేకాదు రాముడు, రావణుడితో సహా ఎంతో మంది ఈ యాత్ర చేసినట్లు చెబుతున్నారు. శ్రావణమాసంలో మాస శివ రాత్రి, త్రయోదశి నాడు శివునికి అభిషేకం చేస్తారు. కొందరు ఆధునిక కావడ్ లకు పూలు, జండాలు, శివుని చిత్రాలను అలంకరిస్తున్నారు. కన్వర్ లతో వెళ్లారు కాబట్టి ఈ యాత్రను కన్వర్ యాత్ర అని పిలుస్తారు. యాత్రలో పాల్గొనే భక్తులను కన్వడియాలని పిలుస్తారు. వీరు తమ భుజాలపై వెదురు కావళ్ళనుమోస్తూ... గంగానది జలాన్ని సేకరిస్తారు. వందల కిలోమీటర్లు కాలి నడకన ప్రయాణించి శివాలయాలకు చేరుకుంటారు. తీసుకొచ్చిన గంగా జలంతో స్వామివారికి అభిషేకం చేసి మొక్కులు తీర్చుకుంటారు. కావడ్ కు రెండు వైపులా ఉండే నీటి పాత్రలు బ్రహ్మ, విష్ణువులను సూచిస్తాయి. వెదురును పరమ శివుడి ప్రతిరూపంగా భావిస్తారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీమతి జానకీ లక్ష్మి.

## ఉత్తర భారత దేశంలో ఎటుచూసినా రోడ్లన్నీ కన్వర్ కావడ్ యాత్రికులతో నిండిపోతాయి.

కన్వర్ కావడ్ యాత్రలో పాల్గొన్న కన్వర్

ప్రపంచానికి యోగాని అందించింది భారతదేశం......లంకిశెట్టి బాలాజీ



మచిలీపట్నం భారతదేశ సంస్కృతి సంప్రదాయాల నుండి పుట్టిన యోగా నుండి సంక్రమించిన యోగా నేడు ప్రపంచ దేశాలు అందిపుచ్చుకున్న ఘనత భారతదేశానికి దక్కిందని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు.మచిలీపట్నం 45వ డివిజన్ లోని ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు కృష్ణా జిల్లా స్థాయి లో ఎంపిక జరిగింది.విజేతలకు ముఖ్య అతిథి లంకిశెట్టి బాలాజీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ యోగా ద్వారా మీ ఆరోగ్యం మీ చేతిలో ఉంది అనే నినాదం అక్షర సత్యం అని అన్నారు. ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట యోగా వంటి ప్రక్రియ ద్వారా తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని బాలాజీ అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగా ప్రక్రియను ప్రతిరోజు పాటించడం వల్ల వారు అత్యున్నత సేవలు అందిస్తున్నారని బాలాజీ తెలియజేశారు. చిలకలపూడి సబ్ ఇన్స్పెక్టర్ పద్మా మాట్లాడుతూ విద్యార్థులు యోగాను తమ దైనందిక కార్యక్రమంలో ఒక పాఠంగా ఎంచుకోవాలని అన్నారు. విద్యార్థుల నైతిక విలువలతో పెరగాలని డ్రగ్స్ పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రముఖ యోగా గురువు ముదిగొండ శాస్త్రి యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. యోగ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సహకారంతో జిల్లా అంతా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ ఇంచార్జ్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి ఫణి కుమార్, ఇండోర్ స్టేడియం జిల్లా క్రీడా అధికారి ఝాన్సీ, మానవతా స్వచ్ఛంద సంస్థ అవనిగడ్డ అధ్యక్షులు ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం...జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం ఈ నెల 10వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు ఎవవఎఖఎఱ.ఎ.ఱుఖా.గ్రుతీఱ.ఱుఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అర్జీతో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయి కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## నాగాయలంకగ్రామములోఇంటింటికి,రెండేళ్లలో,కూటమిప్రభుత్వ సంక్షేమ ఫలాలు -అభివృద్ధికార్యక్రమాలు



క్రిష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక- కూటమి ప్రభుత్వం ఇంటింటికి ప్రభుత్వ ఫలాలు సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నాగాయలంక గ్రామంలో అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జి వర్ల విక్కుర్తి.శ్రీనివాసరావు నాగాయలంక గ్రామానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఇంటింటికి, గడపగడపకు ప్రతి ఒక్క వ్యాపారస్తులను ,ఆప్యాయంగా ,పలకరించుచు,ప్రతివ్యక్తులకు ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల పైన,నాగాయలంకగ్రామంలోని కన్వీనర్ ఇన్చార్జులతో కలిసి ప్రచారకార్యక్రమంనిర్వహించినారు. తొలిసారిగా నూతన ఇంచార్జి, విక్కుర్తి.శ్రీనివాసరావు, ఆగమనముతో తెలుగుదేశం పార్టీ శ్రేణులలో పండుగ వాతావరణంనెలకొన్నది. నాగాయలంకగ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గల సందమూరి తారక రామారావు అంబటి బ్రాహ్మణయ్య మండవ వెంకటరామయ్యవిగ్రహాలకు పూలమాలలు వేసినివాళులుఅర్పించినారు.తెలుగుదేశం పార్టీ నాగాయలంక మండల ప్రెసిడెంట్ మెండు లక్ష్మణరావు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు లకనం.నాగాంజనేయులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ మండవ బాలవర్ధిని రావు మాజీ ఎంపీటీసీ నజ్జా గోపాలకృష్ణ మాజీ పంచాయతీ వార్డు మెంబర్ సీనియర్ నాయకులు రేమాల బాబూరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ యువనాయకుడు,తలశిల.రామకృష్ణ,ఉప్పల.ప్రసాద్,లంకే.శ్రీనివాసరావు,నాగరాజు,తాతారావు తలశిల స్వర్ణలత బోయపాటి రాము చిట్టి ,అన్నపూర్ణయ్య తలశిల ,బాలసుబ్రహ్మణ్యం ,నజ్జా, శివనాగేశ్వరరావు ,మెండు.పున్నయ్యదాస్,మండవ.గోపి,తలశిల.వెంకటేశ్వర రావు సజ్జినేని. వెంకటేశ్వరరావు,సజ్జినేని.మహేష్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.



## పెద్దతుమ్మిడి గ్రామంలో తాగునీటి పథకాలు, చెరువుల పరిశీలన - నీటి నాణ్యతపై రాజీలేదు ...డీ పీ ఓ ఎం.ధనలక్ష్మి



కృష్ణాజిల్లా : బంటుమిల్లి: గ్రామాల్లో పరిశుభ్రమైన తాగునీరు నిరంతరంగా అందించేందుకు తాగునీటి పథకాలు, చెరువులు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి ఆదేశించారు. ఆదివారం బంటుమిల్లి మండలం పెద్దతుమ్మిడి గ్రామ పంచాయతీని సందర్శించిన ఆమె తాగునీటి పథకాలు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, చెరువుల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను నిర్ణీత వ్యవధిలో శుభ్రపరిచి నీటి నాణ్యతను నిర్ధారించాలని, పైపులైన్లు, నీటి సరఫరా వ్యవస్థలకు అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీటి వృథాను అరికట్టి ప్రజలకు సమర్థవంతమైన సరఫరా అందించాలని సూచించారు.చెరువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, నీటి వనరుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు, ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డీఎల్ పీ ఓ, పంచాయతీ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\